జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
94402 31967

రంగారెడ్డి | బుధవారం 2 సెప్టెంబర్ 2026 | సంపుటి : 17 | సంచిక : 54 | పేజీలు : 8 | వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

శ్రీ పరాభవ నామ సంవత్సరం, మాసం : జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం, సూర్య చంద్రుల సమయాలు సూర్యోదయం : 5:28 , సూర్యాస్తమయం : 6:32 , చంద్రోదయం : 3:38 చంద్రాస్తమయం : 3:07 పంచాంగం, తిథి : శుద్ధ ద్వాదశి రా. 10:31 వరకు, తర్వాత త్రయోదశి, నక్షత్రం: విశాఖ రా. 8:10 వరకు, తర్వాత అనూరాధ, యోగం : సిద్ధం మ. 1:19 వరకు, తర్వాత సాధ్యం, కరణం: బవ ఉ. 9:47 వరకు, తర్వాత బాలవ రా. 10:31 వరకు, తర్వాత కౌలవ

Published From RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA | http://www.prajajyothinews.com | Mail : prajajyothidaily@gmail.com



- తెలంగాణ కాంగ్రెస్ , కేరాఫ్ ఢిల్లీ....
- వెలవెలబోతున్న గాంధీభవన్..
- తెలంగాణలో హాట్‌టాపిక్‌గా మారిన ఢిల్లీ పరిణామాలు
- మంత్రులంతా ఢిల్లీ బాట పట్టడంతో వేడెక్కిన రాజకీయాలు...
- నేతలు ,మంత్రులు, ముఖ్యమంత్రులు ఢిల్లీ బాట పట్టడం చరిత్రలో తొలి సారి..
- మంత్రివర్గ విస్తరణ జరుగుతుందా...?
- రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి బెడ్డు ఖాయమైందా...!!

## క్యాబినెట్ కాలి...
# ఢిల్లీలో మకాం!



ఒక్కసారిగా తెలంగాణ కాంగ్రెస్ నేతలు హస్తి నా బాట పట్టడం తో ఢిల్లీలో ఇంకా ఏమైనా పరిణామాలు చోటు చేసుకుంటున్నాయా అన్న గందరగోళం తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో ఎక్కడ చూసినా చర్చనీయాంశంగా మారింది. మరికొంతమంది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అధిష్టానం ఉద్వాసన పలికి సీనియర్ నేతలకు అవకాశం కలగనిందని.. మరి కొంతమంది కొండ సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించలని యోచిస్తున్నారని వీరిని అందుకే ఢిల్లీకి ఆహ్వానించినట్లు కాంగ్రెస్ వర్గాల్లో కొందరు వెల్లడిస్తున్నారు. అందువల్లనే పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్, బట్టి విక్రమార్క, ఉత్తంకుమార్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తోపాటు మంత్రి వర్గాన్ని సీనియర్ నేతలని తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో ఉన్న చిక్కుముడులను, గందరగోళాన్ని, వారిలో ఉన్న మనస్పర్ధలను తొలగించేందుకే అధిష్టానం ఆదేశాలు జారీ చేశారని ఓ సీనియర్ కాంగ్రెస్ నేత వెల్లడించారు, ఎంతోకాలంగా మంత్రివర్గ విస్తరణ చేయాలని జాతీయ స్థాయి నాయకత్వం యోచిస్తుంది ఈ తరుణంలో కూడా కాంగ్రెస్ నేతలని పిలిచి ఉండవచ్చని మరో నాయకుడు తన అభిప్రాయాన్ని వెల్లడించారు. అందువల్లనే ఢిల్లీలో తెలంగాణ కాంగ్రెస్.. ఒకేరోజు హస్తినబాట పట్టిన కీలక నేతలు తెలంగాణ కాంగ్రెస్‌లో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి.

## కూకట్‌పల్లి అభివృద్ధిపై బహిరంగ చర్చకు రండి



**బోయిన్ పల్లి, సెప్టెంబర్ 1(ప్రజా జ్యోతి):** గత 12 ఏళ్లలో కూకట్‌పల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ ప్రభుత్వం, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేసిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు రావాలని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, తెలంగాణ కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ సవాల్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేకనే బీఆర్ఎస్ నేతలు ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు.

## ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలి



- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు, ఆర్, కృష్ణయ్య
- రాష్ట్ర బీసీ యువజన సంఘం అధ్యక్షులు, జిల్లపల్లి అంజి
- ర్యాలీ లో పాల్గొన్న వేలాది మంది విద్యార్థులు,

## ఉత్తరాఖండ్ పాత్రికేయ బృందం హైదరాబాద్ పర్యటన



తెలంగాణ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల క్షేత్రస్థాయి సందర్శన, హైదరాబాద్ నగర సుసంపన్న వారసత్వ అనుభూతి లక్ష్యంగా ఉత్తరాఖండ్ రాష్ట్ర పాత్రికేయుల బృందం ఆగస్టు 31న నగరానికి చేరుకుంది. ఈ మేరకు డెహ్రాడూన్ పత్రికా సమాచార సంస్థ (పీఐబీ) అసిస్టెంట్ డైరెక్టర్ సంజీవ్ సుంద్రియాల్ నేతృత్వాన 15 మంది సభ్యుల పాత్రికేయ బృందం సెప్టెంబరు 4 వరకూ వివిధ ప్రాంతాలను సందర్శిస్తుంది. ఈ 5 రోజుల పర్యటనలో భాగంగా తొలి రోజున హైదరాబాద్‌లోని 'పీఐబీ' కార్యాలయంలో అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ శృతి పాటిల్, జాయింట్ డైరెక్టర్ డాక్టర్ మానస్ కృష్ణకాంత్ సహా ఇతర ...

## గిరిజన హాస్టల్‌లో డ్రైనేజీ సమస్యకు పరిష్కారం




**20 రోజులుగా ఇబ్బందులు.. స్పందించిన మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్**

**శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం: నామినేటెడ్ సభ్యురాలు నర్మదా మల్లికార్జున్**

# పాన్ షాప్ యజమానులకు అవగాహన కార్యక్రమం

## మైనర్ బాలబాలికలకు నిషేధిత ఉత్పత్తులను విక్రయించరాదు

### సీఐ ఆంజనేయులు



**కీసర/సెప్టెంబర్/01(ప్రజా జ్యోతి)** కీసర పోలీస్ స్టేషన్ లో సీఐ ఆంజనేయులు ఆధ్వర్యంలో మంగళవారం పాన్ షాపులు, కిరాణా దుకాణాల నిర్వాహకులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా దుకాణ యజమానులకు చట్టపరమైన నిబంధనలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ప్రత్యేకంగా 18 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న బాలబాలికలకు పొగాకు, సిగరెట్లు, ఇతర నిషేధిత ఉత్పత్తులను విక్రయించరాదని సూచించారు. అలాగే చట్టవిరుద్ధమైన, నిషేధిత ఉత్పత్తులను విక్రయించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. దుకాణాల పరిసరాల్లో మాదకద్రవ్యాలు లేదా ఇతర అక్రమ కార్యకలాపాలకు అవకాశం కల్పించరాదని, అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ వ్యాపారం నిర్వహించాలని పోలీసులు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించి మైనర్లకు నిషేధిత వస్తువులు విక్రయించినా, అక్రమ లేదా నిషేధిత ఉత్పత్తులను విక్రయించినా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. సమాజంలో ముఖ్యంగా యువతను మాదకద్రవ్యాలు, పొగాకు మరియు ఇతర హానికరమైన పదార్థాలకు దూరంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కీసర పోలీసులు కోరారు.

# కూకట్‌పల్లి అభివృద్ధిపై బహిరంగ చర్చకు రండి

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు బండి రమేష్ సవాల్



**బోయిన్ పల్లి, సెప్టెంబర్ 1(ప్రజా జ్యోతి):** గత 12 ఏళ్లలో కూకట్‌పల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ ప్రభుత్వం, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేసిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు రావాలని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, తెలంగాణ కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ సవాల్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేకనే బీఆర్ఎస్ నేతలు ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరవింద్ కిషోర్ నాయుడు, హస్మత్‌పేట్ డివిజన్ అధ్యక్షుడు షహేన్నా ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి బండి రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఐఆర్-2లో భాగంగా పార్టీ సీనియర్ నాయకులు, బీఎల్ఏలతో సమీక్ష నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త ప్రజల్లోకి వెళ్లాలని ఆయన సూచించారు. బీఆర్ఎస్‌ను ప్రజలు నమ్మరు

కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసిందని బండి రమేష్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ చేస్తున్న విమర్శలు ప్రజలను తప్పుదోవ పట్టించేందుకేనని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితి లేదని అన్నారు.

**'వెయ్యి రోజుల కార్యక్రమం'పై ప్రశ్నలు**

బీఆర్ఎస్ నిర్వహిస్తున్న 'వెయ్యి రోజుల కార్యక్రమం' పేరుతో నిరసనలు ఎందుకు చేపడుతున్నారో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు సమాధానం చెప్పాలని బండి రమేష్ డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలు, గత పాలనలో చేపట్టిన అభివృద్ధి పనులపై బీఆర్ఎస్ నేతలు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు.

**12 ఏళ్ల అభివృద్ధిపై లెక్కలు చెప్పాలి**

కూకట్‌పల్లి నియోజకవర్గంలో గత 12 ఏళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేసిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు రావాలని బండి రమేష్ మరోసారి సవాల్ చేశారు. ప్రజల సమక్షంలో అభివృద్ధి పనులు, నిధులు, సంక్షేమ కార్యక్రమాలపై చర్చిద్దామని అన్నారు.

కూకట్‌పల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య రాజకీయ విమర్శలు--ప్రతివిమర్శలు కొనసాగుతున్న నేపథ్యంలో బండి రమేష్ చేసిన బహిరంగ చర్చ సవాల్ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ కార్యక్రమంలో మల్లికార్జున్ యాదవ్, 264వ ఎక్స్ డివిజన్ అధ్యక్షుడు

**దండుగుల యాదగిరి,టీపీసీసీ కార్యదర్శి**

దండుగుల అమూల్య కార్పొరేటర్ అభ్యర్థి
షహేన్నా, హస్మత్‌పేట్ డివిజన్ అధ్యక్షుడు
వెంకటేష్, సోషల్ మీడియా
గౌస్, కనక రాజ్, షబ్బీర్, గోపాల్, ఇమిత్యాస్, నవాజ్, బెల్లం ఇలయ్య, గోపాల్, సోమయ్య, జ్యోతి, సాబా, ప్రీతి, రోహిణి, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తరాఖండ్ పాత్రికేయ బృందం హైదరాబాద్ పర్యటన





**శేరిలింగంపల్లి, సెప్టెంబరు 01 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల క్షేత్రస్థాయి సందర్శన, హైదరాబాద్ నగర సుసంపన్న వారసత్వ అనుభూతి లక్ష్యంగా ఉత్తరాఖండ్ రాష్ట్ర పాత్రికేయుల బృందం ఆగస్టు 31న నగరానికి చేరుకుంది.ఈ మేరకు డెహ్రాడూన్ పత్రికా సమాచార సంస్థ (పీఐబీ) అసిస్టెంట్ డైరెక్టర్ సంజీవ్ సుంద్రియాల్ నేతృత్వాన 15 మంది సభ్యుల పాత్రికేయ బృందం సెప్టెంబరు 4 వరకూ వివిధ ప్రాంతాలను సందర్శిస్తుంది.ఈ 5 రోజుల పర్యటనలో భాగంగా తొలి రోజున హైదరాబాద్‌లోని 'పీఐబీ' కార్యాలయంలో అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ శృతి పాటిల్, జాయింట్ డైరెక్టర్ డాక్టర్ మానస్ కృష్ణకాంత్ సహా ఇతర అధికారులతో ఈ బృందం సమావేశమైంది. తెలంగాణలో పరిణామాత్మక మీడియా రంగం గురించి,కేంద్ర ప్రభుత్వ విధానాలు- ప్రధాన పథకాలు, కార్యక్రమాలపై సమాచార ప్రదానం దిశగా పీఐబీ, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ) చేపట్టిన విస్తృత సమాచార-ప్రచార కార్యక్రమాల గురించి శృతి పాటిల్ ఈ సందర్భంగా వారికి వివరించారు. ప్రగతి ప్రధాన వార్తా కథనాల నివేదన సౌలభ్యం దిశగా పీఐబీ నిర్వహించే కార్యక్రమాలు, పర్యటనలలో పాత్రికేయుల భాగస్వామ్యం ప్రాధాన్యాన్ని ఆమె ప్రస్ఫుటం చేశారు. తదనుగుణంగా హైదరాబాద్ పర్యటన అనుభవాలను ఉత్తరాఖండ్ ప్రజలతో విశదంగా పంచుకోవాలని ఆమె కోరారు.అలాగే, ఆ రాష్ట్ర ప్రజానీకానికి తెలంగాణపై అవగాహన పెంచడంలో తమ వంతు పాత్ర పోషించాల్సిందిగా సూచించారు.అనంతరం కేంద్ర భూవిజ్ఞాన మంత్రిత్వశాఖ పరిధిలోని 'ఇండియన్ నేషనల్ సెంటర్ ఫర్ ఓషన్ ఇన్ఫర్మేషన్ సర్వీసెస్' (ఇన్‌కాయిస్)ను ఈ బృందం సందర్శించింది. సముద్ర పరిస్థితుల పర్యవేక్షణ, సునామీపై ముందస్తు హెచ్చరిక వ్యవస్థ, అంచనాలు, హెచ్చరికల జారీ సహా సముద్ర సమాచార సేవలలో భారత సామర్థ్యాన్ని ఇక్కడి అధికారులు పాత్రికేయులకు వివరించారు.ఈ పర్యటనలో భాగంగా 'ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్' (ఐసీఎంఆర్) ఆధ్వర్యంలోని 'నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ (ఎన్ఐఎన్) సహా కార్మిక-ఉపాధి మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలోని ఒక 'ఈఎస్ఐసీ' ఆసుపత్రిని కూడా ఈ ప్రతినిధి బృందం సందర్శించనుంది. తద్వారా పోషకాహార పరిశోధన, ప్రజారోగ్య చర్యలు,ఉద్యోగులకు జాతీయ బీమా పథకం కింద లభించే ఆరోగ్య సంరక్షణ సేవలపై వారికి సంపూర్ణ అవగాహన కలుగుతుంది.కేంద్ర జౌళి మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో గల తెలంగాణ చేనేత-చేతివృత్తుల సంబంధిత ప్రదర్శనను ఈ ప్రతినిధి బృందం సందర్శిస్తుంది. రాష్ట్రంలోని సంప్రదాయ చేతివృత్తులకు,కళాకారులకు చేయూతనివ్వడంలో ఈ రంగం పోషిస్తున్న పాత్రపై అవగాహనకు ఈ సందర్శన తోడ్పడుతుంది.దేశంలో పేరెన్నికగన్న హైదరాబాద్ నగర సుసంపన్న సాంస్కృతిక-చారిత్రక వారసత్వంపై ప్రత్యక్ష అనుభూతి దిశగా సాలార్‌జంగ్ మ్యూజియం, చార్మినార్,లాడ్ బజార్ తదితర చారిత్రక ప్రదేశాలను కూడా ఈ ప్రతినిధి బృందం సందర్శిస్తుంది. కేంద్ర ప్రభుత్వ పరిధిలోని వివిధ సంస్థలు, కీలక సాంస్కృతిక ప్రదేశాల సందర్శనతో కూడిన ఈ పర్యటన సెప్టెంబరు 4 వరకూ కొనసాగుతుంది.

# క్రమశిక్షణ ఉంటేనే ఉన్నతంగా ఎదుగుతారు

### డ్రగ్స్ నిర్మూలన విద్యార్థులతోనే సాధ్యం

### వైఏసీ ఆధ్వర్యంలో డ్రగ్స్ అవగాహన

హైదరాబాద్ విద్యార్థి ఆలోచన ఉన్నతంగా ఉన్నప్పుడే మీ భవిష్యత్తు కూడా ఉజ్వలంగా ఉంటుందని అంబర్ పేట్ సీఐ కిరణ్ కుమార్, ఓయూ సీఐ దాస్ అన్నారు. యూత్ ఫర్ యాంటీ కరప్షన్ మరియు తెలంగాణ ఈగల్ పోలీస్ ఆధ్వర్యంలో డీడీ కాలనీ సత్య సాయి విద్యా విహార్ పాఠశాలలో డ్రగ్స్ నిర్ములనపై అవగాహన కల్పించారు. డ్రగ్స్ మహమ్మారికి అలవాటు పడితే బంగారు జీవితం నాశనం అవుతుందన్నారు. జీవితాలను నాశనం చేసే ఒక మహమ్మారి అని దానిని అదిలోనే తుంచి వేయాలన్నారు. డ్రగ్స్ లేని సమాజం విద్యార్థులతోనే సాధ్యమని, మీ చుట్టు ప్రక్కల కాని, మీ ప్రాంతంలో కాని డ్రగ్స్ వాడినట్లు అనుమానం వస్తే 1908 నంబర్ కు డయల్ చేసి సమాచారం ఇవ్వాలని అన్నారు. వైఏసి ఫౌండర్ రాజేంద్ర పల్నాటి, డా. కీర్తన మాట్లాడుతూ మీరు ఒక గొప్ప ఆశయం పెట్టుకొని ముందుకు పోవాలని, డ్రగ్స్, ర్యాగింగ్ కు బానిసలుగా మారి జీవితాన్ని నాశనం చేసుకోవద్దన్నారు. అనంతరం విద్యార్థులచే డ్రగ్స్ రహిత సమాజం కోసం నేను సైతం ముందుంటానని ప్రతిజ్ఞ చేపించారు. డ్రగ్స్ వాడితే జరిగే అనర్థాలపై మొబైల్ వ్యాన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఓయూ ఎస్ఐ మణిమాల, డా. కీర్తన, యూత్ ఫర్ యాంటీ కరప్షన్ బృందం సాయి కిరణ్, రణధీర్ రెడ్డి, శ్రీదేవి రెడ్డి, కోమటి రమేష్ బాబు, పాఠశాల ప్రిన్సిపాల్ పద్మజ తదితరులు పాల్గొన్నారు.



# వెయ్యి రోజుల కాంగ్రెస్ దగా పాలనపై బీఆర్ఎస్ పోరుబాట

### గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 01 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు,గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి బి.ఆర్.ఎస్ నాయకుల సమక్షంలో గచ్చిబౌలి దీ=ా పార్టీ కార్యాలయంలోబి కాంగ్రెస్ 1000 రోజుల విఫల పాలనపై సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా బికాంగ్రెస్ బాకీ కార్డు పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలు, వైఫల్యాలను వివరిస్తూ గోడపత్రికలను ప్రదర్శించారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకుబి వచ్చే 10 రోజుల పాటు కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండగడుతూ నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు.ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలకు బాకీ పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ప్రతి గడపకు తీసుకెళ్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయుల అవసరాలకు అనుగుణంగా 'లగ్జూరియం' విడుదల

**హైదరాబాద్, సెప్టెంబర్ 01 (ప్రజా జ్యోతి) :** భారతీయ కుటుంబాల ఆహార నిల్వ అవసరాలకు అనుగుణంగా 'లగ్జూరియం' పేరుతో ప్రీమియం 4-డోర్ రిఫ్రిజిరేటర్ శ్రేణిని మార్కెట్లోకి విడుదల చేసినట్లు వర్ల్‌పూల్ ఆఫ్ ఇండియా మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ నకుల్ తివారీ మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ 654 లీటర్ల సామర్థ్యంతో కూడిన ఈ రిఫ్రిజిరేటర్‌లో 360 డిగ్రీ ట్రిపుల్ కూలింగ్ టెక్నాలజీ, మూడు స్వతంత్ర కూలింగ్ సిస్టమ్స్, 30 నిమిషాల్లో కన్వర్ట్ అయ్యే కన్వర్టిబుల్ విభాగం, 100కుపైగా స్టోరేజ్ మోడ్‌లు, జీరో-బెండింగ్ క్రిస్పర్ డ్రాయర్లు వంటి ఫీచర్లు ఉన్నాయని తెలిపారు. 3-స్టార్ బీఈఈ రేటింగ్‌తో లభిస్తుందని తెలిపారు. డ్యుయో నాయిర్, నీరో క్వార్ట్జ్, డార్క్ క్వాంటమ్, రోడియమ్ స్టీల్, కాస్మోస్ బ్లాక్ ఫినిష్‌లలో లభించే ఈ శ్రేణిలో అబ్సిడియన్ ఇంటీరియర్స్, క్వాడ్ థియేటర్ లైటింగ్, మెటల్ కూలింగ్, బెవరేజ్ ర్యాక్, ఐకేర్ ఎక్స్‌పర్ట్ వంటి సదుపాయాలు ఉన్నాయని తెలిపారు.

Whirlpool
LUXURIEM
SIMPLY PEERLESS

# పేద విద్యార్థులు ఆకలితో ఉండకూడదనే అల్పాహారం

### రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

మైలార్దేవుపల్లి లోని గణేష్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచిత అల్పాహార పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ విద్యార్థులతో కలసి ఆయన కూడా అల్పాహారం చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



రాజేంద్రనగర్, సెప్టెంబర్ 01 (ప్రజా జ్యోతి) పేద విద్యార్థులు ఆకలితో ఉండకూడదనే అల్పాహారం పథకం ప్రారంభించడం జరిగిందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని మైలార్దేవుపల్లి గణేష్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ఉచిత అల్పాహార పథకాన్ని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మంగళవారం ఉదయం లాంఛనంగా ప్రారంభించారు. పాఠశాలకు వచ్చిన విద్యార్థులకు ఎమ్మెల్యే స్వయంగా అల్పాహారాన్ని వడ్డించి, వారితో కాసేపు ముచ్చటించారు. అనంతరం విద్యార్థులతో కలసి ఆయన కూడా అల్పాహారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద విద్యార్థులు ఉదయాన్నే ఆకలితో పాఠశాలకు రాకూడదని, వారంతా ఆరోగ్యకరమైన పోషకాహారంతో ఉత్సాహంగా చదువుకోవాలనే ఉన్నత లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని చదువుల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ప్రేమ్ దాస్ గౌడ్, నాయకులు సరికొండ వెంకటేష్, ప్రేమ్ గౌడ్, ధనుంజయ్, స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన భూగర్భ డ్రైనేజి వ్యవస్థే లక్ష్యంగా అభివృద్ధి పనులు

### ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్,సెప్టెంబర్1,ప్రజాజ్యోతి:** పూర్వ మల్లాపూర్ డివిజన్ పరిధిలోని బ్రహ్మపురి కాలనీలో 20 లక్షల రూపాయలతో భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మరెడ్డి మాజీ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి,ఈ కార్యక్రమం లో కాలనీ అధ్యక్షుడు మాదా శంకర్ గౌడ్,జనరల్ సెక్రెటరీ నరేందర్ రెడ్డి,యాకుబ్ పాషా, శ్రీనివాస్ గౌడ్,రాజారెడ్డి, బిక్షపతి,రవికాంత్,బేతాళ మల్లేశ్,నరసింహారెడ్డి,కొండల్ రెడ్డి,బేతాళ రవి, నాగరాజు, బాలాజీ,అశు,స్థానిక నాయకులు తండా వాసుగౌడ్, రాపోలు సతీష్,కుంటికృష్ణ, ధర్మారెడ్డి,తిగుళ్ల శ్రీనివాస్, పద్మరెడ్డి,కృష్ణయాదవ్, దయాకర్ రెడ్డి,ఉస్మాన్, ప్రభాకర్ రెడ్డి, కృష్ణగౌడ్, కటంగౌడ్,రమేష్,రఘు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన హాస్టల్‌లో డ్రైనేజీ సమస్యకు పరిష్కారం

**20 రోజులుగా ఇబ్బందులు.. స్పందించిన మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్**

**శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం: నామినేటెడ్ సభ్యురాలు నర్మదా మల్లికార్జున్**





**బోయిన్‌పల్లి, సెప్టెంబర్ 01(ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ నియోజకవర్గం న్యూ బోయిన్‌పల్లిలోని ప్రభుత్వ గిరిజన వాటర్ స్పోర్ట్స్ అకాడమీ హాస్టల్‌లో గత 20 రోజులుగా నెలకొన్న డ్రైనేజీ సమస్యకు తాత్కాలిక పరిష్కారం లభించింది. డ్రైనేజీ సమస్యతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని హాస్టల్ వార్డెన్ జ్యోతి కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ దృష్టికి తీసుకెళ్లారు. విషయం తెలుసుకున్న జంపన ప్రతాప్ తక్షణమే స్పందించి కంటోన్మెంట్ బోర్డు హెల్త్ అండ్ శానిటేషన్ అధికారి దేవేందర్ సహకారంతో డ్రైనేజీ సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ.. కంటోన్మెంట్ బోర్డు 2006 చట్టం ప్రకారం కంటోన్మెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లలో నెలకొనే సమస్యలను బోర్డు అధికారులు పరిష్కరించాల్సిన బాధ్యత ఉందన్నారు.

**శాశ్వత పరిష్కారానికి హామీ**

హాస్టల్‌లో నెలకొన్న సమస్యను బోర్డు నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మదా మల్లికార్జున్ దృష్టికి తీసుకెళ్లిన వెంటనే ఆమె హాస్టల్‌ను సందర్శించారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిశీలించిన ఆమె.. డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

**అధికారులకు కృతజ్ఞతలు**

హాస్టల్ వార్డెన్ జ్యోతి మాట్లాడుతూ.. డ్రైనేజీ సమస్యను జంపన ప్రతాప్ దృష్టికి తీసుకెళ్లిన వెంటనే ఆయనతో పాటు బోర్డు నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మదా మల్లికార్జున్ స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్నందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని బోర్డు అధికారులను కోరారు.

# బిజేపీ ఓబీసీ మేడ్చల్ జిల్లా కార్యదర్శిగా రాంపల్లి యాదగిరిగౌడ్



**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబరు 01 (ప్రజాజ్యోతి):** భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఓబీసీ విభాగంలో మేడ్చల్ జిల్లా కార్యదర్శిగా రాంపల్లి యాదగిరిగౌడ్‌కు పార్టీ కీలక బాధ్యతలు అప్పగించింది. ఈ సందర్భంగా ఆయన చిన్ననాటి స్నేహితుడు, క్లాస్‌మేట్, బీజేపీ ఎల్‌బీనగర్ డివిజన్ కార్యదర్శి ఎస్. చంద్రశేఖర్ యాదగిరిగౌడ్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. చిన్ననాటి నుంచి తనకు ఆత్మీయ మిత్రుడైన యాదగిరిగౌడ్ బీజేపీ ఓబీసీ విభాగంలో మేడ్చల్ జిల్లా కార్యదర్శి పదవిని చేపట్టడం ఎంతో సంతోషంగా, గర్వంగా ఉందని చంద్రశేఖర్ పేర్కొన్నారు. పార్టీ సిద్ధాంతాల పట్ల అంకితభావంతో పనిచేస్తూ, ప్రజా సేవలో చురుకుగా పాల్గొంటున్న యాదగిరిగౌడ్ సేవలకు ఈ బాధ్యత తగిన గుర్తింపు అని అన్నారు. బీజేపీ ఓబీసీ విభాగం ద్వారా బీసీ వర్గాల సమస్యలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతోపాటు, పార్టీ బలోపేతానికి యాదగిరిగౌడ్ మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు. పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత స్థాయికి ఎదగాలని చంద్రశేఖర్ ఆకాంక్షించారు. యాదగిరిగౌడ్‌కు భవిష్యత్తులో బీజేపీలో మరిన్ని కీలక బాధ్యతలు లభించి, ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు ఎస్. చంద్రశేఖర్ తెలిపారు.

# కంటోన్మెంట్‌లో ఆయుధాల చోరీ కలకలం!

**మద్రాస్ రెజిమెంట్‌లో తాళం పగులగొట్టి 12 ఆయుధాల అపహరణ**

**4 ఏకే--47లు.. 6 పిస్టళ్లు.. ఇన్సాస్ రైఫిల్ చోరీ**

**మందుగుండు సామగ్రి సైతం మాయం.. సీసీ ఫుటేజీ ఆధారంగా పోలీసుల దర్యాప్తు**



**బోయిన్ పల్లి, సెప్టెంబర్ 1 (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్‌లోని అత్యంత కట్టుదిట్టమైన ఆర్మీ స్థావరంలో ఆయుధాల చోరీ కలకలం రేపింది. బొల్లారం పోలీస్‌స్టేషన్ పరిధిలోని మద్రాస్ రెజిమెంట్‌లో ఆయుధాలు భద్రపరిచే గది తాళం పగులగొట్టి గుర్తుతెలియని వ్యక్తులు ఆయుధాలను ఎత్తుకెళ్లిన ఘటన తీవ్ర సంచలనం సృష్టించింది. ఆర్మీ అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

**పకడ్బందీ భద్రత మధ్యే..**

మద్రాస్ రెజిమెంట్ పరిసరాల్లో నాలుగు ప్రధాన గేట్ల వద్ద జవాన్లతో కట్టుదిట్టమైన భద్రత ఉంటుంది. ఆర్మీ సిబ్బంది, అధికారులు, అనుమతి ఉన్న వ్యక్తులకు మాత్రమే ప్రవేశం ఉంటుంది. ఇంతటి భద్రత ఉన్న ప్రాంతంలోని ఆయుధాల గది తాళం పగులగొట్టి చోరీ జరగడం పలు అనుమానాలకు తావిస్తోంది.

**12 ఆయుధాలు మాయం**

ఆయుధాలు భద్రపరిచే గదిలోకి ప్రవేశించిన దుండగులు 4 ఏకే--47 తుపాకులు, 6 పిస్టళ్లు, ఒక ఇన్సాస్ రైఫిల్‌తో పాటు మందుగుండు సామగ్రిని అపహరించినట్లు సమాచారం. చోరీకి గురైన ఆయుధాలు, సామగ్రి విలువ సుమారు రూ.15 లక్షల వరకు ఉంటుందని అధికారులు పేర్కొంటున్నట్లు తెలుస్తోంది.

**సిబ్బందిలోనే ఎవరైనా?**

అత్యంత భద్రత కలిగిన రెజిమెంట్‌లోకి బయట వ్యక్తులు ఎలా ప్రవేశించారన్నదే ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది. ఆయుధాల భద్రత, గదికి సంబంధించిన తాళాల నిర్వహణ, డ్యూటీలో ఉన్న సిబ్బంది వివరాలపై ఆర్మీ అధికారులు అంతర్గతంగా విచారణ చేపట్టినట్లు సమాచారం. సిబ్బందిలో ఎవరైనా చోరీకి సహకరించారా? అన్న కోణంలోనూ దర్యాప్తు సాగుతోంది.

**ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది?**

ఒకేసారి పలు ఆయుధాలు, మందుగుండు సామగ్రి అపహరణకు గురైన నేపథ్యంలో ఈ ఘటనలో ఒకరి కంటే ఎక్కువ మంది పాల్గొని ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. రెజిమెంట్ భద్రతా వ్యవస్థపై అవగాహన ఉన్న వ్యక్తుల ప్రమేయం ఉందా? అన్న కోణంలోనూ అధికారులు పరిశీలిస్తున్నారు.

**సీసీ కెమెరాలపై నజర్**

ఆర్మీ అధికారులు సోమవారం ఉదయం బొల్లారం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. రక్షణకు సంబంధించిన అత్యంత సున్నితమైన అంశం కావడంతో పోలీసులు పూర్తి వివరాలను గోప్యంగా ఉంచుతున్నారు. మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ ఉన్నతాధికారులు ఘటనా స్థలాన్ని పరిశీలించి, సమీపంలోని సీసీ కెమెరాల ఫుటేజీని స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. అనుమానాస్పద వ్యక్తుల కదలికలు, చోరీ జరిగిన సమయం, రెజిమెంట్‌లోకి ప్రవేశించి బయటకు వెళ్లిన వారి వివరాలపై దర్యాప్తు కొనసాగుతోంది.

# శిరీష హత్యపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలి

నిందితుడు శానాద్ ఉల్లా ఖాన్ నీ వెంటనే ఉరి శిక్ష వేయాలి

ప్రైమ్ కేర్ హాస్పిటల్ పాత్రపై విచారణ జరిపి బాధ్యులపై కేసు నమోదు చేయాలి

ఏబీవీపీ రాష్ట్ర వనవాసి ప్రముఖ్ కాయం నవేంద్ర

శిరీష హత్య కేసులో నిందితుడు శానాద్ ఉల్లా ఖాన్ ను ఉరి తీయాలని శంషాబాద్ లో ఏబీవీపీ ర్యాలి




**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 01 (ప్రజా జ్యోతి)** ఆదివాసీ మహిళ శిరీష దారుణ హత్య ఘటన తీవ్రంగా కలచివేసిందని, ఈ ఘటనపై సమగ్రంగా, నిష్పక్షపాతంగా మరియు వేగవంతమైన దర్యాప్తు చేపట్టి పూర్తి నిజానిజాలను వెలుగులోకి తీసుకురావాలని ఏబీవీపీ రాష్ట్ర వనవాసి ప్రముఖ్ కాయం నవేంద్ర డిమాండ్ చేశారు. శిరీష హత్య కేసులో నిందితుడు శానాద్ ఉల్లా ఖాన్ ను ఉరి తీయాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ ఆద్వర్యంలో మంగళవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో ర్యాలి,శంషాబాద్ డిసిపి కార్యాలయంలో పిరియాదు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఆదివాసీ మహిళ శిరీషకు జరిగిన అన్యాయంపై ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం తక్షణమే స్పందించాలని అన్నారు. శిరీష హత్య ఘటనలో నిజానిజాలను వెలుగులోకి తీసుకువచ్చి, బాధ్యులైన ప్రతి ఒక్కరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు ఏబీవీపీ తెలంగాణ ప్రజాస్వామ్య పద్ధతిలో తన పోరాటాన్ని కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. శిరీషకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు అని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ విభాగ్ కన్వీనర్ కోటి ప్రదీప్, జిల్లా కన్వీనర్ దార పవన్ కళ్యాణ్, ప్రాంత వనవాసి కో కన్వీనర్ రాజేష్,మహేశ్వరం నగర కార్యదర్శి ప్రణీత్, శంషాబాద్ నగర ఉప అధ్యక్షులు క్రిష్,తరుణ్,సంయుక్త కార్యదర్శులు,రోహిత్, పవన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నాంపల్లి బిజేపీ కార్యాలయంపై దాడిని తీవ్రంగా ఖండించిన బిజేపీ నాయకులు

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు గృహ నిర్బంధం,నల్గొండ జిల్లా అధ్యక్షుడి ఇంటిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం**

**రంగారెడ్డి జిల్లా బీజేపీ కోశాధికారి అమడపురం నరసింహ గౌడ్**

**కొత్తూరు మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షుడు అమడాపురం రణధీర్ గౌడ్ మీడియా సమావేశం**

**కొత్తూరు సెప్టెంబర్ 01 (ప్రజా జ్యోతి)** నాంపల్లిలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడికి పాల్పడిన ఘటనను నిరసిస్తూ కొత్తూరులో బీజేపీ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. కొత్తూరు మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షుడు అమడాపురం రణధీర్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో కాంగ్రెస్ తీరుపై నాయకులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావును నల్గొండ జిల్లాకు వెళ్లకుండా గృహ నిర్బంధం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని రంగారెడ్డి జిల్లా బీజేపీ కోశాధికారి అమడాపురం నరసింహ గౌడ్ అన్నారు. నల్గొండ జిల్లా బీజేపీ అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి ఇంటిపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేసి, ఆయన తల్లిని గాయపరచడం అత్యంత దుర్మార్గమైన, పిరికిపందల చర్య అని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో రాజకీయ ప్రత్యర్థులను రాజకీయంగా ఎదుర్కోవాల్సి ఉండగా దాడులకు పాల్పడటం కాంగ్రెస్ పార్టీ అసహనానికి నిదర్శనమని అన్నారు. అలాగే బీజేపీ రాష్ట్ర కార్యాలయ గేటుకు నల్లరంగు పూయడాన్ని కూడా తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. తెలంగాణలో బీజేపీకి రోజురోజుకూ పెరుగుతున్న ప్రజాదరణను చూసి కాంగ్రెస్ పార్టీ ఓర్వలేక అప్రజాస్వామిక చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. ఇలాంటి చర్యలతో బీజేపీ నాయకులు, కార్యకర్తలను భయపెట్టడం సాధ్యం కాదని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం బీజేపీ శ్రేణులు ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తాయని అమడాపురం రణధీర్ గౌడ్ స్పష్టం చేశారు. దాడులకు పాల్పడిన వారిపై ప్రభుత్వం వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని, రాజకీయ కక్ష సాధింపు చర్యలకు స్వస్తి పలకాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ కొత్తూరు మున్సిపాలిటీ అధ్యక్షుడు ఎర్రవెల్లి నాగరాజ్ చారి, పిట్టల శేఖర్ గౌడ్, శ్రీశైలమప్ప, సందీప్ సింగ్, ఉపాధ్యక్షుడు ఏనుగు విజయభాస్కర్ రెడ్డి, కార్యదర్శి శివకుమార్ నాయక్, ఏనుగు రాఘవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఈనెల 6,7,8 తేదీలలో శ్రీ పాతాళ త్రికోణ మహా సుందరి ఆలయంలో అష్ట మహాకాళి హోమాలు..

ఆలయ చైర్మన్ ఎర్రవల్లి మాధవరెడ్డి..



**శంకర్ పల్లి: సెప్టెంబర్ 01( ప్రజా జ్యోతి )** శంకర్‌పల్లి మండల పరిధిలోని పర్వేద అనుబంధ గ్రామమైన కొత్తగూడెం గ్రామ శివారులో గల శ్రీ పాతాళ త్రికోణ మహా సుందరి ఆలయంలో అష్ట మహాకాళి హోమాలు ఈనెల 6,7,8 తేదీలలో మూడు రోజుల పాటు అమిత్ స్వామీజీ ఆధ్వర్యంలో జరపబడుతాయని ఆలయ చైర్మన్ మాధవరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ 120 సంవత్సరాలకు ఒకసారి జరిగే అరుదైన మహా హోమమని, భక్తులు అధిక సంఖ్యలో హోమంలో పాల్గొని, అమ్మవారిని దర్శించుకుని, అన్నదాన కార్యక్రమంలో పాల్గొనాలని చైర్మన్ కోరారు.

# సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ఎమ్మెల్యే శ్రీగణేష్ పూజలు

. ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారి దర్శనం.. అన్నదానం ప్రారంభం

**బోయిన్‌పల్లి, సెప్టెంబర్ 1 (ప్రజాజ్యోతి):** కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ మంగళవారం మారేడ్‌పల్లిలోని సుబ్రహ్మణ్య స్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే శ్రీగణేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భక్తులకు అన్నదానం చేయడం ఎంతో పవిత్రమైన సేవ అని అన్నారు. ఆధ్యాత్మికతతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే శ్రీగణేష్‌కు ఆలయ కమిటీ చైర్మన్ నాగేందర్ యాదవ్, కమిటీ సభ్యులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# శంకర్ పల్లి మున్సిపాలిటీలోని సింగాపురం ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు యూనిఫాం లు, వర్క్ బుక్స్ అందజేత..



**శంకర్ పల్లి: సెప్టెంబర్ 01( ప్రజా జ్యోతి )** శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలోని సింగాపురం ఒకటవ వార్డులో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్ లు, వర్క్ బుక్షను ఒకటవ వార్డు కౌన్సిలర్ ఎర్ర ఆనంద్ రావు, 9వ వార్డు కౌన్సిలర్ గణేష్, పదో వార్డు కౌన్సిలర్ రాజెండ్ల వసంత మహేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాడపతి చంద్రమౌళిలు అందించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి చదువుకొని వృద్ధులకు రావాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి, ప్రతిరోజు పిల్లలు పాఠశాలకు వచ్చే విధంగా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎస్ ప్రధానోపాధ్యాయులు కె. వాసంతి దేవి, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు నందిని, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ లక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసి మానవీయతను చాటుకున్న యువ శౌర్య సేన సైనికులు..

## ప్రాణాపాయంలో ఉన్న వ్యక్తికి మూడు యూనిట్ల రక్తదానం..

**శంకర్ పల్లి: సెప్టెంబర్ 01( ప్రజా జ్యోతి )** ప్రాణాపాయంలో ఉన్న వ్యక్తికి రక్తదానం చేసి నిండు ప్రాణాన్ని కాపాడటం గొప్ప మానవీయ కార్యమని నిరూపించారు యువ శౌర్య సేన సైనికులు. గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రిలో మధ్యప్రదేశ్‌కు చెందిన సునీల్ సింగ్ రాజ్‌పూత్ కాలేయ వైఫల్యంతో వారం రోజులుగా చికిత్స పొందుతున్నారు. ఆయనకు ఆపరేషన్ నిమిత్తం ఏ పాజిటివ్ రక్తం అత్యవసరంగా అవసరమని సమాచారం అందడంతో శంకర్ పల్లి యువ శౌర్య సేన సైనికులు సోమవారం స్పందించి. వెంటనే ఆసుపత్రికి చేరుకుని మూడు యూనిట్ల రక్తాన్ని దానం చేసి మానవీయతను చాటుకున్నారు. యువ శౌర్య సేన వ్యవస్థాపక అధ్యక్షులు రవీందర్ లంటు యాదవ్, కార్యవర్గ సభ్యులు శ్రీశైలం యాదవ్, నవీన్ పలుకూరు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా యువ శౌర్య సేన వ్యవస్థాపక అధ్యక్షులు రవీందర్ లంటు యాదవ్ మాట్లాడుతూ.. ఆరోగ్యవంతులైన పురుషులు, మహిళలు రక్తదానం చేయవచ్చని తెలిపారు. 18 నుంచి 65 సంవత్సరాల వయస్సు ఉన్నవారు, 50 కిలోలకు పైగా బరువు ఉన్నవారు, తగిన హిమోగ్లోబిన్ స్థాయి ఉన్నవారు రక్తదానం చేయవచ్చని పేర్కొన్నారు. రక్తదానం విషయంలో ఎలాంటి భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని, ఆరోగ్యవంతులు ముందుకు వచ్చి రక్తదానం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మనం అందించే రక్తం అవసరమైన సమయంలో ఒకరి ప్రాణాన్ని కాపాడటమే కాకుండా, రక్తంలోని వివిధ భాగాల ద్వారా మరింత మందికి ఉపయోగపడుతుందని



తెలిపారు. "మన రక్తం మరొకరి ప్రాణానికి భరోసా.. ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ రక్తదానానికి ముందుకు రావాలి" అని రవీందర్ లంటు యాదవ్ కోరారు.

# ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలి

**బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు, ఆర్. కృష్ణయ్య**

**రాష్ట్ర బీసీ యువజన సంఘం అధ్యక్షులు, జిల్లపల్లి అంజి**

**ర్యాలీ లో పాల్గొన్న వేలాది మంది విద్యార్థులు,**



**ఉప్పల్,సెప్టెంబర్1,ప్రజాజ్యోతి:** రామంతపూర్ లో రాష్ట్ర బీసీ యువజన సంఘం అధ్యక్షులు జిల్లపల్లి అంజి ఆధ్వర్యం లో మంగళవారం ఫీజు రియంబర్స్ స్కాలర్షిప్ బకాయిలు వెంటనే చెల్లించాలని వేలాదిమంది విద్యార్థులు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. వీరికి మద్దతుగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ర్యాలీలో పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో 14 లక్షల మంది బిసి, ఎస్సి, ఎస్టి,మైనారిటీ విద్యార్థులకు ఫీజులు బకాయిలు ఇవ్వడానికి రేవంత్ రెడ్డి ఎందుకు భయమని వారు ప్రశ్నించారు. రాష్ట్రంలో వివిధ కాలేజీలో కోర్సు పూర్తి చేసిన 4 లక్షల మంది విద్యార్థుల ఫీజుల బడ్జెట్ ఇవ్వలేక సర్టిఫికెట్ కాలేజీలో ఉన్నవని, ఫీజులు కట్టిన తర్వాతనే సర్టిఫికెట్లు ఇస్తామని కాలేజీ ల యాజమాన్యాలు ఒత్తిడి చేస్తున్నారని అన్నారు. ఐదు సంవత్సరాలు చదివిన తర్వాత కూడా సర్టిఫికెట్లు రాక ఫీజులు కట్టే స్తోమత లేక ప్రభుత్వం బడ్జెట్ ఇవ్వలేక ఉద్యోగాల దరఖాస్తులకు చేయలేక విద్యార్థులు నరకయాతనఅనుభవిస్తున్నా రని అన్నారు. ముఖ్యమంత్రి చదువు చాలా ముఖ్యమని బహిరంగ సభలలో ప్రకటిస్తున్నారు. కానీ ఆచరణలో చదువుకు ప్రాముఖ్యత ఇవ్వకుండా, స్కాలర్ షిప్పులు ఇవ్వకుండా ఫీజులు చెల్లించకుండా చదువు కొనసాగించకుండా అనేక కుట్రలు చేస్తున్నారని అన్నారు. గతంలో పాలించిన 18 మంది ముఖ్యమంత్రులతో ఎవరు కూడా ఇలాంటి బీసీ వ్యతిరేక చర్యలకు పాల్పడలేదు. గత రెండు నెలలుగా ఫీజు రియంబర్స్ పై అన్ని విద్యా సంఘాలు ఉద్యమాలు చేస్తుంటే అన్నిరాజకీయ పార్టీలు మద్దతు పలుకుతుంటే, కానీ ముఖ్యమంత్రి దిగి రాకపోవడం దుర్మార్గం అని అన్నారు రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక కొత్త స్కీం కూడా బీసీలకు పెట్టలేదు. పైగా కొనసాగుతున్న స్కీములను రద్దుచేసి కుట్ర చేస్తున్నారు. ఇప్పటి వరకు 16మంది ముఖ్యమంత్రుల హయంలో 50 సంవత్సరాలుగా పోరాటాలు చేశాను. ప్రతి ముఖ్యమంత్రి పోరాటాలకు స్పందించి కొత్త స్కీములు పెట్టారు. స్కాలర్ షిప్ లు పెంచారు. జలగం వెంగళరావు ఫుల్ మెస్ చార్జీల స్కీము, స్కాలర్ స్కీము పెట్టారు. చెన్నారెడ్డి ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీలలో 25 శాతం రిజర్వేషన్లు పెట్టారు, ఎన్టీ రామారావు స్థానిక సంస్థలలో బీసీలకు 20శాతం రిజర్వేషన్లుపెట్టారు. గురుకులాలు పెంచారు రాజశేఖర్ రెడ్డి ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్ షిప్ కాలేజీ హాస్టల్స్,రేషన్ పద్ధతిలో పెద్దఎత్తున్న పెట్టారు చరిత్ర సృష్టించారు. ఇంకా కెసిఆర్ కాలం లో ఏకంగా బి.సి.లకు 290, మైనారిటీ లకు 206,ఎస్సీ 100, ఎస్టీ 50 ఇలా ఏకంగా 650 గురుకులాలు మంజూరు చేసి రికార్డు సృష్టించారు ఇలా ప్రతి ముఖ్యమంత్రి బీసీ/ఎస్సీ/ఎస్టీలకు నూతన స్కీములు పెట్టి చరిత్ర కెక్కారు. ఈ వర్గాల అభివృద్ధికి పాటుపడ్డారు. కానీ రేవంత్ రెడ్డి అందుకు భిన్నంగా స్కీములు రద్దు చేసే పనికి పూనుకున్నారు. రద్దుల ముఖ్యమంత్రి గా చరిత్ర ఎక్కుతారు అని అన్నారు.

డిమాండ్స్ :

ఎలాంటి షరతులు లేకుండా ఫీజుల బకాయిలు, స్కాలర్ షిప్పులు 8 వేల కోట్లు వెంటనే చెల్లించాలి.

పాత పద్ధతి ప్రకారం ఫీజుల స్కీం కొనసాగించాలి. అడ్మిషన్ల సమయం లో విద్యార్థుల వద్ద ఫీజులు వాసులు చేయరాదు. కాంగ్రెస్ ఎన్నికల వాగ్దాన ప్రకారం కాలేజీ కోర్సులు చదివే విద్యార్థుల పూర్తి ఫీజులు చెల్లించాలి. కాలేజీ కోర్సులు చదివే విద్యార్థుల స్కాలర్షిప్ లను పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాదిరిగా ప్రతి విద్యార్థికి 5వేల నుంచి వేలకు పెంచాలి. ఈ కార్యక్రమం లో రాష్ట్ర బీసీ యువజన సంఘం అధ్యక్షులు జిల్లపల్లి అంజి, నీల వెంకటేష్, మోదీ రామ్ దేవ్ యాదవ్, బాచుపల్లి శ్రీనివాస్, జి,అనంతయ్య,రాజేందర్, భాస్కర్, సతీష్, శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై సమరభేరి జీఎం సంతోష్ ను నిలదీసిన బీజేపీ నాయకులు గడ్డం సాయి కిరణ్

**ఉప్పల్,సెప్టెంబర్1,ప్రజాజ్యోతి:** వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని వెంకట్ రెడ్డి నగర్, రామ్ రెడ్డి నగర్, వాసవి నగర్, కాలనీలలో తీవ్రరూపందాల్చిన మంచి నీరు, డ్రైనేజీ సమస్యల తక్షణ పరిష్కారం కోసం బీజేపీ నాయకులు గడ్డం సాయి కిరణ్ ఆధ్వర్యంలో కాలనీ వాసులు, వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు కలిసి వాటర్ వర్క్స్ డిపార్ట్మెంట్ జనరల్ మేనేజర్ (జీఎం) సంతోష్ ను కలవడం జరిగింది.?ఈ సందర్భం గా వెంకట్ రెడ్డి నగర్ డివిజన్‌లోని ఈ కాలనీల్లో ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్రమైన ఆరోగ్య, మౌలిక వసతుల సమస్యలను జీఎం సంతోష్ దృష్టికి తీసుకెళ్తూ, గడ్డం సాయి కిరణ్ గట్టిగా నిలదీశారు.

?ప్రధానం గా ప్రస్తావించిన అంశాలు ఉ డిమాండ్లు:

?కాలుష్య కాటు-వ్యాధుల భయం: నల్లాలు తిప్పితే మొదటి 15 నిమిషాల పాటు మురుగునీరే(డ్రైనేజీ వాటర్) వస్తోందని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కలుషిత నీరు తాగడం వల్ల స్థానిక ప్రజలు క్యాన్సర్,చర్మ వ్యాధులు, ఊపిరితిత్తుల సంబంధిత ప్రమాదకర రోగాల బారిన పడుతున్నారని తెలిపారు.



**డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణాల అవసరం:**

?వెంకట్ రెడ్డి నగర్: తీవ్రంగా దెబ్బతిన్న దాదాపు 1000 మీటర్ల డ్రైనేజీ లైన్‌ను తక్షణమే పునర్నిర్మించాలి.

?రామ్ రెడ్డి నగర్: 400 మీటర్ల డ్రైనేజీ లైన్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలి.

?వాసవి నగర్: స్ట్రీట్ నంబర్లు 3,4,5 లలో పొంగిపొర్లుతున్న డ్రైనేజీ తాగునీటి సమస్యలను వెంటనే సరిదిద్దాలి.

?తాగునీటి ఎద్దడి: కాలనీలలో నీటి ప్రెజర్ లేక, పరిశుభ్రమైన తాగునీరు అందక ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

**సానుకూలంగా స్పందించిన +వీ సంతోష్:**

?సమస్య తీవ్రతను గుర్తించిన జీఎం సంతోష్ వెంటనే స్పందిస్తూ సంబంధిత డీజీమ్ ఏ ఈ లతో ఫోన్‌లో మాట్లాడి క్షేత్రస్థాయి పరిశీలనకు ఆదేశించారు. కాలనీలలో ఉన్న 1000 మీటర్లు, 400 మీటర్ల డ్రైనేజీ లైన్ పనులతో పాటు కలుషిత నీటి సమస్యను అతి త్వరలోనే పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తక్షణ చర్యలు తీసుకుంటా మని హామీ ఇచ్చారు.

**పాల్గొన్న నాయకులు ఉ ప్రతినిధులు:**

?ఈ కార్యక్రమంలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు, కాలనీ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, అశోక్, నాగరాజు,కుక్కల సత్యనారాయణ, ఆవుల సుధాకర్, గడ్డం వెంకట్ సాయి స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# న్యూ క్లబ్ నూతన కమిటీకి ఎమ్మెల్యే శ్రీగణేష్ అభినందనలు

**బోయిన్ పల్లి, సెప్టెంబర్ 1 (ప్రజాజ్యోతి):** సికింద్రాబాద్ న్యూ క్లబ్ నూతన అధ్యక్షుడు, కమిటీ సభ్యులు మంగళవారం పికెట్‌లోని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు నోముల ప్రకాష్ రావు, కమిటీ సభ్యులను ఎమ్మెల్యే శ్రీగణేష్ అభినందించారు.



న్యూ క్లబ్ అభివృద్ధితో పాటు సభ్యుల సంక్షేమానికి నూతన కమిటీ సమర్థవంతంగా పనిచేయాలని ఆయన ఆకాంక్షించారు. క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించే సామాజిక, క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. క్లబ్ అభివృద్ధికి భవిష్యత్తులో తన వంతు సహకారం అందిస్తానని ఎమ్మెల్యే శ్రీగణేష్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో న్యూ క్లబ్ నూతన అధ్యక్షుడు నోముల ప్రకాష్ రావు, కమిటీ సభ్యులు కిరణ్ కుమార్, వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 3 వ తేదీన ఎన్ ఆర్ ఐ కోటా లో మిగిలిన యూజీ సీట్లకి వాక్ ఇన్ కౌన్సిలింగ్

*గతంలో దరఖాస్తు చేసుకోకపోయినా హాజరు కావొచ్చు*

*పిజెటిఎయు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య*

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 01 (ప్రజా జ్యోతి)** 2026-27 విద్యా సంవత్సరానికి ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధి లో కళాశాలలలో వివిధ అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులలో ఎన్ ఆర్ ఐ / ఎన్ ఆర్ ఐ ప్రాయోజిత కోటా లో మిగిలిన సీట్లలో ప్రవేశాలకి సెప్టెంబర్ 3 వ తేదీ( గురువారం)న వాక్ ఇన్ కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు పిజెటిఎయు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య ప్రకటించారు. రాజేంద్రనగర్ లోని విశ్వవిద్యాలయం ఎగ్జామినేషన్స్ సెంటర్ లో ఉదయం పది గంటలకు ధృవ పత్రాల పరిశీలన, కౌన్సిలింగ్ జరగనుందని అల్దాస్ జానయ్య వివరించారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల తో పాటు అనివార్య కారణాల వల్ల దరఖాస్తు చేసుకొని వారు సైతం కౌన్సిలింగ్ కి హాజరు కావొచ్చని ఆయన స్పష్టం చేసారు..అభ్యర్థులు వారి తల్లి తండ్రులు విశ్వవిద్యాలయం వెబ్ సైట్ అ ని సందర్శించి పూర్తి వివరాలు తెలుసుకొని అర్హత కల అభ్యర్థులు అవసరం అయిన పత్రాలు, ఫీజు ల తో కౌన్సిలింగ్ కి హాజరు కావాల్సింది గా అల్దాస్ జానయ్య సూచించారు.



# శ్రీ నకులేశ్వరి దేవి సిద్ధిపీఠం కోటి దీపోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 1(ప్రజా జ్యోతి )** గాజులరామారం శ్రీ శ్రీ శ్రీ నకులేశ్వరి దేవి సిద్ధిపీఠం ఆధ్వర్యంలో ప్రతీ సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది 2026 కార్తీక మాసంలో నిర్వహించనున్న పవిత్ర కోటి దీపోత్సవ కార్యక్రమం పోస్టర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. శ్రీ నకులేశ్వరి దేవి సిద్ధిపీఠం ఫౌండర్ అండ్ చైర్మన్ తిరునగరి నరేంద్ర ఆచార్యులు నందు స్వామి, ప్రెసిడెంట్ కజ్జపు అఖిలేశ్వర శాస్త్రి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఏ. మోహనాచార్యులు, ట్రెజరర్ జీవనిగే రవితేజ శర్మ, ఎగ్జిక్యూటివ్ మెంబర్ శివశ్రీ వీరేందర్ స్వామి, జాయింట్ సెక్రటరీ చాతం లలిత్ రాజ్ తో పాటు శ్రీ నకులేశ్వరి దేవి సిద్ధిపీఠం నక్షత్ర వనాలయం ట్రస్ట్ సభ్యుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. గాజులరామారంలోని శ్రీ చిత్తారమ్మ తల్లి దేవాలయంలో గ్రామపెద్దలు, ముఖ్య అతిథుల సమక్షంలో కోటి దీపోత్సవ కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, కార్తీక మాసం సందర్భంగా నిర్వహించే కోటి దీపోత్సవం ఆధ్యాత్మికంగా ఎంతో విశిష్టమైన కార్యక్రమమని తెలిపారు.- కార్యక్రమ తేదీలు: 12-11-2026 నుంచి 20-11-2026 వరకు లోకకళ్యాణం, ప్రజల సుఖశాంతులు, ఆయురారోగ్యాలు కలగాలనే సంకల్పంతో ఈ పవిత్ర కార్యక్రమాన్ని ప్రతీ సంవత్సరం భక్తుల సహాయ సహకారాలతో ఘనంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ పవిత్ర కోటి దీపోత్సవ వేడుకలకు భక్తులు, గ్రామ ప్రజలు, ఆధ్యాత్మిక అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారి కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు సాదరంగా ఆహ్వానించారు.



# విద్యార్థుల సమస్యలపై అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తాం : బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 1(ప్రజా జ్యోతి )** విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ చెల్లింపుల్లో ప్రభుత్వం అవలంబిస్తున్న నిర్లక్ష్య ధోరణితో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై అసెంబ్లీలో చర్చించాలని కోరుతూ చింతల్ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ కలిసిన ఏబీవీపీ సభ్యులు విద్యార్థుల సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ మాట్లాడుతూ...విద్యార్థుల ఫీజు రీయంబర్స్మెంట్ చెల్లింపుల్లో ప్రభుత్వం అవలంబిస్తున్న నిర్లక్ష్య ధోరణిపై అసెంబ్లీలో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తానని హామీ ఇచ్చారు.

# రేషన్ కార్డులు సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీలో పాల్గొన్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య..

**శంకర్ పల్లి: సెప్టెంబర్ 01( ప్రజా జ్యోతి)** శంకర్ పల్లి మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రేషన్ కార్డులు లేనివారు మళ్లీ దరఖాస్తు చేసుకుంటే వెంటనే రేషన్ కార్డు ప్రభుత్వం మంజూరు చేస్తుందని తెలిపారు. కుటుంబ సభ్యులు మిగిలిన వారు ఉంటే దరఖాస్తు చేసుకుంటే వారి పేర్లు రేషన్ కార్డులు నమోదు అవుతాయని చెప్పారు. మధ్య దళారులను ఆశ్రయించకుండా ప్రతి ఒక్కరు రేషన్ కార్డు లబ్ది పొందుటకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రభుత్వం పేదల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నదని చెప్పారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఆర్డిఓ పార్థసింహారెడ్డి, తహసిల్దార్ సురేందర్, ఎంపీడీవో వి. ప్రవీణ్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ ఎస్. ప్రవీణ్ కుమార్, వైస్ చైర్మన్ జూలకంటి శ్వేతా పాండురంగారెడ్డి, శంకర్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేకూర్త గోవిందమ్మ గోపాల్ రెడ్డి, డిసిసి వైస్ ప్రెసిడెంట్ గోపాల్ రెడ్డి గ్రామాల సర్పంచులు, సురేందర్ గౌడ్, చిట్టెంపల్లి శేఖర్, రవీందర్ రెడ్డి, బల్వంత్ రెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్లు, శంకర్పల్లి మండల, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, చంద్రమౌళి, యూత్ మండల అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి ఏఎంసి డైరెక్టర్ ప్రశాంత్, మాజీ సర్పంచ్లు పొడువు శ్రీనివాస్, మోకిలా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గౌండ్ల సత్యం, మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహమూద్ హుస్సేన్ వివిధ గ్రామాల ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# హాస్టల్ ఎప్పుడు కడతారు

2018లో మంజూరు.. ఎనిమిదేళ్లుగా అడుగు ముందుకు లేదు

ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ ముందు ఎస్ఎఫ్ఐ ధర్నా

పనులు మొదలు పెట్టకుంటే నిరవధిక దీక్షలు

ఎస్ఎఫ్ఐ హెచ్చరిక




**చేవెళ్ల, సెప్టెంబర్ 1(ప్రజా జ్యోతి):** హాస్టల్ నిర్మాణంలో జరుగుతున్న జాప్యంపై చేవెళ్లలో విద్యార్థులు భగ్గుమన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ ముందు ధర్నా చేశారు. పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని ప్రభుత్వ తీరును నిరసిస్తూ నినాదాలు చేశారు. వెంటనే హాస్టల్ నిర్మాణ పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్షుడు ఎర్రవల్లి శ్రీనివాస్, కార్యదర్శి బేగరీ అరుణ్‌కుమార్ మాట్లాడుతూ.. 2018లోనే ఎస్సీ బాలుర, బాలికల కళాశాల హాస్టళ్లను మంజూరు చేసినా ఇప్పటివరకు పనులు మొదలు కాలేదన్నారు. ఎనిమిదేళ్లు గడిచినా ఒక్క ఇటుక కూడా పడలేదని మండిపడ్డారు. విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వం, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. హాస్టల్ వసతి లేక విద్యార్థులు అద్దె ఇళ్లలో ఉంటూ చదువుకోవాల్సి వస్తోందన్నారు. అద్దె ఇళ్లలో కనీస వసతులు, భద్రత లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. చదువుకు సరైన వాతావరణం లేకపోవడంతో విద్యార్థులపై ప్రభావం పడుతోందన్నారు. ముఖ్యంగా పేద, ఎస్సీ విద్యార్థుల పరిస్థితి మరింత ఇబ్బందికరంగా ఉందన్నారు. హాస్టల్ నిర్మాణంపై పలుమార్లు అధికారులను కలిసి వినతిపత్రాలు ఇచ్చినా పట్టించుకోలేదని ఎస్ఎఫ్ఐ నాయకులు ఆరోపించారు. చేవెళ్ల ఎంపీ, ఎమ్మెల్యేలు ఈ సమస్యపై స్పందించడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. విద్యార్థుల సమస్యలపై ప్రజాప్రతినిధులు ఎందుకు స్పందించడం లేదు ఇంకా ఎంతకాలం నిన్ను కొనసాగుతుందని ప్రశ్నించారు. వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రోడ్డు దిగ్బంధాలు, భారీ నిరసనలు చేపట్టి.. అవసరమైతే నిరవధిక నిరాహార దీక్షకు దిగుతామని స్పష్టం చేశారు. విద్యార్థుల సమస్య పరిష్కారం అయ్యే వరకు పోరాటం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల కార్యదర్శి మాల చందు, విద్యార్థి నాయకులు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# పత్రికా సమాచార కార్యాలయం భారత ప్రభుత్వం

"ఆరోగ్యవంతమైన చిన్నారులతోనే ఆరోగ్యవంతమైన దేశ నిర్మాణం": డాక్టర్ కె. లక్ష్మణ్

సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవం--2026పై ఇంటిగ్రేటెడ్ కమ్యూనికేషన్ అండ్ అవుట్‌రీచ్ ప్రోగ్రామ్(ఐకాప్)ను ప్రారంభించిన ఎంపీ డాక్టర్ కె. లక్ష్మణ్




**హైదరాబాద్, సెప్టెంబర్ 1, 2026:**
కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ పరిధిలోని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ) ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవం--2026పై ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ కమ్యూనికేషన్ అండ్ అవుట్‌రీచ్ ప్రోగ్రామ్(ఐకాప్)ను రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె. లక్ష్మణ్ ఈ రోజు ప్రారంభించారు. హైదరాబాద్ గగన్‌మహల్‌లోని ఏవీ కాలేజ్ ప్రాంగణంలో ఈ కార్యక్రమం జరిగింది. పోషకాహారంపై అవగాహన కల్పించేలా ఈ ప్రదర్శనను ఏర్పాటుచేసిన సీబీసీని డాక్టర్ లక్ష్మణ్ అభినందించారు. ఈ ప్రదర్శన.. సమాచారాన్ని అందించడంతో పాటు ఆలోచనలను రేకెత్తించే అంశాలతో ఆకట్టుకుందని అన్నారు. ఇది తనకూ కొత్త విషయాలను నేర్చుకునే అవకాశాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు. దేశ నిర్మాణంలో పోషకాహార ప్రాధాన్యాన్ని ఆయన వివరించారు. "దేశ నిర్మాణమంటే ఇటుకలు, సిమెంటు, ఇసుక, ఇతర నిర్మాణ సామగ్రితో కట్టడాలు నిర్మించడం మాత్రమే కాదు. చిన్నారులను ఆరోగ్యవంతులుగా, దృఢంగా తీర్చిదిద్దడమే నిజమైన దేశ నిర్మాణం. దృఢమైన చిన్నారులతోనే దృఢమైన భారత్, ఆరోగ్యవంతమైన భారత్ రూపుదిద్దుకుంటుంది" అని డాక్టర్ లక్ష్మణ్ అన్నారు. పోషకాహార అవగాహన కార్యక్రమంలో విద్యార్థులు, యువత క్రియాశీల కార్యకర్తలుగా, భాగస్వాములుగా మారాలని ఆయన పిలుపునిచ్చారు. సరైన పోషకాహారంపై తల్లిదండ్రులు, చిన్నారులు, ముఖ్యంగా సమాజంలోని వెనుకబడిన వర్గాలకు అవగాహన కల్పించాలని కోరారు. ఇలాంటి ప్రజా సంబంధాల కార్యక్రమాలను విద్యార్థులు ప్రాజెక్టుగా చేపట్టేలా కళాశాల యాజమాన్యం ప్రోత్సహించాలని సూచించారు. రక్తహీనత, తక్కువ బరువు, అధిక బరువు, ఊబకాయం, ఎదుగుదల లోపం వంటి సవాళ్లపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం నిత్యం డిజిటల్ పద్ధతుల ద్వారా దాదాపు 14 లక్షల అంగన్‌వాడీ కేంద్రాలు, సుమారు 9 కోట్ల మంది చిన్నారులను పర్యవేక్షిస్తోందని ఆయన తెలిపారు. ప్రస్తుతం దేశంలో 11 లక్షలకు పైగా పాఠశాలల్లో దాదాపు 12 కోట్ల మంది చిన్నారులకు ప్రతిరోజూ వేడిగా వండిన భోజనం అందుతోందని చెప్పారు. అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతానికి ప్రభుత్వం చేస్తున్న వ్యయాన్ని కూడా ప్రస్తావించారు.
తెలంగాణలో వయస్సుకు తగ్గ శారీరక ఎదుగుదల లేని చిన్నారుల నిష్పత్తి 33 శాతం నుంచి 27 శాతానికి తగ్గిందని డాక్టర్ లక్ష్మణ్ తెలిపారు. క్షేత్రస్థాయి సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తల కృషి, ప్రభుత్వ సహకారంతోనే ఈ మెరుగుదల సాధ్యమైందని పేర్కొన్నారు. చిరుధాన్యాలు, సంప్రదాయ ఆహార పద్ధతులను ప్రోత్సహించాల్సిన అవసరాన్ని డాక్టర్ లక్ష్మణ్ నొక్కిచెప్పారు. 2023ను అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించిన విషయాన్ని గుర్తుచేస్తూ.. చిరుధాన్యాల పోషక విలువలు, చిన్న, వర్షాధార రైతులకు వాటితో కలిగే ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో భాగంగా ప్రదర్శించిన చిరుధాన్య ఆధారిత పోషకాహార ఉత్పత్తుల తయారీదారులను అభినందించారు. ఆవిష్కరణలు, ఔత్సాహిక అవకాశాలను అన్వేషించాలని విద్యార్థులకు సూచించారు. భారత్‌లో వేగంగా విస్తరిస్తున్న అంకుర సంస్థల వ్యవస్థను ప్రస్తావిస్తూ యువత ఉద్యోగార్థులుగా కాకుండా ఉద్యోగాలను సృష్టించే దిశగా కూడా ఆలోచించాలని డాక్టర్ లక్ష్మణ్ పిలుపునిచ్చారు. పోషకాహారంతోపాటు శారీరక దృఢత్వం కూడా అవసరమని డాక్టర్ లక్ష్మణ్ అన్నారు. విద్యార్థులు క్రీడలు, శారీరక కార్యకలాపాల్లో పాల్గొనాలని కోరారు. ఇదే సంకల్పంతో కేంద్రం ఖేలో ఇండియా వంటి కార్యక్రమాలను చేపట్టిందని గుర్తుచేశారు. శారీరక, మానసిక ఆరోగ్యానికి యోగా ప్రాధాన్యాన్ని కూడా వివరించారు.
ఆరోగ్యకరమైన ఆహార పద్ధతులు, శారీరక వ్యాయామం, యోగాను యువత రోజువారీ జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. పీఐబీ/సీబీసీ అదనపు డైరెక్టర్ జనరల్ శ్రీమతి శ్రుతి పాటిల్ ప్రారంభోపన్యాసం చేస్తూ.. పోషకాహారమంటే కేవలం ఆహారం మాత్రమే కాదని, అది ఆరోగ్యం, ఉత్పాదకత, అభ్యాసం, జీవన నాణ్యతకు కూడా సంబంధించినదని అన్నారు. ప్రదర్శనలు, ఒగ్గుకథ, యక్షగానం వంటి సంప్రదాయ జానపద కళారూపాల ద్వారా విశ్వసనీయ పోషకాహార సందేశాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లడంలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ) పోషిస్తున్న పాత్రను వివరించారు. పోషకాహారంపై అవగాహనను ఆరోగ్యకరమైన అలవాట్లుగా మార్చి, మరింత ఆరోగ్యవంతమైన, బలమైన భారతదేశ నిర్మాణానికి తోడ్పడటం ఈ కార్యక్రమ లక్ష్యమని తెలిపారు.
ఏవీ ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి శ్రీ అచ్యుత్ ప్రసాద్ రెడ్డి, ఏవీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పద్మ, పీఐబీ, సీబీసీ అధికారులు, సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు. సెప్టెంబర్ 1 నుంచి 5 వరకు ఐదు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలో దాదాపు 40 పోషకాహార సమాచార ప్యానెళ్లతో ప్రదర్శన, నిపుణుల ప్రసంగాలు, ఐఈసీ స్టాళ్లు, ప్రదర్శనాత్మక కార్యక్రమాలు ఉన్నాయి. పోషకాహారం, ఆరోగ్యకరమైన ఆహార పద్ధతులపై సందేశాలను అందించే ఒగ్గుకథ, వీధి నాటకం/కోలాటం, యక్షగానం వంటి సంప్రదాయ జానపద

# 22-ఏ నిషేధిత జాబితా నుంచి భూముల తొలగింపునకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసిన కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 1(ప్రజా జ్యోతి )** హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో 22-ఏ నిషేధిత జాబితాలో ఉన్న కొన్ని భూములను జాబితా నుంచి తొలగించాలని మంత్రి వినతిపత్రం ద్వారా కోరారు. ఆయా భూములకు సంబంధించిన సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లి, ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులను వివరించారు. ఈ అంశంపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ, సంబంధిత అంశాన్ని పరిశీలించి వీలైనంత త్వరగా పరిష్కారం చూపేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ప్రజల భూ సమస్యల పరిష్కారానికి మంత్రి సానుకూలంగా స్పందించడం పట్ల కొలన్ హన్మంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ కే ఏం గౌరీష్, మహాదేవపురం డివిజన్ అధ్యక్షులు సిద్ధనోల సంజీవరెడ్డి,మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

# కొత్తపల్లి, కరీంనగర్ రూరల్ మండలాల అధ్యక్షుల ఎంపికకు అభిప్రాయ సేకరణ చేపట్టిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 1(ప్రజా జ్యోతి )** కరీంనగర్: కరీంనగర్ పార్లమెంట్ కోఆర్డినేటర్, మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ , కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని కొత్తపల్లి, కరీంనగర్ రూరల్ మండలాల కాంగ్రెస్ అధ్యక్షుల నియామకం కోసం మంగళవారం అభిప్రాయ సేకరణ చేపట్టారు. కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో, పీసీసీ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించారు. మండల అధ్యక్ష పదవిని ఆశిస్తున్న స్థానిక కాంగ్రెస్ నాయకుల వివరాలను సేకరించి, ఒక్కొక్కరి అభిప్రాయాలను కూన శ్రీశైలం గౌడ్ స్వయంగా తెలుసుకున్నారు.. నూతన అధ్యక్షులుగా ఎవరు ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లే విధంగా ఉండే నాయకులను పిసిసి ఎంపిక చేస్తుందని పేర్కొన్నారు.. అభిప్రాయ సేకరణ ద్వారా సేకరించిన వివరాలను పీసీసీకి అందజేసి, పార్టీ అధిష్ఠానం సూచనల మేరకు కొత్తపల్లి, కరీంనగర్ రూరల్ మండలాలకు అధ్యక్షులను త్వరలో ప్రకటిస్తామని కూన శ్రీశైలం గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఫక్రుద్దీన్ పాటు కొత్తపల్లి, కరీంనగర్ రూరల్ మండలాలకు చెందిన పలువురు కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# నార్సింగి సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలపై మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు కొరడా

నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన 5 అక్రమ నిర్మాణాల కూల్చివేత

అనుమతి లేకుండా అక్రమ నిర్మాణాలు చేపడితే కూల్చివేతలు తప్పవు

నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి







**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 01 (ప్రజా జ్యోతి)** అనుమతి లేకుండా అక్రమ నిర్మాణాలు చేపడితే కూల్చివేతలు తప్పవని నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి హెచ్చరించారు. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నార్సింగి సర్కిల్ (45) పరిధిలోని పుప్పాలగూడ, నెమలి నగర్, నేక్నాపూర్ అల్కాపురి టౌన్షిప్ లో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన 5 అక్రమ నిర్మాణాలపై నార్సింగి మున్సిపల్ కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ అధికారులు కొరడా ఝులిపించారు. మంగళవారం మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు భారీ పోలీసు బందోబస్తు మధ్య డ్రిల్లింగ్ సహాయంతో అక్రమ నిర్మాణాలను స్లాబ్ లను కూల్చివేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నార్సింగి సర్కిల్ పరిధిలో అనుమతి లేకుండా నిబంధనలకు విరుద్ధంగా ఎవరు అక్రమ నిర్మాణాలు చేపట్టిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిర్మాణాలు చేపట్టాలంటే నిబంధనలకు లోబడి అనుమతులు తీసుకొని నిబంధనల ప్రకారం నిర్మించుకోవాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే కూల్చివేతలు తప్పవని హెచ్చరించారు. ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టినట్లు తెలిస్తే నేరుగా నార్సింగి సర్కిల్ కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కూల్చివేతలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.

# మున్సిపల్ కార్మికులకు క్యాజువల్ పండుగ సెలవులు అమలు చేయాలి

**తెలంగాణ మున్సిపల్ సంఘం ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ వనంపల్లి జైపాల్ రెడ్డి**



**కొత్తూరు సెప్టెంబర్ 01 (ప్రజా జ్యోతి)** తెలంగాణ మున్సిపల్ స్టాఫ్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు కొత్తూరు మున్సిపల్ కమిషనర్ సాహితీ రెడ్డికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా వనంపల్లి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ..కమిషనర్ ఆఫ్ డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (సిడిఎంఏ) కమిషనర్ రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలలో సంవత్సరానికి 15 క్యాజువల్, 8 పండుగ మరియు వారానికి ఒకటి వారాంతపు సెలవు వేతనంతో కూడిన సెలవులు కచ్చితంగా అమలు చేయాలని ఆదేశాలిస్తూ 2026 ఆగస్టు 17 తేదీనాడు సర్కులర్ జారీ చేయడం జరిగింది. ఈ యొక్క సర్కులర్ ను మున్సిపల్ లోని పని చేస్తున్నటువంటి శానిటేషన్, కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ అని విభాగాలలో కార్మికులకు అమలు చేయాలని కోరడం జరిగింది. కమిషనర్ సాహితీ రెడ్డి మాట్లాడుతూ.. కార్మికులకు సిడిఎంఏ కమిషనర్ ఇచ్చిన సర్కులర్ ను తప్పనిసరిగా అమలు చేస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు టంగుటూరి నరసింహారెడ్డి, మున్సిపల్ సంఘం కొత్తూరు అధ్యక్షులు జంగయ్య, ప్రధాన కార్యదర్శి సంజీవ,రోజా,కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఆపన్నహస్తం.. సీఎం సాయం!

**చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**చేవెళ్లలో 28 మంది లబ్ధిదారులకు రూ.11.48 లక్షల చెక్కుల పంపిణీ**

**చేవెళ్ల, సెప్టెంబర్ 01 (ప్రజాజ్యోతి):** అనారోగ్యంతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. మంగళవారం చేవెళ్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. చేవెళ్ల మండలం, మున్సిపాలిటీ పరిధికి చెందిన 28 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.11.48 లక్షల విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబాలకు వైద్య ఖర్చులు భారంగా మారుతున్న నేపథ్యంలో సీఎం సహాయనిధి ఆర్థిక భరోసా కల్పిస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ వీలైనంత త్వరగా సీఎం సహాయ నిధి అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. చేవెళ్ల నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా తన వంతు కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. సీఎం సహాయ నిధి ద్వారా అందుతున్న ఆర్థిక సహాయం లబ్ధిదారుల చికిత్సకు ఉపయోగపడాలని ఆకాంక్షించారు. చెక్కులు అందుకున్న 28 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. వారు త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ చేవెళ్ల నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ సమత వెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ రాము గౌడ్, చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు గిరిధర్ రెడ్డి, కౌన్సిలర్లు



శైలజ ఆగిరెడ్డి, ధవల్గారి గోపాల్ రెడ్డి, పైండ్ల మధుసూదన్ రెడ్డి, కృష్ణ నాయక్, కోఆప్షన్ సభ్యులు చాంద్ పాషా, బక్కారెడ్డి రవీందర్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు పడాల రాములు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కార్తీక్ రెడ్డి, మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, మైనార్టీ నాయకుడు అబ్దుల్ గని, ఖదీర్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ మల్లేష్, బుర్ల మహేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం తక్షణమే రద్దు చేయాలి: ఎం బి కృష్ణ యాదవ్

**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 01 (ప్రజాజ్యోతి):** ఉద్యోగుల దీర్ఘకాలిక డిమాండ్ అయిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ను తక్షణమే రద్దు చేసి,పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ... తెలంగాణ ఉద్యోగుల, గెజిటెడ్ అధికారుల, ఉపాధ్యాయుల, కార్మికులు పెన్షనర్ల జాయింట్ యాక్షన్ కమిటీ హైదరాబాద్ జిల్లా ఆధ్వర్యంలో నేడు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ఉ జిల్లా మేజిస్ట్రేట్ కార్యాలయ ప్రాంగణంలో భారీ లంచ్ అవర్ నిరసన కార్యక్రమం నిర్వహించబడింది.తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ, హైదరాబాద్ జిల్లా చైర్మన్ ఎస్.విక్రమ్ కుమార్,కన్వీనర్ ఎం.బి. కృష్ణ యాదవ్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో వివిధ శాఖల నుండి అన్ని కేడర్లకు చెందిన వేలాది మంది ఉద్యోగులు,ఉపాధ్యాయులు,పెన్షనర్లు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ మారం జగదీశ్వర్.సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస రావు, డిప్యూటీ




సెక్రటరీ జనరల్ డాక్టర్ ఎస్.ఎం. (హుస్సేని) ముజీబ్, డిప్యూటీ సెక్రటరీ జనరల్ బి.శ్యామ్ ముఖ్య అతిథులుగా విచ్చేసి ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడారు.అలాగే ఈ నిరసన సభలో టీఎన్జీఓస్ కేంద్ర సంఘం అసోసియేట్ ప్రెసిడెంట్ ఎం.సత్యనారాయణ గౌడ్,కోశాధికారి ఉమ, కార్యదర్శి శైలజ, ఉపాధ్యక్షులు నజీర్, టీఎన్జీఓస్ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి కురాడి శ్రీనివాస్, నాయకులు జేఏసీ నాయకుడు నర్సింగ్ రావు నాయకుడు సత్యనారాయణ శోకత్ సుజాత ఏమీ ఖాదర్. డాక్టర్ సురేందర్.రాజేందర్ డాక్టర్ రవికుమార్ అహ్మద్ గౌస్ ప్రవీణ్ కుమార్ రాంబాబు,రామ సుబ్బారావు,వినోద్,శ్యామ్ సుందర్,ఇఫ్తేకర్,చంద్ర జ్యోతి,ఆశన్న తదితరులు పాల్గొని ఉద్యమానికి సంఘీభావం తెలిపారు. ఉద్యోగుల భవిష్యత్తుకు భరోసానిచ్చే పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించే వరకు ప్రభుత్వాలపై పోరాటం ఆపేది లేదని నాయకులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.ఉద్యోగుల హక్కుల సాధన కోసం అందరూ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

# దౌలపూర్ రెవిన్యూ పరిధి లో ఇంటి గ్రేటేడ్ స్కూల్ పేరుతో దళిత, పేదల భూములు తీసుకొని నష్టపరిహారం ఇవ్వకుంటే నిర్మాణం పనులను అడ్డుకుంటాం

**కేవీపీస్,ప్రజాసంఘాల డిమాండ్**



**యాలాల్ సెప్టెంబర్ 1 ప్రజాజ్యోతి** దళితుల,పేదల భూ సమస్య పరిష్కరించకుండా,ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం పేరుతో తీసుకున్న భూములకు నష్టప రిహారం ఇవ్వకుంటే నిర్మాణం పనులు అడ్డుకుంటామని ఈ రోజు ఒక పత్రిక ప్రకటన విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా కేవీపీస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఉప్పలి మల్కయ్య మాట్లాడుతూ యాలాల మండలం దౌలపూర్ రెవెన్యూ గ్రామ పరిధిలో ని సర్వేనెంబర్ 73 లో చెన్నారం,దౌలాపూర్ గ్రామాల దళిత,వడ్డె కులస్తుల పేద రైతులకు 25 ఎకరాల భూమిని అప్పటి ప్రభుత్వం 1980 సంవత్సరంలో సాగుచేసుకోవడానికి 11మంది కుటుంబాలకు 2 ఎకరాల చొప్పున 25 ఎకరాలు భూపంపిణి చేయడం జరిగింది.ఇట్టి భూమిలో గతం నుండి ఇప్పటి వరకు కబ్జా లో ఉండి సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు.ముఖ్యమంత్రి గారి జిల్లాలో అభివృద్ధిపైతో పేద,దళిత రైతుల భూములను తీసుకొని రైతులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా,ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం పేరుతో రైతుల పొలాల నుండి పూర్తిగా ఎర్రమట్టిని తరలించి,దళిత పేదల భూమిని సాగు చేసుకోవడానికి వీలు లేకుండా చేసి ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం పనులు చేస్తున్నారు.ఈ యొక్క భూమికి ఎలాంటి నష్ట పరిహారం ఇవ్వకుండా పేద ప్రజల్ని మోసం చేస్తున్నారు.పాలకుల సహకారం తో రెవెన్యూ అధికారులు దౌర్జన్యం చేస్తూ కాంట్రాక్టర్లకు కొమ్ము కాస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లాలో పేదల భూములకు ఎలాంటి నష్టపరిహారం చెల్లించకుండా భూములు తీసుకోవడమే “ప్రజా పాలనా “? నా అని అన్నారు.2013 భూసేకరణ చట్టం ప్రకారంగా పేదల భూములు తీసుకున్నప్పుడు ప్రస్తుతం ధరలు అనుగుణంగా మూడింతాలు నష్టపరిహారం ఇవ్వలని అన్నారు.భూసేకరణ చట్టానికి విరుద్ధంగా రెవెన్యూ అధికారులు వ్యవహరించడం సరైంది కాదన్నారు.స్థానిక మీూా వెంటనే జోక్యం చేసుకొని ప్రభుత్వాన్ని ఒప్పించి దళిత,పేదల భూములకు నష్ట పరిహారం ఇప్పించాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

# శ్రీ నకులేశ్వరి దేవి సిద్ధిపీఠం కోటి దీపోత్సవ పోస్టర్ ఆవిష్కరణ



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 1(ప్రజా జ్యోతి )** గాజులరామారం శ్రీ శ్రీ శ్రీ నకులేశ్వరి దేవి సిద్ధిపీఠం ఆధ్వర్యంలో ప్రతీ సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది 2026 కార్తీక మాసంలో నిర్వహించనున్న పవిత్ర కోటి దీపోత్సవ కార్యక్రమం పోస్టర్‌ను ఘనంగా ఆవిష్కరించారు.శ్రీ నకులేశ్వరి దేవి సిద్ధిపీఠం ఫౌండర్ అండ్ చైర్మన్ తిరునగరి నరేంద్ర ఆచార్యులు నందు స్వామి, ప్రెసిడెంట్ కజ్జపు అఖిలేశ్వర శాస్త్రి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఏ. మోహనాచార్యులు, ట్రెజరర్ జీవనిగే రవితేజ శర్మ, ఎగ్జిక్యూటివ్ మెంబర్ శివశ్రీ వీరేందర్ స్వామి, జాయింట్ సెక్రటరీ చాతం లలిత్ రాజ్ తో పాటు శ్రీ నకులేశ్వరి దేవి సిద్ధిపీఠం నక్షత్ర వనాలయం ట్రస్ట్ సభ్యుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది.గాజులరామారంలోని శ్రీ చిత్తారమ్మ తల్లి దేవాలయంలో గ్రామపెద్దలు, ముఖ్య అతిథుల సమక్షంలో కోటి దీపోత్సవ కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, కార్తీక మాసం సందర్భంగా నిర్వహించే కోటి దీపోత్సవం ఆధ్యాత్మికంగా ఎంతో విశిష్టమైన కార్యక్రమమని తెలిపారు.– కార్యక్రమ తేదీలు: 12-11-2026 నుంచి 20-11-2026 వరకు లోకకళ్యాణం, ప్రజల సుఖశాంతులు, ఆయురారోగ్యాలు కలగాలనే సంకల్పంతో ఈ పవిత్ర కార్యక్రమాన్ని ప్రతీ సంవత్సరం భక్తుల సహాయ సహకారాలతో ఘనంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ పవిత్ర కోటి దీపోత్సవ వేడుకలకు భక్తులు, గ్రామ ప్రజలు, ఆధ్యాత్మిక అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారి కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు సాదరంగా ఆహ్వానించారు.

# శంకర్ పల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తాం..

**మున్సిపల్ చైర్ పర్సన్ సాత ప్రవీణ్ కుమార్..**

**శంకర్ పల్లి: సెప్టెంబర్ 01( ప్రజా జ్యోతి )** శంకర్ పల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని మున్సిపల్ చైర్ పర్సన్ సాతా ప్రవీణ్ కుమార్ అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో సాధారణ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డులలో చేపట్టవలసిన అభివృద్ధి పనుల గురించి చర్చించి తీర్మానించారు. పట్టణ పరిధిలోని రోడ్లలో గుంతలు పూడుచుటకు, మురికి కాలువల నిర్మాణాలు, మరమ్మతులు, త్రాగునీటి పైప్ లైన్ల ఏర్పాటు మరియు మరమ్మత్తు వంటి తదితర అంశాలపై చర్చించి తీర్మానించారు. ఈ సమావేశంలో మునిసిపల్ వైస్ చైర్మన్ జూలకంటి శ్వేత పాండురంగారెడ్డి, కమిషనర్ యోగేష్, కౌన్సిలర్లు, కో- ఆప్షన్ సభ్యులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలి

**రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ ఆలయ బోనాలు, కల్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**అమ్మవారికి ప్రత్యేకపూజలు చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 01 (ప్రజా జ్యోతి)** ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పరిధిలోని రావిరాల గ్రామంలో కొలువై ఉన్న శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ దేవాస్థానంలో 43వ వార్షిక బోనాలు, కల్యాణ మహోత్సవాలు మంగళవారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ ఆధ్యాత్మిక వేడుకలకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే గారికి ఆలయ ఫౌండర్, ట్రస్ట్ చైర్మన్ శ్రీ రెడ్డిగళ్ల రత్నం, దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు, కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సూర్యగిరి ఎల్లమ్మ తల్లి కరుణాకటాక్షాలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, దేవాదాయ శాఖ అధికారులు, గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రేవంతన్నా కా సహారా.. వితంతు మహిళలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం!

**వితంతు మహిళలకు 50 వేల ఆర్థిక సహాయం చెక్కుల పంపిణీ**



**ఉప్పల్,సెప్టెంబర్1,ప్రజాజ్యోతి:** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన “రేవంతన్నా కా సహారా” కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ రఫీక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి సహకారంతో రామంతపూర్ డివిజన్‌కు చెందిన ముస్లిం మైనార్టీ వితంతు మహిళలకు ఒక్కొక్కరికి 50,000 విలువైన ఆర్థిక సహాయం చెక్కులను మహమ్మద్ రఫీక్ అందజేశారు.అవసరంలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడం.ఆర్థికంగా వెనుక బడిన మహిళలకు భరోసా కల్పించడం..ప్రతి కుటుంబం సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం,మాటల్లో కాదు.. చేతల్లో సంక్షేమం చూపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కి,ఐటీ మంత్రి శ్రీధర్ బాబు కు ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన మహమ్మద్ రఫీక్ ఈ కార్యక్రమంలోమహమ్మద్ రఫీక్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మైనార్టీ కాంగ్రెస్ నాయకులు సర్ఫ్ రాజ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గంగాపుత్ర భాస్కర్ కేబుల్ అశోక్, యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఎం డి షకిల్ తదితరులు పాల్గొన్నారు

# ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు గ్రామాల్లో ప్రత్యేక చర్యలు

**జలసిరి కింద సోక్‌పిట్లు, ఫార్మ్‌పాండ్లు -- పరిగి అభివృద్ధికి వేల కోట్ల పనులు : ఎమ్మెల్యే డా. టి. రామ్మోహన్ రెడ్డి**







**పరిగి, సెప్టెంబర్ 01 (ప్రజాజ్యోతి):** ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలు ఉన్న నేపథ్యంలో గ్రామాల్లో నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపునకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే డా. టి. రామ్మోహన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పరిగి మండల కేంద్రంలోని రైతు వేదికలో ఆయన ఆధ్వర్యంలో నిర్వహించిన జనరల్ బాడీ సమావేశంలో మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర సమగ్ర అభివృద్ధి, అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తూ సంక్షేమ పథకాలను ప్రతి అర్హుడికి చేరవేస్తున్నామని అన్నారు.

**...ఎల్‌నినో ప్రభావాన్ని ప్రత్యేక చర్యలు**

ఎల్‌నినో ప్రభావాన్ని తగ్గించేందుకు జలసిరి కార్యక్రమాన్ని గ్రామాల్లో విస్తృతంగా అమలు చేయాలని సూచించారు. ఈ పథకం కింద ప్రతి ఇంటికి రూ.6,500 వ్యయంతో సోక్‌పిట్, ప్రతి పొలానికి రూ.15,000తో ఫార్మ్‌పాండ్ ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన ప్రాంతాల్లో ఊటకుంటలను నిర్మించనున్నట్లు తెలిపారు. వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించడం ద్వారా భవిష్యత్‌లో తాగునీటి, సాగునీటి సమస్యలను నివారించవచ్చని అన్నారు.

**...కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ కుటుంబ బీమా, కళ్యాణమస్తు, షాదీ ముబారక్, ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు ప్రజలకు మేలు చేస్తున్నాయని అన్నారు. రైతుల కోసం రైతు భరోసా, రైతు రుణమాఫీ, రైతు బీమా, పంటల బోనస్, ధాన్యం కొనుగోలు కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. వరి పంటకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందిస్తున్నట్లు గుర్తు చేశారు.అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. పరిగి నియోజకవర్గంలో ఇప్పటికే 3,500 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టగా, మరో 2,500 ఇళ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. అలాగే వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు అలాగే ఇతర అర్హులైన వర్గాలకు కొత్త పెన్షన్లు మంజూరు చేస్తున్నామని తెలిపారు.

**...స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ**

పరిగి మండలంలోని 45 రేషన్ షాపుల పరిధిలో మొత్తం 18,482 స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. గడిసింగాపూర్, చిగురాలపల్లి, రాపోలు, సయ్యద్‌పల్లి, రంగాపూర్ రైతు వేదికల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి అర్హులైన కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డులు అందజేసినట్లు తెలిపారు.

పరిగి నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొంటూ పలు కీలక ప్రాజెక్టుల వివరాలను వెల్లడించారు.

**...కొండగ్--పరిగి--లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు**

కొండగ్--పరిగి--లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు భూసేకరణ కోసం రూ.587 కోట్లు మంజూరు కాగా, సుమారు 1,512 ఎకరాల భూసేకరణ ప్రక్రియ కొనసాగుతోందన్నారు. పరిగి మున్సిపాలిటీలో రోడ్లు, డ్రైనేజీలు, ఇతర మౌలిక వసతుల అభివృద్ధికి రూ.20 కోట్లు కేటాయించినట్లు తెలిపారు.

పరిగి ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి రూ.27 కోట్లు మంజూరు చేసి ఆధునిక వైద్య సదుపాయాల కల్పనకు చర్యలు చేపట్టామని చెప్పారు. అలాగే పరిగిలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి రూ.200 కోట్లు కేటాయించి విద్యార్థులకు నాణ్యమైన విద్యా వాతావరణం కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

పరిగి--షాద్‌నగర్, పరిగి--వికారాబాద్ ప్రధాన రహదారుల అభివృద్ధితో పాటు బీటీ, సీసీ రోడ్ల నిర్మాణం అలాగే మరమ్మతులకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో సుమారు రూ.185 కోట్ల విలువైన ఆర్ అండ్ బీ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి పనులను వేగవంతం చేస్తున్నామని వెల్లడించారు. తాగునీరు, సాగునీరు తోపాటు నీటి వనరుల అభివృద్ధికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే అన్నారు. లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు ద్వారా నియోజకవర్గంలోని నీటి అవసరాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రైతులకు రుణమాఫీ ద్వారా పరిగి నియోజకవర్గంలో సుమారు రూ.300 కోట్ల ప్రయోజనం చేకూరిందని తెలిపారు. అర్హులైన ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ఆర్థిక సాయం అందిస్తున్నామని, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం కింద రూ.5 లక్షల బీమా రక్షణ కల్పిస్తున్నామని అన్నారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సదుపాయాలు, రైతు వేదికల నిర్మాణం వంటి గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పరిగిలో తన నాయకత్వంలో అభివృద్ధి--సంక్షేమ కార్యక్రమాలు వేగంగా అమలవుతున్నాయని, మాటల్లో కాదు పనుల్లో చూపిస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. ప్రతి ప్రభుత్వ పథకం అర్హులైన ప్రజలకు చేరేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, జెడ్పీ సీఈఓ సుధీర్, మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పార్థసారథి పంతులు, మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత వెంకటేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయూబ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ రాజపుల్ల రెడ్డి, ఎంపీడీవో హరిప్రియ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.




# సుమధుర గ్రూప్ చెన్నైలోకి ప్రవేశం




**హైదరాబాద్:** దక్షిణ భారతదేశంలోని ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థల్లో ఒకటైన సుమధుర గ్రూప్, చెన్నైలోకి తన కార్యకలాపాలను విస్తరిస్తున్నట్లు ప్రకటించింది. ఉత్తర చెన్నైలోని రెడ్ హిల్స్ ప్రాంతంలో, చెన్నై పెరిఫెరల్ రింగ్ రోడ్ (సిపిఆర్ఆర్) వెంట గ్రేడ్-ఏ బిల్ట్-టు-సూట్ ఇండస్ట్రియల్ & లాజిస్టిక్స్ పార్క్‌ను అభివృద్ధి చేయనుంది. ?400 కోట్ల పెట్టుబడితో చేపడుతున్న ఈ ప్రాజెక్ట్ ద్వారా దక్షిణ భారతదేశంలోని అతిపెద్ద లాజిస్టిక్స్ హబ్‌లలో ఒకటైన చెన్నైలో సంస్థ తన వ్యూహాత్మక విస్తరణను చేపడుతోంది. ఈ విస్తరణపై సుమధుర గ్రూప్ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ మధుసూదన్ జి మాట్లాడుతూ: "చెన్నైలోని బలమైన తయారీ రంగం, పోర్ట్ కనెక్టివిటీతో పాటు రెడ్ హిల్స్, శ్రీపెరంబదూర్, ఒరగడం వంటి అభివృద్ధి చెందుతున్న పారిశ్రామిక, లాజిస్టిక్స్ హబ్‌లు మా వేర్‌హౌసింగ్ విభాగానికి చెన్నైని సహజమైన రెండో మార్కెట్‌గా మార్చాయి. భారతదేశంలో వేగంగా మారుతున్న తయారీ రంగానికి అవసరమైన గ్రేడ్-ఏ ఇండస్ట్రియల్ మరియు లాజిస్టిక్స్ మౌలిక వసతులను నిర్మించాలనే మా నిబద్ధతకు ఈ విస్తరణ ప్రతిబింబం" అని అన్నారు.

# బీజేపీ కార్యాలయంపై దాడి చేస్తే చూస్తూ ఊరుకోం

**బీజేవైఎం కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్ పద్మ అనిల్ ముదిరాజ్**



**తలకొండపల్లి,సెప్టెంబర్ 01 (ప్రజాజ్యోతి):** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ దుండగులు చేసిన దాడి అప్రజాస్వామికమని,గుడి లాంటి బీజేపీ కార్యాలయ గేటుపై నలుపు రంగు పూయడం కాంగ్రెస్ ఎమర్జెన్సీ మనస్తత్వానికి నిదర్శనమని బీజేవైఎం కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్ పద్మ అనిల్ ముదిరాజ్ తీవ్రంగా ఖండించారు.మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..బీజేపీని ఎదుర్కోలేకే పిరికిపందల్లా ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని,బీజేపీ కార్యకర్తలు ఎదురు దాడికి దిగితే రాష్ట్రంలో కాంగ్రెస్ కార్యాలయాలు నలుపు రంగులో మునిగి తేలుతాయని హెచ్చరించారు.నిత్యం ప్రజాస్వామ్యం, హక్కులు, రాజ్యాంగం అంటూ నీతులు చెప్పే రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్రంలో అధికారాన్ని అడ్డుపెట్టుకొని కాంగ్రెస్ దుండగులు చేస్తున్న దాడిని ఖండించే నైతిక బాధ్యత ఉందని ఆయన మండిపడ్డారు.భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు ఎదురు దాడికి దిగితే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ కార్యాలయాలు నలుపు రంగుతో మునిగి తేలుతాయనే విషయాన్ని కాంగ్రెస్ పార్టీ దుండగులు గుర్తుపెట్టుకుంటే మంచిదని పేర్కొన్నారు.బీజేపీ కార్యాలయం గేట్లపై పూసిన నల్ల రంగు కాంగ్రెస్ పార్టీ ఎమర్జెన్సీ మనస్తత్వానికి నిదర్శనమని,ప్రజలు ఇచ్చిన అధికారాన్ని కాంగ్రెస్ నాయకులు ఎలక్షన్ లో ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి వినియోగించుకోలేక రోడ్లపై రెచ్చిపోతూ అధికారాన్ని దుర్వినియోగం చేస్తే బీజేపీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు.

# ఎస్‌ఐఆర్ హెల్ప్‌డెస్క్‌ల వద్ద ఓటర్ల రద్దీ

**వృద్ధురాలి వద్దకే వెళ్లి పత్రాలు స్వీకరించిన మున్సిపల్ కమిషనర్ మల్లేష్ -- మ్యాపింగ్ పరిష్కారానికి ప్రత్యేక చర్యలు**



**పరిగి, సెప్టెంబర్ 01 (ప్రజాజ్యోతి):** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా రెండో దశ ఓటరు జాబితా సవరణ ప్రక్రియ పరిగి మున్సిపల్ పరిధిలో వేగంగా కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో 13వ వార్డు పరిధిలోని పోలింగ్ స్టేషన్లు 214, 215ల వద్ద ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్‌లకు ఓటర్లు భారీ సంఖ్యలో తరలివచ్చారు. మ్యాపింగ్ సమస్యలు, లాజికల్ ఎర్రర్లు, కుటుంబ వారసుల నమోదు తదితర అంశాలకు సంబంధించిన ధ్రువపత్రాలను బీఎల్‌వోలు స్వీకరిస్తూ ఓటర్లకు అవసరమైన మార్గదర్శకాలు అందించారు. మున్సిపల్ కమిషనర్ కె. మల్లేష్, వార్డు కౌన్సిలర్లు మీర్ సమీనా తాహేర్ అలీ, కె. నరేష్ యాదవ్‌లతో కలిసి హెల్ప్‌డెస్క్‌లను సందర్శించి అక్కడ జరుగుతున్న ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా మ్యాపింగ్ నోటీసు అందుకున్న ఓ వృద్ధురాలు అవసరమైన పత్రాలతో అక్కడికి వచ్చినప్పటికీ వాహనం నుంచి దిగలేని పరిస్థితిలో ఉండటాన్ని గమనించిన కమిషనర్ మల్లేష్, కౌన్సిలర్ స్వయంగా ఆమె వద్దకు వెళ్లి పత్రాలను స్వీకరించారు. అధికారుల ఈ మానవతా దృక్పథాన్ని చూసిన స్థానికులు అభినందనలు తెలిపారు.

అలాగే హెల్ప్‌డెస్క్‌ల వద్దకు వచ్చిన పలువురు ఓటర్ల మ్యాపింగ్ సమస్యలను కమిషనర్ స్వయంగా పరిశీలించి అక్కడికక్కడే పరిష్కరించారు. మ్యాపింగ్ కాని ఓటర్ల వివరాలను నమోదు చేయడంతో పాటు అవసరమైన సవరణలు చేపట్టారు. దీంతో ప్రజలు మున్సిపల్ కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండానే తమ సమస్యలు పరిష్కారమవడంతో హర్షం వ్యక్తం చేశారు. ఉదయం నుంచే హెల్ప్‌డెస్క్‌ల వద్ద ఓటర్ల రద్దీ కనిపించింది. మ్యాపింగ్, లాజికల్ ఎర్రర్ల సవరణ, కుటుంబ సభ్యుల అనుసంధానం వంటి అంశాలకు సంబంధించిన పత్రాలను ఓటర్లు సమర్పించారు. సిబ్బంది ఓటర్ల సందేహాలను నివృత్తి చేస్తూ పత్రాల సమర్పణ ప్రక్రియను సులభతరం చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎలాంటి అర్హులైన ఓటరు పేరు జాబితా నుంచి తొలగిపోకుండా, ప్రతి ఒక్కరి వివరాలు సక్రమంగా నమోదు కావాలనే ఉద్దేశంతో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎల్‌ఓలు నుస్రత్ ఫాతిమా, నర్సమ్మ తోపాటు కాలనీవాసులు యూసుఫ్షిన్ అంజాద్, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

# అనాథకు ఆపన్నహస్తం..అభినందనల వెల్లువ

**అనాథ యువతి పెళ్లికి కాంగ్రెస్ నేతలు రూ.25,348 విరాళం అందజేత**



**తలకొండపల్లి,సెప్టెంబర్ 01 (ప్రజా జ్యోతి):** అమ్మానాన్నలు లేని ఆడబిడ్డ పెళ్లికి తలకొండపల్లి కాంగ్రెస్ నాయకులు మానవత్వం చాటుకున్నారు.చుక్కాపూర్ గ్రామానికి చెందిన లక్ష్మమ్మ పూజా (ముదిరాజ్) అనే యువతి 12 ఏళ్ల క్రితమే తల్లిదండ్రులను కోల్పోయి అనాథగా మిగిలింది.బంధువుల అండతో పెరిగిన పూజాకు ఈ నెల 4న తలకొండపల్లిలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో వివాహం జరగనుంది.ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పూజ కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు మానవత్వంతో ముందుకు వచ్చారు.మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాసు శ్రీనివాస్ రెడ్డి రూ.10,116,మాజీ అధ్యక్షుడు దోమూరు ప్రభాకర్ రెడ్డి రూ.10,116,ఆమనగల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ ముదిరాజ్ రూ.5,116 చొప్పున మొత్తం రూ.25,348ను విరాళంగా అందజేశారు.అనాథ యువతి పెళ్లికి తమ వంతు సాయం అందించిన కాంగ్రెస్ నాయకులు నిజమైన సేవా గుణాన్ని చాటుకున్నారని గ్రామ పెద్దలు మాకం అంజయ్య,శ్రీనివాసులు,కాడిగే చంద్రకుమార్ లు కొనియాడారు.సహాయం అందుకున్న పూజా కుటుంబ సభ్యులు సహాయం అందించిన నేతలకు కృతజ్ఞతలు తెలిపారు.

# పాత బిల్లులపై మాజీ సర్పంచ్ పట్టుబాటు..

**ఎంపీడీవో కార్యాలయంలో ఉద్రిక్తత**

**పోలీసులకు సమాచారం ఇచ్చిన ఎంపీడీవో**

**పరిస్థితుల నేపథ్యంలో కార్యాలయం నుంచి కారులో వెళ్లిపోయిన ఎంపీడీవో సంపత్ కుమార్**




**బషీరాబాద్, సెప్టెంబర్ 1, ప్రజా జ్యోతి:** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం పాత బిల్లుల చెల్లింపు అంశంపై మాజీ సర్పంచ్, ఎంపీడీవో మధ్య వాగ్వాదం జరిగినట్లు సమాచారం.మండలంలోని నందినాయక్ తండాకు చెందిన మాజీ సర్పంచ్ శంకర్ తన హయాంలో గ్రామపంచాయతీలో అభివృద్ధి పనులు చేపట్టామని, వాటికి సంబంధించిన రికార్డులు ఉన్నాయని పేర్కొంటూ ఎంపీడీవోను కలిసినట్లు తెలిసింది. గతంలో చేపట్టిన పనులకు సంబంధించిన బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, ప్రస్తుతం గ్రామపంచాయతీకి వచ్చిన నిధుల నుంచి ఆ బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరినట్లు సమాచారం.ఈ విషయమై మాజీ సర్పంచ్ శంకర్, ఎంపీడీవో మధ్య వాగ్వాదం జరిగినట్లు తెలిసింది. పరిస్థితి కొనసాగడంతో ఎంపీడీవో పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఎంపీడీవో కార్యాలయానికి చేరుకుని మాజీ సర్పంచ్‌తో మాట్లాడి పరిస్థితిని సర్దుబాటు చేసేందుకు ప్రయత్నించినట్లు సమాచారం.అయితే పరిస్థితి సద్దుమణగకపోవడంతో 'ఇలాంటి పరిస్థితుల్లో ఇక్కడ విధులు నిర్వహించడం కష్టం' అని ఎంపీడీవో పేర్కొన్నట్లు తెలిసింది. అనంతరం ఆయన కార్యాలయం నుంచి పోలీసుల రక్షణతో బయటకు వచ్చి కారులో వెళ్లిపోవడం జరిగింది.ఇదే పాత బిల్లుల అంశంపై గతంలోనూ మాజీ సర్పంచ్, అధికారుల మధ్య వివాదం చోటుచేసుకుని పోలీస్‌స్టేషన్ వరకు వెళ్లినట్లు స్థానికులు తెలిపారు. మంగళవారం మరోసారి అదే అంశంపై ఎంపీడీవో కార్యాలయంలో వాగ్వాదం జరగడంతో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.కాగా, పాత బిల్లుల చెల్లింపుపై సంబంధిత అధికారుల అధికారిక వివరణ వెలువడాల్సి ఉంది



# రానున్న వినాయక చవితి వేడుకలను ప్రశాంతంగా నిర్వహిద్దాం

**ప్రజలకు ఇబ్బంది కలగకుండా ప్రణాళిక చేయాలి**

**తాండూరు పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ పరమేష్**




**తాండూరు సెప్టెంబర్ 1 ప్రజా జ్యోతి :-** ఈనెల 14న నిర్వహించనున్న వినాయక చవితి వేడుకలను పురస్కరించుకొని తాండూరు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో గల హిందూ ఉత్సవాల కమిటీ నిర్వాహకులు శాంతి భద్రతల పరిరక్షణ కోసం అందరూ సహకరించాలని తాండూరు పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ పరమేష్ ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 14న ఏర్పాటు చేయనున్న గణేష్ మంటపాల వద్ద నుంచి స్వామి వారి ప్రతిమలను తరలించే క్రమంలో నిర్వాహకులు తీసుకోవలసిన జాగ్రత్తల పట్ల అవగాహన కలిగి ఉండవలసిన అవసరం ఉందన్నారు.అదేవిదంగా నిమజ్జనం రోజున గణేష్ ప్రతిమలను తరలించే క్రమంలో పోలీసులకు ముందుగానే తగు సమాచారం ఇవ్వాలని కోరారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఊరేగింపుల తదితర వాటికి అనుమతులు లేవన్నారు. ఏదైనా అవాంఛనీయమైన సంఘటనలు జరిగితే నిర్వాహకులదే పూర్తి బాధ్యత అని సూచించారు. పై విషయాన్ని గ్రహించి పోలీసులకు సహకరించాలన్నారు.

# మైనారిటీ విద్యార్థులకు ఉచిత గ్రూప్స్ కోచింగ్

టి జి ఎస్ పి ఎస్ సి గ్రూప్-1, 2, 3, 4 పరీక్షలకు ఫౌండేషన్ శిక్షణ

జిల్లా మైనారిటీ అధికారి ఎం.సుధీర్



**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 1(ప్రజా జ్యోతి):** తెలంగాణ మైనారిటీస్ స్టడీ సర్కిల్ అండ్ కెరీర్ కౌన్సిలింగ్ సెంటర్ ఆధ్వర్యంలో మైనారిటీ అభ్యర్థులకు టి జి పి ఎస్ సి గ్రూప్-1, 2, 3, 4 పరీక్షల కోసం ఉచిత బేసిక్ జనరల్ స్టడీస్ ఫౌండేషన్ కోచింగ్ అందించనున్నట్లు జిల్లా మైనారిటీస్ సంక్షేమ అధికారి ఎం. సుధీర్ తెలిపారు. తెలంగాణలోని మైనారిటీ కమ్యూనిటీలకు చెందిన ముస్లింలు, క్రైస్తవులు, సిక్కులు, జైనులు, పార్సీలు, బౌద్ధులు, దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న (బిపిఎల్ ) అర్హులైన అభ్యర్థులు ఈ శిక్షణకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. పరిమితంగా 100 సీట్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. సెప్టెంబర్ 1 నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమై, సెప్టెంబర్ 14 వరకు దరఖాస్తులు సమర్పించేందుకు అవకాశం ఉంటుంది. సెప్టెంబర్ 15 నుంచి తరగతులు ప్రారంభమవుతాయి. దరఖాస్తుదారులు డిజిటల్ స్కానింగ్ కోసం తమ అసలు విద్యా సర్టిఫికెట్లు, ఆధార్ కార్డును సమర్పించడంతో పాటు ఒక పాస్‌పోర్ట్ సైజు ఫొటో తీసుకురావాలని సూచించారు. ౹ఐతీవవ్షితీఎంఫఐఎవ్వశ్రీఖఅర్ష్ణుఖఏఫ్రఖఅశ్రీ.ఎశీఎ ఈమెయిల్ ద్వారా కూడా వివరాలు పొందవచ్చని తెలిపారు. అన్ని పని దినాల్లో ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సంప్రదించవచ్చని జిల్లా మైనారిటీస్ సంక్షేమ అధికారి ఎం. సుధీర్ పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్, కోచింగ్ వేదిక: తెలంగాణ మైనారిటీస్ స్టడీ సర్కిల్, ఇందిరా ప్రియదర్శిని డిగ్రీ కాలేజీ ప్రాంగణం, ఎంఎఎం క్యాంపస్, ఇంటర్మీడియట్ బోర్డు వెనుక, శ్రీ బాలాజీ ఎంక్లేవ్, నాంపల్లి, హైదరాబాద్--500001.

మరిన్ని వివరాల కోసం 040--23236112, 9059050062 నంబర్లలో సంప్రదించవచ్చు.

# ఎస్ ఐఆర్ నోటీసులపై పూర్తిస్థాయిలో పరిశీలించాలి

తాండూరు తహసీల్దార్ తారా సింగ్



**తాండూరు సెప్టెంబర్ 1 ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లా గౌతాపూర్, చెన్గేష్ పూర్ గ్రామాలలో ఎస్ ఐ ఆర్ సర్వేలో భాగంగా చేపట్టిన ఓటర్ల జాబితా సవరణలు పూర్తి వివరాలను నమోదు చేయని ఓటర్లకు జారీ చేసిన నోటీసులపై పూర్తిస్థాయి వివరాలను సేకరించి తగిన సమాచారాన్ని ఇవ్వాలని తాండూరు తాహసిల్దార్ తారా సింగ్ సంబంధిత బిఎల్ఓ లకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ల సవరణ జాబితాలో ఎన్నికల కమిషన్ ఇచ్చిన సమయంలోగా పూర్తి చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు సుజనా పంచాయతీ కార్యదర్శి పార్వతమ్మ, అంగన్వాడి టీచర్ పద్మావతి , వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# నేటి నుంచి బీఆర్ఎస్ పోరుబాట..

కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ఉద్యమాలకు సిద్ధం కావాలి

ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి





**పరిగి, సెప్టెంబర్ 01 (ప్రజాజ్యోతి):** రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలన వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ పార్టీ చేపట్టనున్న పోరుబాట కార్యక్రమాలకు పరిగి నియోజకవర్గం సిద్ధంగా ఉందని మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి తెలిపారు. మంగళవారం పరిగిలో నిర్వహించిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులకు దిశానిర్దేశం చేశారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు సెప్టెంబర్ 2 నుంచి నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, ఆరు గ్యారంటీలు, హామీల అమలులో జరిగిన వైఫల్యం పై నిరసిస్తూ వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా కొప్పుల మహేష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలు తీవ్ర నిరాశకు గురయ్యారని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. రైతులు, నిరుద్యోగులు, మహిళలు, యువత సహా అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పాలనతో విసిగిపోయారని అన్నారు. తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపించిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వాన్ని ప్రజలు మళ్లీ కోరుకుంటున్నారని ఆయన అన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామ గ్రామాన కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించి ఉద్యమ కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండాలి

ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై ముద్దం నర్సింహ యాదవ్ ప్రత్యేక పరిశీలన



**బోయిన్ పల్లి, సెప్టెంబరు 01.( ప్రజా జ్యోతి):** ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో భాగంగా ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ ఓటరు జాబితాను క్షుణ్ణంగా పరిశీలించారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు జాబితాలో ఉండేలా చూడాలని, ఎలాంటి పొరపాట్లు, అనర్హమైన నమోదులు లేదా అర్హులైన ఓటర్ల పేర్ల తొలగింపులు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని పేర్కొన్న ఆయన.. అర్హత కలిగిన ఒక్క ఓటరు పేరు కూడా జాబితా నుంచి మిస్ కాకుండా చూడటమే లక్ష్యమన్నారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా సాగాలని స్పష్టం చేశారు."అర్హుడైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు. ప్రతి ఓటుకు గౌరవం" అనే సంకల్పంతో ఓటరు జాబితాను పరిశీలించినట్లు ముద్దం నర్సింహ యాదవ్ తెలిపారు.

# బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

దాడులతో బీజేపీని ఆపలేరు.. ప్రజల మద్దతుతో మరింత బలపడతాం

బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు చౌడాపూర్ బందయ్య



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 01 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రంలోని బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు చౌడపూర్ బందయ్య మాట్లాడుతూ.భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంపై జరిగిన దాడితో పాటు నల్గొండ జిల్లా బీజేపీ అధ్యక్షుడిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు చౌడపూర్ బందయ్య అన్నారు.రాజకీయంగా విభేదాలు ఉంటే వాటిని ప్రజాస్వామ్య పద్ధతుల్లో వ్యక్తం చేయాలి తప్ప,నాయకులపై భౌతిక దాడులకు పాల్పడటం ఏమాత్రం సమర్థనీయం కాదన్నారు.ప్రతిపక్ష నాయకుల గొంతును అణచివేయాలనే ఉద్దేశంతో దాడులకు పాల్పడటం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు.అధికార అహంకారంతో ప్రతిపక్షాల గొంతు నొక్కాలని చూస్తే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని బందయ్య హెచ్చరించారు.దాడులు,బెదిరింపులతో బీజేపీని భయపెట్టలేరని,బీజేపీ కార్యకర్తల పోరాట స్ఫూర్తిని అడ్డుకోలేరని స్పష్టం చేశారు.ప్రజా సమస్యలపై బీజేపీ పోరాటం నిరంతరం కొనసాగుతుందని,ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పార్టీ శ్రేణులు ఐక్యంగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.దాడులతో బీజేపీని ఆపలేరని,ప్రజల మద్దతుతో పార్టీ మరింత బలపడుతుందని చౌడపూర్ బందయ్య ధీమా వ్యక్తం చేశారు.

# ప్రభుత్వం మొండి వ్యాఖరిని విడి ఉపాధ్యాయుల సమస్యలను నెరవేర్చాలి

పీఆర్టీయూటీఎస్ మండలం అధ్యక్షుడు మాణిక్యం



**ధారూర్, సెప్టెంబర్ 01(ప్రజా జ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం మొండి వ్యాఖరిని విడి ఉపాధ్యాయుల సమస్యలను తక్షణమే నెరవేర్చాలని మండల పీఆర్టీయూటీఎస్ అధ్యక్షుడు కే. మాణిక్యం అన్నారు. మంగళవారం పీఆర్టీయూటీఎస్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ లో జరిగిన మహా ధర్నాకు ధారూర్ మండలం నుంచి 80 వరకు ప్రత్యేక బస్సు వివిధ వాహనాల ద్వారా బయలుదేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సి.పి.ఎస్ విధానం రద్దు చేసి, పి.ఆర్.సి విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. 2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానము రద్దు వంటి సమస్య ల పై ధర్నా చేయడం జరిగిందన్నారు. ఇప్పటికే మూడు సంవత్సరాల నుండి రావాల్సిన అనేక సమస్య లు తీర్చకుండా ప్రభుత్వం మొండి వ్యాఖరి ప్రదర్శిస్తుందనీ, తక్షణమే ఉపాధ్యాయుల డిమాండ్స్ ను నెరవేర్చాలన్నారు. లేని యెడల ఇంకా ధర్నాలు, ఉద్యమలు ఉదృతం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షులు +. మల్లికార్జున్, ప్రధాన కార్యదర్శి ం. సుదర్శన్, రాష్ట్ర నాయకులు, రమేష్, వేంకటగిరి, నర్సిములు, శ్రీనివాస్, నర్సింహా రాజ్, ప్రభాకర్ రెడ్డి, గోపాల్, కవిత రాణీ, సునీత, సరిత, అరుణ, దివ్య కుమారి, అనురాధ, అన్నపూర్ణ, అనిత, బిందు శిల్పా, ఇందిరా, సమీనా శాంతమ్మ, అరవింద్, ఆనందం, ఎల్లప్ప, ఇష్టేకార్, ప్రదీఫ్, ప్రశాంత్, సుధాకర్, రాజేందర్, వెంకటేష్, శివరామకృష్ణ, యాదయ్య, లక్ష్మయ్య, ప్రభాకర్ రెడ్డి, బిచ్చయ్య, కుమార్, శేఖర్, కిష్టయ్య,రఘు, తదితరులు పాల్గొన్నారు.

# 39 గ్రామపంచాయతీల అభివృద్ధి ప్రణాళిక దృష్టి

గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక పనులపై సమీక్ష

17గ్రామపంచాయతీల అభివృద్ధి ప్రణాళికలు కంప్యూటర్‌లో నమోదు

మిగతా పంచాయతీల నమోదు రేపటిలోగా పూర్తి

ఇన్‌చార్జి డీఎల్‌పీఓ రతన్‌సింగ్



**బషీరాబాద్, సెప్టెంబర్ 1, ప్రజా జ్యోతి:** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలంలోని గ్రామపంచాయతీల అభివృద్ధి ప్రణాళిక పనులపై మంగళవారం బషీరాబాద్ ఎంపీడీవో కార్యాలయంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారుల ఆదేశాల మేరకు, ఇన్చార్జి డిఎల్పిఓ రతన్ సింగ్ గ్రామపంచాయతీల్లో 16 ఫైనాన్స్ వచ్చే సంవత్సరానికి చేపట్టాల్సిన అభివృద్ధి పనుల ప్రణాళికను కంప్యూటర్‌లో నమోదు చేసే ప్రక్రియను పరిశీలించారు.బషీరాబాద్ మండలంలో మొత్తం 39 గ్రామపంచాయతీలు ఉండగా, ఇప్పటివరకు 17 గ్రామపంచాయతీలకు సంబంధించిన అభివృద్ధి ప్రణాళికలను కంప్యూటర్‌లో నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. మిగతా గ్రామపంచాయతీల వివరాలను రేపటిలోగా నమోదు చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఇన్‌చార్జి డీఎల్‌పీఓ రతన్‌సింగ్ మాట్లాడుతూ, 16వ ఆర్థిక సంఘం నిధులు పొందేందుకు గ్రామపంచాయతీల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల వివరాలను తప్పనిసరిగా కంప్యూటర్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. ప్రతి గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

# ఇంటిగ్రేటెడ్ స్కూల్ స్థలాన్ని పరిశీలిస్తున్న తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



**యాలాల్ సెప్టెంబర్ 1 ప్రజా జ్యోతి** యాలాల మండల పరిధిలోని దౌలాపూర్ గ్రామ సమీపంలో నిర్మించ తలపెట్టిన ఇంటిగ్రేటెడ్ స్కూల్ స్థల పరిశీలన్నీ మంగళవారం తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సందర్శించి పరిశీలించారు. అక్కడ పనులు జరగకపోవడం పై సంబంధిత కాంట్రాక్టర్ ఉన్నత అధికారులపై అగ్రహారం వ్యక్తం చేశారు సంబంధిత కాంట్రాక్టర్ ఉన్నత అధికారులకు ఫోన్లో మాట్లాడి పనులు వెంటనే జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు పనులు వెంటనే చేపట్టకపోతే ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేయనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# బీజేపీ కార్యాలయంపై దాడి కాంగ్రెస్ అసహన రాజకీయాలకు నిదర్శనం

బిజెపి మండల మాజీ అధ్యక్షులు సతీష్ ముదిరాజ్



**దౌల్తాబాద్ సెప్టెంబర్, 01(ప్రజాజ్యోతి):** హైదరాబాద్ నాంపల్లిలోని బీజేపీ కార్యాలయంపై యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేయడాన్ని బీజేపీ మండల మాజీ అధ్యక్షులు సతీష్ ముదిరాజ్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా మంగళవారం రోజు మీడియా సమావేశం నిర్వహించి సతీష్ ముదిరాజ్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై బీజేపీ ప్రశ్నిస్తుంటే సమాధానం చెప్పాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం, దాడులు చేయించడం ద్వారా ప్రశ్నించే గొంతును అణిచివేయాలని చూస్తోంది.ఇది ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమైన ధోరణి.అని సతీష్ ముదిరాజ్ మండిపడ్డారు. అధికారంలో ఉన్న పార్టీకి చేతనైతే అభివృద్ధి పనులు, ప్రజా సంక్షేమం, మెరుగైన పాలనతో ప్రజల ముందుకు రావాలని.ప్రతిపక్ష పార్టీ కార్యాలయాలపై దాడులు చేయడం ద్వారా ప్రజల ప్రశ్నలకు సమాధానం దొరకదని అన్నారు. బీజేపీని భయపెట్టాలని చూస్తే అది మీ భ్రమ మాత్రమే. బీజేపీ కార్యకర్తలు ప్రజా సమస్యలపై ప్రశ్నించడం ఆపరు. ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటాం"అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన పాలనలోని వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి బీజేపీపై దాడులకు పాల్పడటం సరికాదని, ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షం ప్రశ్నించడం దాని హక్కు, ఆ ప్రశ్నలకు సమాధానం చెప్పడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. బీజేపీ కార్యాలయంపై దాడికి పాల్పడిన యూత్ కాంగ్రెస్ కార్యకర్తలపై వెంటనే కేసులు నమోదు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ సిటీ పోలీస్ అధికారులను డిమాండ్ చేశారు.

దాడులు, బెదిరింపులు, రాజకీయ కక్ష సాధింపులతో బీజేపీని అడ్డుకోలేరు. ప్రజల కోసం ప్రశ్నించే ప్రతి గొంతుకకు బీజేపీ అండగా ఉంటుంది.కాంగ్రెస్ ప్రభుత్వం పాలనపై దృష్టి పెట్టాలి... ప్రతిపక్షంపై దాడులపై కాదు" అని హెచ్చరించారు.

# తిమ్మాయిపల్లి సమీపంలో హాట్ మిక్స్ ప్లాంట్ ను ప్రారంభించిన తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



**యాలాల్ సెప్టెంబర్ 1 ప్రజా జ్యోతి** యాలాల మండల పరిధిలోని తిమ్మపల్లి గ్రామ సమీపంలో హాట్ మిక్స్ ప్లాంట్ (ష్ట్రశీ ఎఆఇ జూశ్రీఖత్) ఏర్పాటు చేయడం వల్ల ఈ ప్రాంత రోడ్లకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన తిమ్మపల్లి గ్రామ సమీపంలో హాట్ మిక్స్ ప్లాంట్ ను ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాండూర్ నియోజకవర్గం ఇక్కడ తయారయ్యే దాంబర్ ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు దీనివల్ల రోడ్ల పనులు త్వరగా పూర్తయ్యేందుకు అవకాశం ఉందని చెప్పారు ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రొప్రైటర్ శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ చైర్మన్ సురేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహిపాల్, సంగం కురుదు అనుమంతు, చెన్నారం అనిల్ కుమార్, వివిధ గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 4న ముఖ్యమంత్రి రాకతో జూనియర్ కళాశాల,గురుకుల పాఠశాల భవనాలను పరిశీలించిన అధికారులు



**దౌల్తాబాద్ సెప్టెంబర్, 01(ప్రజాజ్యోతి):** దౌల్తాబాద్ మండల పరిధిలోని గోక పసల వాదులో గ్రామం లోని నిర్మిస్తున్న ఎంజీబీఎస్ గురుకుల పాఠశాల భవన నిర్మాణాన్ని ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్ , ఐ ఎ ఎస్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి, అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్,కడా ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి తో కలిసి పరిశీలించారు. మార్చి నెలాఖరు నాటికి భవన నిర్మాణం పూర్తి చేసి వినియోగంలోకి వచ్చేలా పనులు పూర్తి చేయాలన్నారు. అనంతరం దౌల్తాబాద్ మండల కేంద్రంలో నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణాన్ని పరిశీలించారు. ఈనెల 4న రాష్ట్ర ముఖ్య మంత్రి ఎ.రేవంత్ రెడ్డి చేతుల మీదుగా భవనాన్ని ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను, కాంట్రాక్టర్ లకు ఆదేశించారు.ఈ కార్యక్రమం లో

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com

# కొత్త కమిటీలతో.. ఉద్యమం బలోపేతం

సెప్టెంబరు 9న వరంగల్‌లో ఎంఆర్‌పీఎస్ జాతీయ మహాసభ
షాబాద్‌లో సన్నాహక సమావేశం.. భారీగా తరలిరావాలని పిలుపు



**చేవెళ్ల సెప్టెంబరు 1 (ప్రజాజ్యోతి):** ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు సెప్టెంబరు 9న వరంగల్‌లో నిర్వహించనున్న నూతన మండల కమిటీల జాతీయ స్థాయి మహాసభను విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. మహాసభ ఏర్పాట్లలో భాగంగా మంగళవారం షాబాద్ మండల కేంద్రంలో మండల ఇన్‌చార్జి మల్కి ప్రవీణ్ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా చేవెళ్ల నియోజకవర్గ ఇన్‌చార్జి బ్యాతల శివశంకర్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు అనుకూల తీర్పు ఇచ్చిన నేపథ్యంలో సంస్థను గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇందులో భాగంగానే నూతన కమిటీల ఏర్పాటు ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. షాబాద్ మండల నూతన కమిటీ ఎన్నిక కోసం బుధవారం నిర్వహించనున్న సమావేశానికి మండలంలోని అన్ని గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని కోరారు. నూతన కమిటీని ఎన్నుకుని ఉద్యమాన్ని క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. సెప్టెంబరు 9న వరంగల్‌లో నిర్వహించనున్న జాతీయ స్థాయి మహాసభను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర సీనియర్ నాయకుడు విశ్వం మాదిగ, చేవెళ్ల మండల అధ్యక్షుడు కొండాపురం మల్లేష్ మాదిగ, మాజీ అధ్యక్షుడు ప్రవీణ్ మాదిగ, నాయకులు వెంకటేష్, కటికం కృష్ణ, పార్వతి వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ఈఆర్వో నారాయణ్ అమిత్ ఐఏఎస్ ఆధ్వర్యంలో సర్వపక్ష రాజకీయ పార్టీల సమావేశం





**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 01 (ప్రజాజ్యోతి):** ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియను పారదర్శకంగా,తప్పులు లేకుండా పూర్తి చేయడమే లక్ష్యంగా శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ మలేంపాటి, ఐఏఎస్ ఆధ్వర్యంలో జోనల్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో సర్వపక్ష రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఒక ముఖ్యమైన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లు వివిధ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈఆర్వో నారాయణ్ అమిత్ మలేంపాటి మాట్లాడుతూ...ఓటర్ల జాబితా పారదర్శకత, నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా,జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా చూసేందుకు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రాజకీయ పార్టీల సహకారం: ఓటర్ల నమోదు, మార్పులు చేర్పులు, చిరునామా మార్పిడి,మరణించిన/వలస వెళ్లిన ఓటర్ల గుర్తింపు ప్రక్రియలో బూత్ స్థాయి ఏజెంట్ల ద్వారా రాజకీయ పార్టీలు పూర్తి స్థాయిలో సహకరించాలని కోరారు. ఫారాల పరిశీలన వేగవంతం క్షేత్రస్థాయిలో అందుతున్న ఎన్యూమరేషన్ ఫారాలు (ఫామ్ 6, 7, 8) డిజిటలైజేషన్,వెరిఫికేషన్ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. బీఎల్ఓలకు ఆదేశాలు బూత్ లెవెల్ అధికారులు ప్రతి ఇంటిని సమగ్రంగా పరిశీలించి నివేదికలు సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు లేవనెత్తిన పలు అనుమానాలను, ఫిర్యాదులను ఈఆర్వో పరిశీలించి,వాటిని తక్షణమే పరిష్కరించాలని సంబంధిత ఏఈఆర్ఓ లకు దిశానిర్దేశం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు కీలకమైనదని, ఓటర్ల జాబితా ప్రక్షాళనలో ప్రజలు, పార్టీల ప్రతినిధులు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు,సూపరింటెండెంట్లు, వివిధ రాజకీయ పార్టీల ముఖ్య నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి

చంద్రధన గ్రామ సర్పంచ్ సొల్లు రంగమ్మ



**తలకొండపల్లి,సెప్టెంబర్ 01 (ప్రజాజ్యోతి):** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చంద్రధన గ్రామ సర్పంచ్ సొల్లు రంగమ్మ అన్నారు. మంగళవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో వికసిత్ గ్రామ పంచాయతీ ప్లాన్ పై ప్రత్యేక గ్రామసభను సర్పంచ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రంగమ్మ,ఉప సర్పంచ్ రవీందర్ రెడ్డి,టెక్నికల్ అసిస్టెంట్ సువర్ణ మాట్లాడుతూ..ఫారం పాండ్స్,ఇంకుడు గుంతలు,పండ్ల తోటలు,కోళ్ల ఫామ్స్,పశువుల పాకలు,వ్యవసాయ పొలాలకు వెళ్లే రోడ్ల నిర్మాణం,చేపల పెంపకం,నీటి ఊట కుంటలు,పశువుల తొట్టి,కమ్యూనిటీ ప్రాజెక్టు కింద మిల్క్ సెంటర్లు,గోదాములు,మహిళా సంఘాల భవనాల నిర్మాణం చేపట్టుకోవచ్చని తెలిపారు. 5ఎకరాల లోపు భూమి ఉన్న రైతులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి,వార్డు సభ్యుడు అజయ్,గ్రామ మాజీ ఉపసర్పంచ్ సొల్లు సుధాకర్,గ్రామస్తులు శేఖర్,కృష్ణయ్య,శివకుమార్,చెన్నయ్య,మంగలి బిక్షపతి,శీను,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ఏ ఒక్కరి ఓటు హక్కు కోల్పోకుండా చర్యలు తీసుకోవాలి



**తలకొండపల్లి,సెప్టెంబర్ 01 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా నోటీసులు జారీ అయిన నేపథ్యంలో,వాటికి సంబంధించి అవసరమైన ఆధార పత్రాలను గ్రామ ఉప సర్పంచ్ నూకం కోటేశ్వర్ ముదిరాజ్,తహసీల్దార్ రమేష్,ఆర్ఐ శ్రవణ్ కుమార్‌లకు సమర్పించారు. ఈ సందర్భంగా కోటేశ్వర్ మాట్లాడుతూ..గ్రామంలో అర్హత కలిగిన ఏ ఒక్క ఓటరు కూడా ఓటు హక్కును కోల్పోకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో నోటీసులు అందుకున్న ఓటర్ల వివరాలను ఆధార పత్రాలతో క్షుణ్ణంగా పరిశీలించి,అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని, అర్హులైన ప్రతి పౌరుడి ఓటు హక్కును పరిరక్షించడం అధికారుల బాధ్యత అని పేర్కొన్నారు. పత్రాల పరిశీలనలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా ప్రక్రియ నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది, బీఎల్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్‌లపై స్టే ఎత్తివేత

హర్షం వ్యక్తం చేసిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**తలకొండపల్లి,సెప్టెంబర్ 01 (ప్రజాజ్యోతి):** కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకాల అమలుకు సంబంధించి సింగిల్ బెంచ్ విధించిన స్టేను ఎత్తివేస్తూ గౌరవ న్యాయస్థానం ఇచ్చిన తీర్పు పట్ల కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి మంగళవారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...పేద,మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలిచే కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకాలు ఎంతో కీలకమైనవని పేర్కొన్నారు. వివాహ సమయంలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే అర్హులైన కుటుంబాలకు ఈ పథకాల ద్వారా ప్రభుత్వం అందించే ఆర్థిక సాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. స్టే కారణంగా పెండింగ్‌లో ఉన్న అర్హులైన లబ్ధిదారుల దరఖాస్తులను వెంటనే పరిశీలించి,నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అర్హత ఉన్న ఒక్క లబ్ధిదారుడికి కూడా అన్యాయం జరగకుండా పారదర్శకంగా ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేద,బడుగు,బలహీన వర్గాల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని,సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.

# కొత్తపేట్ డివిజన్‌లో వజీర్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు



**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 01 (ప్రజాజ్యోతి)** భారతీయ జనతా పార్టీ అభివృద్ధి కోసం తొలి నుంచి అంకితభావంతో పనిచేస్తున్న సీనియర్ నాయకుడు వజీర్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు మంగళవారం కొత్తపేట్ డివిజన్ బీజేపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తపేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ వజీర్ కుమార్ గౌడ్‌ను శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పవన్ కుమార్ మాట్లాడుతూ.. పూటకో పార్టీ మారుతున్న ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో పార్టీ సిద్ధాంతాలను విశ్వసించి తొలి నుంచి బీజేపీకే అంకితమై పనిచేస్తున్న వజీర్ కుమార్ గౌడ్ వంటి సీనియర్ నాయకులు ఉండటం కొత్తపేట్ డివిజన్ బీజేపీ కార్యకర్తల అదృష్టమన్నారు. పార్టీ ప్రతిష్ఠను పెంచేందుకు ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని తెలిపారు. సీనియర్ నాయకుల అనుభవం, అంకితభావం, కార్యకర్తలకు అందించే మార్గదర్శకత్వం యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. వజీర్ కుమార్ గౌడ్ సంపూర్ణ ఆరోగ్యంతో, ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవిస్తూ భవిష్యత్తులోనూ పార్టీకి మరింత సేవ చేయాలని పవన్ కుమార్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు మంచి రాజేష్ కుమార్, కొత్తపేట డివిజన్ బిజెపి పార్టీ నాయకులు చంద్రశేఖర్, జంగారెడ్డి, జిల్లా నాయకులు సుందర్ నారాయణ, ఊరెల్లి రామకృష్ణ, చందు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొని వజీర్ కుమార్ గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# పంటల నమోదుకు రైతులంతా సహకరించాలి

మండల వ్యవసాయాధికారి రవినాథ్



**యాచారం, సెప్టెంబరు 01 (ప్రజాజ్యోతి):** వానాకాలం 2026 పంటలను సర్వే నెంబర్ల వారీగా నమోదు చేయడానికి రైతులంతా సహకరించాలని మండల వ్యవసాయ అధికారి రవినాథ్ చెప్పారు. పంటల వివరాల కోసం సర్వే నెంబర్ ప్రకారం సంబంధిత వాలంటీర్లు రెవెన్యూ గ్రామాల్లోని పొలాలను సందర్శించి పంట నమోదు చేస్తారని చెప్పారు. పంటల నమోదు చేయనున్న వాలంటీర్లకు రైతులంతా సహకరించాలని కోరారు. పూర్తి వివరాల కోసం మాల్, మేడిపల్లి, యాచారం, చౌదర్పల్లి క్లస్టర్ల పరిధిలోని గ్రామాల రైతులు
వ్యవసాయ విస్తరణాధికారులను సంప్రదించాలని చెప్పారు. వరి సన్న రకాలు వేసిన రైతులు వడ్లను కొనుగోలు చేసిన ఆదీకృత డీలర్ల వద్ద రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఇళ్లల్లో అందుబాటులో ఉండి సన్న రకాల వడ్లు వేసిన రైతులంతా ఈనెల 10 వరకు వ్యవసాయ విస్తరణాధికారుల వద్ద రైతుల వివరాలు నమోదు చేయించుకోవాలన్నారు. రైతులు అవకాశాన్ని చదివేగం చేసుకోవాలన్నారు.

# కోరింతకుంట తండాలో రైతులకు పట్టు సాగుపై శిక్షణ

లాభసాటి పంటగా పట్టు పరిశ్రమ
రైతులకు శాస్త్రీయ పద్ధతులు వివరించిన కేంద్ర సిల్క్ బోర్డు శాస్త్రవేత్త





**తలకొండపల్లి,సెప్టెంబర్ 01 (ప్రజాజ్యోతి):** కేంద్ర సిల్క్ బోర్డు ఆధ్వర్యంలో "మేరా రేశం మేరా అభిమాన్ 2.0" కార్యక్రమంలో భాగంగా రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలోని కోరింతకుంట తండాలో రైతులకు శిక్షణా కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సిల్క్ బోర్డు శాస్త్రవేత్త డా.ఎం.నందన్ రైతులకు మల్బరీ సాగులో పురుగులు,తెగుళ్ల నివారణ,నియంత్రణపై అవగాహన కల్పించారు. తెగుళ్లను ముందుగానే గుర్తించడం,నాణ్యత,దిగుబడి పెంచేందుకు పాటించాల్సిన శాస్త్రీయ పద్ధతులను వివరించారు. అనంతరం రాష్ట్ర పట్టు పరిశ్రమ శాఖ సహాయ సంచాలకులు మహిపాల్ మాట్లాడుతూ..మల్బరీ సాగు,పట్టు పురుగుల పెంపకం చేపట్టే రైతులకు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు,ప్రోత్సాహకాలు,సాంకేతిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కేంద్ర సిల్క్ బోర్డు,జిల్లా పట్టు పరిశ్రమ శాఖల సమన్వయంతో జరిగిన ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా పట్టుపరిశ్రమ శాఖ అధ్యక్షులు శక్రు నాయక్,గ్రామ సర్పంచ్ సరోజ రవీందర్ నాయక్,మల్లేష్,రాజు, వినోద్,చరణ్, రమేష్, శంకర్,ప్రకాష్,నవీన్,హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ భద్రత కల్పించాలి!

సీపీఎస్ రద్దు చేసి.. పాత పెన్షన్ విధానం తేవాలి
పెన్షన్ విద్రోహ దినోత్సవంలో ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం డిమాండ్




**చేవెళ్ల, సెప్టెంబర్ 1 (ప్రజాజ్యోతి):** సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం డిమాండ్ చేసింది. పెన్షన్ విద్రోహ దినోత్సవం సందర్భంగా మంగళవారం చేవెళ్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్. నరసింహ, ప్రధాన కార్యదర్శి టి. సుధాకర్ మాట్లాడుతూ.. సీపీఎస్‌తో ఉద్యోగ, ఉపాధ్యాయుల భవిష్యత్ భద్రత ప్రశ్నార్థకంగా మారిందన్నారు. వెంటనే సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. విద్యాశాఖలో ఖాళీగా ఉన్న మండల విద్యాశాఖాధికారి, ఉప జిల్లా విద్యాశాఖాధికారి తదితర పర్యవేక్షణ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అర్హత, అనుభవం ఉన్న ప్రభుత్వ ఉపాధ్యాయులతో 371-డి అధికరణ నిబంధనల ప్రకారం ఈ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. పర్యవేక్షణ పోస్టుల భర్తీతో విద్యా పరిపాలన బలోపేతమై విద్యార్థులకు మెరుగైన విద్య అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం బాధ్యులు జి.వి. రమణకుమార్, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# వెయ్యి రోజులైనా హామీలన్నీ నెరవేర్చని కాంగ్రెస్

బిఆర్ఎస్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రమేష్, భాష
420 హామీల మోసాలు.. బిఆర్ఎస్ పోరుబాట
రేపు మండల కేంద్రంలో రైతులతో భారీ ర్యాలీ ధర్నా
పాల్గొననున్న జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు కిషన్ రెడ్డి
బిఆర్ఎస్ శ్రేణులంతా పోరుబాటను జయప్రదం చేయాలి



**యాచారం, సెప్టెంబరు 01 (ప్రజాజ్యోతి)'** ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కర్నాటి రమేష్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి పాశ్చ భాష అన్నారు. 'కాంగ్రెస్ 420 హామీల మోసాలు' పేరుతో బిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్, భాష మాట్లాడుతూ కాంగ్రెస్ 420 హామీల మోసాలకు నిరసనగా రేపు మండల కేంద్రంలో దాదాపు వెయ్యి మంది రైతులతో రైతుల సమస్యలపై ధర్నా ర్యాలీ నిర్వహించనున్నట్లు చెప్పారు. ధర్నా ర్యాలీలో జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి పాల్గొననున్నారని చెప్పారు. ఎన్నికలవేళ ప్రజలకు ఇచ్చిన హామీల నేపథ్యంలో ఆరు గ్యారెంటీలతోపాటు 420 హామీలను అమలు చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చిందని కానీ వెయ్యి రోజులైనా హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ విఫలమైందని విమర్శించారు. హామీలు నెరవేర్చేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేలా పోరుబాట నిర్వహిస్తోందన్నారు. హామీలు నెరవేర్చకపోతే భవిష్యత్తులో కాంగ్రెస్ కు ప్రజలు గుణపాఠం చెబుతారని అన్నారు. ధర్నా ర్యాలీలో బిఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ హబీబుద్దీన్, సీనియర్ నాయకులు లిక్కి నరసింహారెడ్డి, ఓరుగంటి యాదయ్య, సుభాని, కల్లూరి శివ తదితరులు పాల్గొన్నారు.

# దాడులతో భయపెట్టలేరు.. నిర్బంధాలతో అణచలేరు

హయత్‌నగర్ మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డితో పాటు బీజేపీ శ్రేణుల హౌస్ అరెస్ట్



**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబరు 01 (ప్రజాజ్యోతి)** బీజేపీ కార్యాలయంపై యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేసి నల్లరంగు పూయడాన్ని నిరసిస్తూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపునిచ్చిన ఆందోళన కార్యక్రమానికి వెళ్లకుండా హయత్‌నగర్ మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి, పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలను పోలీసులు ముందస్తుగా హౌస్ అరెస్ట్ చేశారు. అనంతరం వారిని హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.ఈ సందర్భంగా కళ్లెం నవజీవన్‌రెడ్డి మాట్లాడుతూ.. బీజేపీ కార్యాలయంపై దాడి చేయడం ప్రజాస్వామ్యంపై దాడి చేయడమేనని అన్నారు. రాజకీయంగా ఎదుర్కోలేక దాడులకు పాల్పడటం కాంగ్రెస్ పార్టీ అసహనానికి నిదర్శనమని ఆరోపించారు. శాంతియుతంగా నిరసన తెలిపే ప్రజాస్వామ్య హక్కును అడ్డుకోవడం అప్రజాస్వామిక చర్య అని పేర్కొన్నారు.తమను హౌస్ అరెస్ట్ చేసినంత మాత్రాన బీజేపీ పోరాటాన్ని అడ్డుకోలేరని అన్నారు. దాడులు, నిర్బంధాలతో నాయకులు, కార్యకర్తలను భయపెట్టలేరని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, ప్రజల పక్షాన బీజేపీ చేస్తున్న పోరాటం మరింత ఉధృతంగా కొనసాగుతుందని తెలిపారు.కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కళ్లెం రవీందర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్, హయత్‌నగర్, హైకోర్టు కాలనీ డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, మధుసూదన్‌రెడ్డి, తుర్కయంజాల్–తొర్రూర్ డివిజన్ అధ్యక్షుడు ఎలిమినేటి నర్సింహారెడ్డి, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్, కార్యదర్శి శక్తిసింగ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు ఇట్టబోయిన నర్సింహా, డివిజన్ ప్రధాన కార్యదర్శి గోవిందాచారి, నాయకులు వస్పరి వెంకటేష్, లక్ష్మణ్, తుర్కయంజాల్ మున్సిపాలిటీ నాయకులు రాంరెడ్డి, కందాల బల్దేవ్‌రెడ్డి, బాల మల్లేష్, శ్రీనివాస్, రంగారెడ్డి బీజేవైఎం నాయకులు ఎర్ర ప్రేమ్, భరత్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తిరుమల శ్రీవారి దర్శనం మనసుకు ప్రశాంతతనిచ్చే దైవానుభూతి: గూడ ఐలయ్య గౌడ్



**కత్బుల్లాపూర్ సెప్టెంబర్ 1(ప్రజాజ్యోతి )** కలియుగ తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి దర్శనం మనసు ప్రశాంతతకు నిలయం కాంగ్రెస్ నాయకులు రాష్ట్రీయ ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడఐలయ్య గౌడ్ జగద్గిరిగుట్ట ఆగస్టు 16న కాంగ్రెస్ నాయకులు మాజీ కౌన్సిలర్ శ్రీమతి గూడవరమ్మ ఐలయ్య గౌడ్ దంపతుల కుమార్తె న్యాయవాది సాయి పూజగౌడ్ చేర్యాల సిద్దిపేట జిల్లా టీచర్ బురుగు సత్యనారాయణ పద్మ గౌడుల ప్రధమ కుమారుడు రోహిత్ గౌడ్ తో వివాహము జరిగినది ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాజీ కౌన్సిలర్ గూడవరమ్మ ఐలయ్య గౌడు దంపతులు కుటుంబ సమేతంగా కలియుగ దైవం తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి దర్శించుకున్నారు కాంగ్రెస్ నాయకులు రాష్ట్రీయ ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచంలోనే కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి మన తెలుగు రాష్ట్రంలో ఉండడం తెలుగు ప్రజలు చేసుకున్న అదృష్టమని అన్నారు తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందాలని మంత్రి రేవంత్ రెడ్డి సమర్థవంతమైన పరిపాలన అందించాలని స్వామివారిని కోరుకున్నారు అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలుగు ప్రజలు ఆంధ్ర తెలంగాణలో కలియుగం దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని తిరుమలను దర్శించుకోలేని ప్రతి పేదవాళ్లకు తెలుగు రాష్ట్రంలో ఉచిత దర్శనం ఉచిత భోజనం ఉచిత రవాణా సౌకర్యం కల్పించి కలియుగం దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శించుకోలేని ప్రతి తెలుగు వాడికి దర్శనం పథకాన్ని సంక్షేమ పథకాల ఒడిలో చేర్చి ఆంధ్ర మరియు తెలంగాణ తెలుగు ప్రజలకు కలియుగ దైవం దర్శన అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు కార్యక్రమంలో రేవంత్ రెడ్డి యువసేన గూడ సాయి ప్రవీణ్ గౌడ్ మాజీ కౌన్సిలర్ వరమ్మ టీచర్ భూ రుగు సత్య

# సూరారం డివిజన్‌లో లావణ్య చంద్రశేఖర్ దంపతుల నూతన గృహ ప్రవేశానికి ఎమ్మెల్యే కేపీ వివేకానంద హాజరు



**కత్బుల్లాపూర్ సెప్టెంబర్ 1(ప్రజాజ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని సూరారం డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకురాలు లావణ్య చంద్ర షేకర్ నూతన గృహ ప్రవేశ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా బి ఆర్ ఎస్ పార్టీ విప్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద స్థానిక మాజీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ మరియు డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ తో కలిసి పాల్గొని దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారి కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన ఎల్లమ్మ కళ్యాణం లో పాల్గొన్నరు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మధు మోహన్ , మహిళా అధ్యక్షురాలు హేమలత రెడ్డి , లక్ష్మీనారాయణ , భద్రప్ప , రవి తేజ , తదితరులు పాల్గొన్నారు.

# స్టెరాయిడ్ ఇంజక్షన్ అమ్ముతున్న వ్యక్తులను అరెస్ట్ చేసిన చందానగర్ పోలీసులు

**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 01 (ప్రజాజ్యోతి):** చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో తేదీ: 01.09.2026 రోజు సమయం ఉదయం 10 గంటలకు చందనగర్ లోని పిజెఆర్ స్టేడియం వద్ద ఇద్దరు వ్యక్తులు హిమాచల్ ప్రదేశ్ నుంచి ప్రభుత్వా నిబంధనలకు విరుద్ధంగా స్టెరాయిడ్ ఇంజక్షన్స్ తెచ్చి అమ్ముతున్నారని సమాచారం రావడంతో పోలీసు వారు చందనగర్ లోని పిజెఆర్ స్టేడియం వద్దకు వెళ్లగా అక్కడ అనుమానస్పదంగా కనిపిస్తున్న ఇద్దరు వ్యక్తులను పట్టుకోవడం జరిగింది.ఆ వ్యక్తుల గురించి ఆరా తీయగా వారి పేర్లు సారా సాయిరాం,వయసు 39, మెడికల్ రిప్రజెంటేడ్ గా పనిచేస్తుంటాడు అని మరొక వ్యక్తి కుంచాల రవీందర్ వయస్సు 25 సం. రాలు జిమ్ ట్రేనర్ గా పనిచేస్తున్నాడు. వీరిని తనిఖీ చేయగా,వారి వద్ద ఒక కాటన్ బాక్స్ లో స్టెరాయిడ్ ఇంజక్షన్ 227 బాటిల్స్,ఒక్కొక్కటి 10 మిల్లీలీటర్లు చొప్పున ఉన్నట్లు గుర్తించి, పోలిస్ వారు వాటిని స్వాధీనం చేసుకోవడం జరిగింది.స్వాధీనం చేసుకున్న ఇంజక్షన్ల విలువ సుమారు 96,475/–రూ.లు గా అంచిన వేయబడింది. సారా సాయిరాం ఇంజక్షన్లు ఒక్కొక్కటి 37/– రూ. లకు కొనుగోలు చేసి వాటిని 425/– రూ. లకు అమ్మి అధిక లాభాలు పొందినట్టు,అలాగే రవీంద్ర కూడా వాటిని కొనుగోలు చేసి జిమ్ కస్టమర్లకు అదిక రేట్లకు విక్రయిస్తున్నట్లు వెల్లడయ్యింది. నిందితుల వద్ద ఇంజక్షన్లను విక్రయించేందుకు అవసరమైన ఎలాంటి లైసెన్స్ అనుమతి లేదని ప్రాథమిక విచారణలో తెలిసింది. నిందితులపై చందానగర్ పోలీసులు కేసు నమోదు చేశారు.

# పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి.!

ఉద్యోగ ఆరోగ్య పథకాన్ని మెరుగుపరచాలి..
సెప్టెంబర్ 1వ తేదీని పెన్షన్ విద్రోహ దినం!
టిజిసిటిఏ ఓయూ సెక్రెటరీ డాక్టర్ చింతల రాకేష్ భవాని
ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుల నిరసన




**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 1 ప్రజా జ్యోతి:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇబ్రహీంపట్నం అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షన్ హరించిన సెప్టెంబర్ 1వ తేదీని పెన్షన్ విద్రోహ దినంగా భావిస్తూ నల్ల బ్యాడ్జీలు ధరించి పాత పెన్షన్ ఆవశ్యకతను తెలియజేస్తూ కళాశాల ఆవరణలో నినాదాలతో శాంతియుతంగా నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మరియు టిజిసిటిఏ ఓయూ సెక్రెటరీ డాక్టర్ చింతల రాకేష్ భవాని మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా తెలంగాణ రాష్ట్రంలోని రెండు లక్షల 60 వేల మంది ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లు అందరికీ సిపిఎస్ స్థానంలో పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. జార్ఖండ్, ఛత్తీస్గఢ్, హిమాచల్ ప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల మాదిరిగా తెలంగాణ రాష్ట్రంలో కూడా పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. మార్కెట్ ఆధారిత పెన్షన్ ఎంత మాత్రం ప్రయోజనం కాదన్నారు. ఉద్యోగి సుదీర్ఘకాలం ప్రభుత్వానికి చేసిన సేవలకు గాను పాత పెన్షన్ తప్పకుండా ఇవ్వాల్సిందే అని పెన్షన్ బిక్ష కాదు హక్కు అని అన్నారు. అంతేకాకుండా పెండింగ్ లో ఉన్న డీఎలను విడుదల చేయాలని రెండవ వేతన సవరణ సంఘాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఉద్యోగ ఆరోగ్య పథకాన్ని మెరుగుపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక సంఘ నాయకులు డాక్టర్ రమేష్, డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ డి వి రావు, డిఎస్ఎస్ఆర్ కృష్ణ, డాక్టర్ రచన, డాక్టర్ సురేఖ, డాక్టర్ కరుణ తదితరులు పాల్గొన్నారు.

# బోర్‌వెల్ పనులు త్వరగా పూర్తి చేయాలి: మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి



**అల్వాల్, సెప్టెంబర్ 1ప్రజా జ్యోతి** అల్వాల్ పరిధిలోని బేబీ పాండ్‌లో కొనసాగుతున్న బోర్‌వెల్ ఏర్పాటు పనులను మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి మంగళవారం పరిశీలించారు. లింగారెడ్డి, సాజిద్, మహేందర్‌లతో కలిసి ఆమె పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో సమీక్షించారు.ఈ సందర్భంగా బోర్‌వెల్ పనులు ఎంతవరకు పూర్తయ్యాయి, మిగిలిన పనులను ఏ విధంగా పూర్తి చేయాలనే అంశాలపై సంబంధిత సిబ్బందితో చర్చించారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, ఎలాంటి జాప్యం లేకుండా పనులను సక్రమంగా, త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత బృందానికి సూచించారు.బోర్‌వెల్ అందుబాటులోకి వస్తే స్థానిక ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని శాంతి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

# నల్ల బ్యాడ్జీలతో ఉపాధ్యాయుల నిరసన



**తలకొండపల్లి,సెప్టెంబర్ 01 (ప్రజా జ్యోతి):** తలకొండపల్లి మండలంలోని పడకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు మంగళవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన సిపిఎస్ విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం కూడా అమలు చేస్తోందని,దీనివల్ల ఉపాధ్యాయులు,ఉద్యోగులకు తీవ్ర నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం ఓపిఎస్ ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న 6 డిఏలు,పిఆర్‌సిని అమలు చేయాలని,పెరిగిన ధరలకు అనుగుణంగా ఉపాధ్యాయులు,ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్‌టియుటిఎస్ రాష్ట్ర కార్యదర్శి జె.బాలస్వామి,జ్యోతి ప్రసాద్ రావు,ఉపాధ్యాయులు సీత,రాధ,శ్రీనివాస్,వనిత,శోభారాణి,రమేష్ తదితరులు ఉన్నారు.

# వెల్జాల్ సబ్ స్టేషన్ దారికి మరమ్మతులు



**తలకొండపల్లి,సెప్టెంబర్ 01 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండలంలోని వెల్జాల్ గ్రామ శివారులోని ఉప విద్యుత్ సబ్ స్టేషన్ కు వెళ్లే ప్రధాన దారి గుంతలమయంగా,బురదమయంగా మారి రైతులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఈ విషయాన్ని గమనించిన గ్రామ సర్పంచ్ వానరాసి రాములమ్మ,ఆమె తనయుడు వెంకటేష్ ఆధ్వర్యంలో మంగళవారం జెసిబి సహాయంతో మొరం కొట్టించి రోడ్డును చదును చేయించారు.దీంతో సబ్ స్టేషన్ దారి ప్రయాణానికి అనుకూలంగా మారింది. ఈ సందర్భంగా వానరాసి వెంకటేష్ మాట్లాడుతూ....గ్రామ అభివృద్ధి కోసం తన వంతు కృషి ఎల్లప్పుడూ ఉంటుందని,ప్రజలకు ఇబ్బంది కలిగితే తాను ముందుంటానని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ సర్పంచ్ విజయలక్ష్మి విజయ్ కుమార్,వార్డు సభ్యులు శ్రీరామ్,సుభాన్,శ్రీశైలం,గణేష్, నాయకులు రాజుగుప్త,సంపత్ కుమార్,శేఖర్,పాండు,పంచాయతీ కార్యదర్శి వాజీద్,సబ్ స్టేషన్ ఆపరేటర్ తదితరులు ఉన్నారు.

# ప్రజల సమస్యే నా సమస్య

సంక్షేమమే నా లక్ష్యం: ముద్దం నర్సింహా యాదవ్



**బోయిన్‌పల్లి, సెప్టెంబర్ 1 (ప్రజా జ్యోతి):** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేయడమే తన లక్ష్యమని ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్ అన్నారు.పీవీ ఎన్‌క్లేవ్‌లో ముద్దం నర్సింహా యాదవ్ పాదయాత్ర నిర్వహించారు. కాలనీలోని నివాసితులను నేరుగా కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డ్రైనేజీ, రహదారులు, మంచినీటి సరఫరా, పారిశుద్ధ్యం, వీధిదీపాలకు సంబంధించిన సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.వాటర్ వర్క్స్, మున్సిపల్ అధికారులతో కలిసి సమస్యలను పరిశీలించిన ఆయన.. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై అధికారులతో చర్చించారు. సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేలా సత్వర చర్యలు చేపట్టాలని కోరారు.ఈ సందర్భంగా స్థానిక కాలనీ పెద్దలు, మహిళలు, యువత, ప్రజాప్రతినిధులు, పీవీ ఎన్‌క్లేవ్ నివాసితులు తమ సమస్యలను ముద్దం నర్సింహా యాదవ్ దృష్టికి తీసుకువచ్చారు. సమస్యల పరిష్కారం కోసం అధికారులతో సమన్వయం చేసుకుని చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. "ప్రజల సమస్యే నా సమస్య.. ప్రజల సంక్షేమమే నా లక్ష్యం. సమస్య పరిష్కారం అయ్యే వరకు ప్రజల పక్షాన నిలబడి పోరాడుతా" అని ముద్దం నర్సింహా యాదవ్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ ఏఈ నవీన్, అధ్యక్షుడు టి. వేణుగోపాల్ సింగ్, ఉపాధ్యక్షులు శివ రామకృష్ణ, జె.వి. కృష్ణమూర్తి, జె.వి.ఎస్.ఆర్. ప్రసాద్, నిగెల్ రొమైన్, ఎస్.ఎన్. అమీన్, మినీ పాండే, ఎన్. కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించవల్సిందే!

జేఏసీ చైర్మన్ యశ్వంత్, కన్వీనర్ డా.రామారావు
ఐడిఓసి, కొంగరకలాన్ లో నిరసన చేపట్టిన జేఏసీ




**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 1 ప్రజా జ్యోతి:** తెలంగాణ ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ సమితి టీజీఈజేఏసీ, రంగారెడ్డి జిల్లా తరఫున, మంగళవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో ఐడిఓసి, కొంగరకలాన్‌లో నిరసన ప్రదర్శన నిర్వహించడము జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు మరియు పెన్షనర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని నినాదాలతో ఐడిఓసి కొంగరకలాన్ లో సిపిఎస్ ను రద్దు చేసి ఓపిఎస్ ను పునరుద్దరించాలని ఉద్యోగ నాయకులు మాట్లాడారు. ఈ సందర్భంగా టీజీఈజేఏసీ రంగారెడ్డి జిల్లా చైర్మన్ యశ్వంత్ మాట్లాడుతూ.. సిపిఎస్ అనేది ఉద్యోగస్తుల పట్ల శాపంగా మారిందని సిపిఎస్ ను వెంటనే రద్దుచేయాలని. రాష్ట్ర ఉద్యోగ జేఏసీ కార్యాచరణలో భాగంగా 10న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని రంగారెడ్డి జిల్లా ఉద్యోగస్తులు, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు పెద్ద ఎత్తున పాల్గొని చలో హైదరాబాద్ ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా టీజీఈజేఏసీ కన్వీనర్ డాక్టర్ రామారావు మాట్లాడుతూ... సిపిఎస్ అనేది చాలా ప్రమాధకరమైనదని ఇప్పుడున్న ప్రభుత్వం అధికారము లోకి వచ్చిన 6 మాసాలలో సిపిఎస్ రద్దు చేస్తామని చెప్పి ఇప్పుడు దాటవేసే ధోరణి కరెక్ట్ కాదని వెంటనే ఌూా ను పునరుద్దరణ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఉద్యోగులు, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, నాలుగవ తరగతి ఉద్యోగులు, కార్మికులు మరియు పెన్షనర్లు అందరూ ఐక్యంగా ముందుకు వచ్చి, తమ సంపూర్ణ మద్దతును తెలియజేసారు. ఓపిఎస్ పునరుద్ధరణ కోసం మనమంతా ఐక్యంగా నిలబడి, మన గొంతును బలంగా వినిపిద్దాం అందరు కోరారు.. ఈ కార్యక్రమం లో జిల్లా కో కన్వినర్ శ్రీనేష్ కుమార్ నోరి, కో చైర్మన్లు గోపాల్, ప్రవీణ్, శాంతి శ్రీ, సుధాకర్,రాజేష్, బల్వంత్ రెడ్డి,వైస్ చైర్మన్లు నూతనకంటి వెంకట్, సైదమ్మ, రాకేష్, సెక్రెటరీలు , మాధవ్ , ఆనంద్, మహేష్, ప్రమీల,వెంకటప్ప,పాండు రంగారెడ్డి, కల్పన, జగన్నాథ్ శర్మ,అరుణ,గౌస్, తదితరులు పాల్గొన్నారు.

# సులభతరమైన ట్రాఫిక్ ప్రవాహం కోసం యూ-టర్న్‌ల రహదారి భాగం పరిశీలన

**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 01 (ప్రజా జ్యోతి):** సైబరాబాద్ సురక్షితమైన, సులువైన, మరింత సమర్థవంతమైన ట్రాఫిక్ కదలిక కోసం చర్యలను గుర్తించేందుకు, సైబరాబాద్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ట్రాఫిక్) సున్‌ప్రీత్ సింగ్,ఐపీఎస్, రాయదుర్గం,గచ్చిబౌలి వద్ద ఉన్న యూ-టర్న్‌లు మరియు ఫ్రీ లెఫ్ట్ ఏర్పాట్లను సమీక్షించారు.ఈ సమీక్షలో, జాప్యాలను తగ్గించి, మొత్తం ట్రాఫిక్ ప్రవాహాన్ని మెరుగుపరచడానికి ప్రజా రవాణాకు ప్రాధాన్యత ఇవ్వడం,అలాగే యూ-టర్న్‌లు, కూడళ్లు,ట్రాఫిక్ కదలికలను సరైన రీతిలో అమలు చేయడంపై ప్రత్యేక దృష్టి సారించారు.
సమీక్షించిన కీలక ప్రాంతాలు

**ఈ తనిఖీ కింది అంశాలపై దృష్టి సారించింది:**
ట్రాఫిక్ కలిసే ప్రదేశాలు,సంఘర్షణ ప్రాంతాలు..యూ-టర్న్‌ల వద్ద ఏర్పడే క్యూలు
టర్నింగ్ వ్యాసార్థం,రోడ్డు స్వరూపం
రద్దీ సమయాల్లో ట్రాఫిక్ రద్దీ
సంఘర్షణపూరిత ట్రాఫిక్ కదలికలు
సులభమైన,స్వేచ్ఛాయుతమైన ట్రాఫిక్ ప్రవాహాన్ని సులభతరం చేసే చర్యలు ప్రస్తుతం ఉన్న యూ-టర్న్ ఏర్పాట్లను మెరుగుపరిచే సాధ్యాసాధ్యాలను పరిశీలించి, ట్రాఫిక్ ప్రవాహాన్ని పెంచడానికి, ఆలస్యాన్ని తగ్గించడానికి,రద్దీని తగ్గించడానికి తగిన చర్యలను అమలు చేయాలని అధికారులకు సూచించడం జరిగింది.





**రోడ్డు మార్గం పరిశీలన: జేఎన్‌టీయూ నుండి రైదుర్గం మెట్రో స్టేషన్ వరకు**
కేపీహెచ్‌బీ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, మాదాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో, జేఎన్‌టీయూ నుండి సింక్రోనీ (రైదుర్గం) మెట్రో స్టేషన్ వరకు ఉన్న రోడ్డు మార్గంలో క్షేత్రస్థాయి పరిశీలన కూడా నిర్వహించబడింది.రద్దీ సమయాల్లో సురక్షితమైన,సులభమైన రాకపోకలను సులభతరం చేసే లక్ష్యంతో, జేఎన్‌టీయూ నుండి సింక్రోనీ (రైదుర్గం) మెట్రో స్టేషన్ వైపు ప్రయాణించే ఐటీ ఉద్యోగుల కోసం ఒక ప్రత్యేక క్యారేజ్‌వేను ఏర్పాటు చేసే సాధ్యాసాధ్యాలను ఈ తనిఖీ అంచనా వేసింది.సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్, పోలీస్ కమిషనర్ నాయకత్వంలో ఈ తనిఖీ నిర్వహించబడింది.ఈ తనిఖీకి హాజరైన వారు: సున్‌ప్రీత్ సింగ్, ఐపీఎస్, జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ట్రాఫిక్), సైబరాబాద్ సంక్రాంతి రవి కుమార్, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్, ట్రాఫిక్-X, సైబరాబాద్ జి. హనుమంతరావు, అదనపు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్, ట్రాఫిక్-X, సైబరాబాద్ కె. చంద్రశేఖర్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్, మాదాపూర్ ట్రాఫిక్ డివిజన్ వరపు రోజులలో, ముఖ్యంగా సోమవారం నుండి శుక్రవారం వరకు, రద్దీ సమయాలలో భారీ వాహన రద్దీ ఉండే ఈ ముఖ్యమైన మార్గంలో ట్రాఫిక్ కదలికలను బృందం పరిశీలించింది.ప్రతిపాదిత ప్రత్యేక క్యారేజ్‌వే యొక్క ముఖ్య ఉద్దేశ్యం,ఐటీ ఉద్యోగుల సురక్షిత, సులభతర ప్రయాణానికి వీలు కల్పించడంతో పాటు, మొత్తం ట్రాఫిక్ నిర్వహణను మెరుగుపరచడం,ఈ మార్గంలో రద్దీని తగ్గించడం కీలకమైన సమస్య అని వారు తెలిపారు.

# తరతరాలు గుర్తుంచుకునే సేవా సంకల్పం "ఉప్పల ఆశ్రమ పాఠశాల"

**వందలాది మంది బాలికల భవిష్యత్తుకు బంగారు బాట -ఉప్పల వెంకటేష్ ఉచిత విద్యా యజ్ఞం"**

**విద్యాదానంతో భావితరాలకు విద్య వెలుగులు నింపుతున్న ఉప్పల ఆశ్రమ పాఠశాల.**

**తలకొండపల్లి,సెప్టెంబరు 01 (ప్రజాజ్యోతి)** విద్య అనేది ప్రతి ఒక్కరి హక్కు.ఆ హక్కు ఆర్థిక పరిస్థితుల కారణంగా ఏ ఒక్కరికీ దూరం కాకూడదనే గొప్ప సంకల్పంతో ముందుకు సాగుతున్న వ్యక్తి ఉప్పల వెంకటేశ్.తల్లిదండ్రులు లేని అనాథ బాలికలు,అండలేని పిల్లలు,చదువుకునే సామర్థ్యం ఉన్నప్పటికీ ఆర్థిక పరిస్థితులు సహకరించని బాలికలకు ఉచితంగా నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో ఉప్పల ఆశ్రమ పాఠశాలను పూర్తిగా ఉచితంగా,బాలికల కోసం మాత్రమే ప్రారంభించారు.సుమారు రూ.10 కోట్ల వ్యయంతో అత్యాధునిక సదుపాయాలతో నిర్మించిన ఈ ఆశ్రమ పాఠశాల నేడు అనేక మంది పేద,నిరుపేద బాలికల జీవితాల్లో ఆశాకిరణంగా నిలుస్తోంది.6వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు సుమారు వందలాది మంది బాలికలకు విద్య,వసతి,భోజనం తదితర సదుపాయాలను ఉచితంగా అందిస్తూ ఉప్పల వెంకటేష్ వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్నారు.పేదరికం విద్యకు అడ్డంకి కాకూడదనే ఆలోచనతో ఉప్పల ఆశ్రమ పాఠశాలలో నిపుణులైన అధ్యాపకులతో బోధన,డిజిటల్ తరగతులు,ఆధునిక విద్యా సదుపాయాలు ఏర్పాటు చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఐఐటి ,జేఈఈ ,నీట్ వంటి పోటీ పరీక్షలకు ప్రత్యేక కోచింగ్ కూడా అందిస్తున్నారు. ప్రతిరోజూ విద్యార్థులకు రుచికరమైన, ఆరోగ్యకరమైన భోజనం, విశాలమైన క్రీడా ప్రాంగణం, విద్యతో పాటు శారీరక, మానసిక వికాసానికి అవసరమైన వాతావరణాన్ని కల్పిస్తున్నారు. వారి ప్రతిభకి రెక్కలు తోడుగుతూ సమాజానికి గొప్ప ఆస్తిని అందిస్తున్న ఉప్పల వెంకటేష్ ప్రతి బాలికలోని ప్రతిభను వెలికితీసే ప్రయత్నం. ప్రతి విద్యార్థిలో ఏదో ఒక ప్రత్యేకమైన ప్రతిభ ఉంటుందనే నమ్మకంతో ఉప్పల వెంకటేష్ బాలికలను కేవలం చదువులోనే కాకుండా, వారికి ఆసక్తి మరియు సామర్థ్యం ఉన్న రంగాల్లో రాణించేలా ప్రోత్సహిస్తున్నారు. వారిలో దాగి ఉన్న శక్తి, సామర్థ్యాలను వెలికితీసి, వారు ఎంచుకున్న రంగంలో తమ సత్తాను చాటుకునేలా నిరంతరం ప్రోత్సహిస్తున్నారు. భవిష్యత్తులో ఈ బాలికలు ఉపాధ్యాయులు, వైద్యులు, ఇంజనీర్లు, శాస్త్రవేత్తలు, ప్రజా నాయకులు వంటి అనేక రంగాల్లో ఉన్నత స్థాయికి ఎదగాలన్నదే ఆయన ఆశయం.
ఒక బాలిక జీవితాన్ని మార్చడం అంటే ఒక కుటుంబం భవిష్యత్తును మార్చడమే కాదు... ఒక తరాన్ని మార్చడమే.
ఉచితంగా విద్యను అందించడం సాధారణ సేవ కాదు. అందులోనూ కార్పొరేట్ స్థాయి విద్య, ఆధునిక సదుపాయాలు, వందలాది బాలికలను తీర్చిదిద్దడం ఒక గొప్ప సామాజిక బాధ్యత. ఉప్పల వెంకటేష్ చేస్తున్న ఈ కృషి వల్ల నేడు వందలాది మంది బాలికలు తమ భవిష్యత్తుపై కొత్త ఆశలతో ముందడుగు వేస్తున్నారు.ఒక వ్యక్తి తన సంపాదనలో కొంత భాగాన్ని దానం చేయడం గొప్ప విషయం కావచ్చు. కానీ ఒక వ్యక్తి తన జీవితంలో ఒక భాగాన్ని సమాజ భవిష్యత్తు కోసం అంకితం చేయడం మరింత గొప్ప విషయం.ఉప్పల వెంకటేష్ ఆశయం... సమాజ అభివృద్ధికి బలమైన అడుగు సమాజం నుంచి పొందిన దానిలో కొంత భాగాన్ని తిరిగి సమాజానికే అందించాలనే బాధ్యతతో ఉప్పల వెంకటేష్ చేస్తున్న ఈ సేవ అభినందనీయం. విద్య ద్వారా జీవితాలను మార్చాలనే ఈ మహోన్నత ఆలోచన మరింత మందికి స్ఫూర్తిగా నిలవాలి. ఇలాంటి సేవా భావం ఉన్న వ్యక్తులు సమాజంలో లక్షలాది మంది పిల్లలకు అండగా నిలిచే స్థాయికి ఎదగాలని, మరెందరో ఉప్పల వెంకటేష్ ఆదర్శంగా తీసుకుని విద్య, వైద్యం, ఉపాధి, సామాజిక సేవ వంటి రంగాల్లో ముందుకు రావాలని మనస్ఫూర్తిగా ఆశిద్దాం. ఎందుకంటే ఒక పాఠశాల కేవలం భవనాన్ని నిర్మించదు... ఒక తరాన్ని నిర్మిస్తుంది. ఉప్పల ఆశ్రమ పాఠశాల నిర్మించింది కేవలం రూ.10 కోట్లతో ఒక భవనం కాదు, వందలాది బాలికల కలలకు ఒక భవిష్యత్తును నిర్మించబోతుంది. అలాంటి సేవా సంకల్పంతో ముందుకు సాగుతున్న ఉప్పల వెంకటేష్ అభినందనలు. ఈ విద్యా యజ్ఞం మరింత విస్తరించి, ఎందరో పేద బాలికల జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షిద్దాం.ఉప్పల వెంకటేష్ చేస్తున్న ఈ కృషి ఒక



తరం నిర్మాణానికి చేస్తున్న పెట్టుబడిగా చెప్పవచ్చు.

**లక్షలాది మంది జీవితాల్లో వెలుగులు నింపాలి**
సమాజ అభివృద్ధిలో తన వంతు బాధ్యతగా విద్యారంగానికి ఉప్పల వెంకటేష్ గారు అందిస్తున్న సేవ నిజంగా స్ఫూర్తిదాయకం. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని, ఉప్పల వెంకటేష్ ఆలోచనను స్ఫూర్తిగా తీసుకుని సమాజంలో లక్షలాది మంది పిల్లలకు అండగా నిలిచే మరెందరో సేవా దాతలు ముందుకు రావాలని ఆకాంక్షిద్దాం.


**తరతరాలు గుర్తుంచుకునే సేవ**
ఒక భవనం కాలంతో మారవచ్చు. ఒక సంస్థ రూపం మారవచ్చు. కానీ ఒక మనిషి జీవితంలో వెలిగించిన విద్యాదీపం తరతరాల వరకు వెలుగుతూనే ఉంటుంది. ఉప్పల వెంకటేష్ నిర్మించిన ఈ ఆశ్రమ పాఠశాల నుంచి విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదిగే ప్రతి బాలిక, భవిష్యత్తులో సమాజానికి అందించే సేవే ఆయన చేసిన సేవకు నిజమైన గుర్తింపు. ఈ రోజు వందలాది మంది బాలికలకు అందిస్తున్న విద్య... రేపు వేలాది కుటుంబాల జీవితాల్లో మార్పుకు కారణం కావచ్చు. అందుకే ఉప్పల వెంకటేష్ చేస్తున్న ఈ సేవ కేవలం ఒక విద్యా కార్యక్రమం కాదు... భావితరాలను నిర్మించే ఒక మహత్తర సామాజిక విద్యా ఉద్యమం.
పి.ఎల్. సాయిబాబా సామాజిక విశ్లేషకులు

# మెదక్ పల్లిలో విబి రాంజీ గ్రామసభ

**తలకొండపల్లి,సెప్టెంబర్ 01 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండలంలోని మెదక్ పల్లి గ్రామ పంచాయతీలో విబి రాంజీ గ్రామసభ సమావేశం గ్రామ సర్పంచ్ అవుచింతల రమేష్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు.ఈ సమావేశంలో ఏపీవో కృష్ణ పాల్గొని ఉపాధి హామీ పనులు,గ్రామ అభివృద్ధి ప్రణాళికలపై చర్చించారు.అర్హులైన కూలీలకు 100 రోజుల ఉపాధి కల్పన,గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ప్రజల అభిప్రాయాలను సేకరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ సుధాకర్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి జంగయ్య,ఫీల్డ్ అసిస్టెంట్ దరువుల రామచంద్రయ్య,వార్డు సభ్యులు దరువుల రజినీకాంత్,మాహిళ సంఘం అధ్యక్షురాలు,ఉపాధి కూలీలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## బోనాల పండుగ సందర్భంగా పోచమ్మ ఆలయ రోడ్డుకు మరమ్మతులు



**తలకొండపల్లి,సెప్టెంబర్ 01 (ప్రజా జ్యోతి):** తలకొండపల్లి మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ మాల పోచమ్మ తల్లి దేవాలయ రోడ్డు మరమ్మతు పనులను సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు,తలకొండపల్లి సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్ ప్రత్యేకంగా మంగళవారం చేపట్టారు.దేవాలయ పరిసరాల్లో రోడ్డు మరమ్మతులతో పాటు పరిశుభ్రత పనులను పర్యవేక్షిస్తూ భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టారు.పరిశుభ్రమైన పరిసరాలు భక్తులకు సౌకర్యవంతంగా ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు తుమ్మ నర్సింహా,తుమ్మ లక్ష్మయ్య,వడ్డేమాని నర్సింహా,దుగ్గాపురం రవి తదితరులు పాల్గొన్నారు.ద

## 50 బస్తాల పిడిఎస్ బియ్యాన్ని సీజ్ చేసిన వనస్థలిపురం పోలీసులు



**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 01 (ప్రజాజ్యోతి)** వాహన తనిఖీల్లో అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని వనస్థలిపురం పోలీసులు పట్టుకున్నారు. వనస్థలిపురం పోలీస్ స్టేషన్ ఎస్ఐ అనిల్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం అర్ధరాత్రి 11 గంటల సమయంలో ప్రసీద ఆస్పత్రి--సహారా రోడ్డు వద్ద పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో అశోక్ లేలాండ్ వాహనం అనుమానాస్పదంగా కనిపించడంతో తనిఖీ చేయగా అందులో పీడీఎస్ బియ్యం బస్తాలు ఉన్నట్లు గుర్తించారు.వాహనాన్ని నడుపుతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించగా గోపాల్ రాథోడ్ (40), తండ్రి తుకారం, వృత్తి ఆటోడ్రైవర్, నివాసం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, రైతుబజార్, వనస్థలిపురంగా గుర్తించారు. వాహనంలో ఉన్న 40 బస్తాల పీడీఎస్ బియ్యం, సుమారు 20 క్వింటాళ్లు, అలాగే అశోక్ లేలాండ్ వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ మేరకు కేసు నమోదు చేసి నిందితుడు గోపాల్ రాథోడ్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు వనస్థలిపురం ఎస్ఐ అనిల్‌కుమార్ తెలిపారు. ఇన్‌స్పెక్టర్ రవిబాబు పర్యవేక్షణలో కేసు దర్యాప్తు కొనసాగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## ఎమ్మార్పీఎస్ నూతన కమిటీల ఏర్పాటు



**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 01 (ప్రజాజ్యోతి)** మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ నూతన కమిటీల నిర్మాణ ప్రక్రియలో భాగంగా మంగళవారం రోజున ఎల్‌బీనగర్ నియోజకవర్గం లోని హయత్ నగర్ మరియు లెక్చరర్స్ కాలనీల నూతన కమిటీలను ఎన్నుకొని నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని మున్సిపాలిటీ కాలనీలో ఎమ్మార్పీఎస్ ఎల్‌బీనగర్ కో-ఇన్‌చార్జి క్యాదాస్ సతీష్ ఆధ్వర్యంలో కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎం ఎస్ పి ఎల్‌బీనగర్ ఇన్‌చార్జి ఎర్ర రవీందర్, ఎమ్మార్పీఎస్ ఎల్‌బీనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్ము రాజశేఖర్ మాదిగ హాజరై ఉద్యమ ఆవశ్యకత, ప్రస్తుత రాజకీయ పరిణామాలు, నాయకుల బాధ్యతలు, భవిష్యత్ లక్ష్యాలు తదితర అంశాలపై కార్యకర్తలకు వివరించి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సందేశాన్ని కార్యకర్తలకు తెలియజేశారు. లెక్చరర్స్ కాలనీ నూతన అధ్యక్షులుగా కొంగరి నవీన్, అధికార ప్రతినిధిగా పరందా జగదీష్, ప్రధాన కార్యదర్శిగా బాటిలా సతీష్, ఉపాధ్యక్షులుగా పరందా చందు, కోశాధికారిగా కొమ్ము శివ. హయత్ నగర్ డివిజన్ నూతన అధ్యక్షులుగా బట్టీల కుమార్, అధికార ప్రతినిధిగా కొంగళి జానకి రామ్, ప్రధాన కార్యదర్శిగా పిడిగాలా అరవింద్ కుమార్, ఉపాధ్యక్షులుగా తోట్ల శ్రీనివాస్, కోశాధికారిగా అంజన్ కుమార్, కార్యదర్శిగా దుబ్బాక సతీష్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలన విఫలం

ధర్నాను విజయవంతం చేయాలి: మామిళ్ల సంతోష విఠల్, విఠల్ ముదిరాజ్
షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్



**కొత్తూరు సెప్టెంబర్ 01 (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని చేగుర్ మాజీ సింగిల్ విండో చైర్మన్ మామిళ్ల విఠల్ ముదిరాజ్ అన్నారు. ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు.మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ సెప్టెంబర్ 2న షాద్‌నగర్ చౌరస్తాలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ధర్నాకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని చేగుర్ మాజీ సర్పంచ్ మామిళ్ల సంతోష విఠల్, మామిళ్ల విఠల్ ముదిరాజ్ కోరారు.

# ఎస్సీ, ఎస్టీ వర్గాల అభ్యున్నతికి చర్యలు తీసుకోవాలి

## రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

**రాజన్న సిరిసిల్ల** జిల్లాలో ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజల అభ్యున్నతికి అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అధికారులను ఆదేశించారు.రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, కమిషన్ సభ్యుడు రాంబాబు నాయక్ జిల్లా పర్యటనకు రాగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె స్వాగతం పలికి.. పుష్పగుచ్చం అందజేశారు.జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె, కమిషన్ సభ్యుడు రాంబాబు నాయక్ తో కలిసి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు, పథకాల అమలు, సంక్షేమం, రూల్ ఆఫ్ రిజర్వేషన్ తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో సుదీర్ఘ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు అందుతున్న పథకాలు, సంక్షేమం, అట్రాసిటీ కేసుల పరిష్కారం గురించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందించే అన్ని పథకాలు అర్హులైన ఎస్సీ, ఎస్టీలకు అందేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో నడుస్తున్న ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యను అభ్యసిస్తున్న ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల సంఖ్య, అంబేద్కర్ ఓవర్సీస్ పథకం, కులాంతర వివాహాల ఆర్థిక చేయూత, ఇందిరమ్మ ఇండ్లు, జాబ్ కార్డు కలిగిఉన్న ఎస్సీ, ఎస్టీలకు కల్పిస్తున్న పని వివరాలను అధికారుల ద్వారా సమీక్షించారు. ఇప్పటివరకు నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల నమోదు ఛార్జ్ షీట్ దాఖలు వివరాలు తెలుసుకున్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కింద నమోదయిన కేసుల దర్యాప్తు త్వరితగతిన, పారదర్శకంగా పూర్తి చేయాలని ఆదేశించారు. బాధితులకు నష్ట పరిహారం అందేవిధంగా చూడాలని వివరించారు. ప్రతినెలా చివరి వారంలో మండలాల్లో సివిల్ రైట్స్ డే నిర్వహించాలని పేర్కొన్నారు. సంబంధిత శాఖల అధికారులు అందరూ సమావేశాల్లో పాల్గొని, ప్రజల్లో ఎస్సీ, ఎస్టీలకు ప్రభుత్వం అమలుపరుస్తున్న పథకాలు, చట్టాల గురించి అవగాహన కల్పించాలని వివరించారు. ప్రజలకు మానవీయ కోణంలో సేవలు అందించాలని సూచించారు.ఖచ్చితంగా ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం



నిర్వహించాలని సూచించారు. ఏవైనా అభివృద్ధికి సంబంధించి నిధులు పెండింగ్ ఉంటే రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి విడుదల అయ్యేటట్లు చూస్తానని హామీ ఇచ్చారు. ఎస్సీ, ఎస్టీ ప్రజల అభ్యున్నతితో పాటు, జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా మరింత కృషి చేయాలని తెలిపారు. ఆయా శాఖల అధికారులు అందరికీ అందుబాటులో ఉండి సేవలు అందించాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో లోని పారిశుధ్య కార్మికులకు ఎస్ బీ ఐ బ్యాంక్ ఖాతాలు తీయించాలని, దీంతో కార్మికులకు భీమా సౌకర్యం ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు వివరాలు వెల్లడించారు. ఎస్ డీ ఎఫ్ కింద ఎస్సీలకు 169 పనులు అంచనా వ్యయం రూ. 4 కోట్ల 29 లక్షలు, ఎస్టీ లకు 38 పనులు అంచనా వ్యయం రూ. 89 లక్షలతో పనులు మంజూరు అయ్యాయని తెలిపారు. ఈ ఏడాది మొత్తం 32 అట్రాసిటీ కేసులు నమోదు అయ్యాయని పోలీస్ శాఖ అధికారులు వివరించారు. జిల్లాలో ఎస్సీ 9 ప్రీ మెట్రిక్ హాస్టళ్లలో 337 మంది బాలురు, 80 బాలికలు, మూడు పోస్ట్ మెట్రిక్ హాస్టళ్లలో 106 మంది బాలురు, 179 మంది బాలికలు చదువుతున్నారని తెలిపారు.
ఎస్సీ స్టడీ సర్కిల్ లో ఐదు నెలల ఫౌండేషన్ కోర్సు లో 97మంది అభ్యర్థులు ఉన్నారని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం డైట్ చార్జీలు 3వ తరగతి నుంచి 7వ తరగతి వరకు 1330, 8వ తరగతి నుంచి 10వ తరగతి వరకు రూ.1540, ఇంటర్ నుంచి పీజీ వరకు రూ.2100 డైట్ చార్జీలు పెంచిందని, మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందిస్తున్నామని పేర్కొన్నారు. అలాగే కాస్మోటిక్ చార్జీలు దాదాపు మూడు ఇంతలు పెంచిందని వెల్లడించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డిఆర్ఓ జయశ్రీ, వేములవాడ ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి, డీఎస్పీలు నాగేంద్రచారి, శ్రీనివాసులు, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి, సీపీఓ శ్రీనివాసాచారి, జిల్లా ఎస్టీ సంక్షేమ శాఖ అధికారి సంగీత, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ స్వప్న, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ అధికారులు, వివిధ సంఘాల నాయకులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కొత్త ఫీచర్లతో ఉగ్రవాదులు

**శ్రీనగర్ :** వాట్సప్ ఉపయోగిస్తే దొరికిపోతున్నారు. ఫేస్బుక్ వాడితే తప్పించుకోలేకపోతున్నారు. ఇన్స్టాగ్రామ్ ఉపయోగిస్తే సరెండర్ అవుతున్నారు. కొద్దిరోజులుగా సరిహద్దుల్లో భారత భద్రత దళాలు ముప్పేట దాడి చేస్తున్న నేపథ్యంలో ఉగ్రవాదులకు ఊపిరి ఆడని పరిస్థితి నెలకొంది.ఇలాగైతే తమ కార్యకలాపాలు ఆగిపోతాయని.. సరిహద్దుల్లో రక్తపాతం నిలిచిపోతుందని.. తమ ఉనికికే ప్రశ్నార్థకం ఏర్పడుతుందని ఉగ్రవాదులు భావిస్తున్నారు. ఈ క్రమంలో ఉగ్రవాదులకు అండగా నిలవడానికి పాకిస్తాన్ సరికొత్త ఎత్తులకు పాల్పడుతోంది. భారత భద్రత దళాలు కూడా ఊహించని విధంగా సరికొత్త పన్నాగానికి తెర లేపింది. జాతీయ మీడియాలో వస్తున్న వార్తల ప్రకారం భారత సంస్థల నిఘా నుంచి తప్పించుకోవడానికి ఉగ్రవాదులు సరికొత్త ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఇందులో భాగంగా టెర్రరిస్టులు.. వారి హేండర్లు అత్యంత సీక్రెట్ గా సంభాషించుకుంటున్నారు. సూచనలు.. ఆదేశాలు చేరడానికి దారుణమైన వెబ్సైట్లు.. ప్రత్యేకమైన ఎన్క్రిప్టెడ్ అప్లికేషన్లను ఉపయోగిస్తున్నారు. ఉగ్రవాదుల కార్యకలాపాలను తెలుసుకోవడానికి కొంతకాలంగా ఇండియన్ ఇంటెలిజెన్స్ డిపార్ట్మెంట్ సోషల్ మీడియా వేదికల మీద దృష్టి పెట్టింది. ఈ నేపథ్యంలో జమ్మూ కాశ్మీర్లో ఉగ్రవాదుల నియామకాల కోసం టెర్రరిస్ట్ గ్రూపులు.. పాకిస్తాన్ దేశానికి చెందిన ఐఎస్ఐ.. రహస్య మార్గాల ద్వారా తమ ప్రక్రియను కొనసాగిస్తున్నాయి. లైవ్ చాట్ ఫీచర్లతో కూడిన దారుణమైన వెబ్సైట్లు.. యూజర్ల గుర్తింపుర దాచిపెట్టే మెసేజ్ అప్లికేషన్లను ఉగ్రవాదులు వాడుతున్నట్టు తెలుస్తోంది. దీనిపై పాకిస్తాన్ ఉగ్రవాదులకు ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చినట్టు కూడా సమాచారం. ఉగ్రవాదుల మధ్య కమ్యూనికేషన్ కోసం గతంలో వాట్సాప్, ఫేస్బుక్, మెసెంజర్, సిగ్నల్ వంటి సోషల్ మీడియా యాప్స్



ఉపయోగించేవారు. అయితే దీని మీద ఇండియన్ పోలీస్ డిపార్ట్మెంట్ గట్టిగా ఫోకస్ చేయడంతో ఉగ్రవాదులకు ఊపిరి సలపని పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో ఫ్రాన్స్.. వియత్నాం ఆధారిత అప్లికేషన్లు.. చైనా మూలాలు ఉన్న అప్లికేషన్లను ఉగ్రవాదులు వాడుతున్నట్టు తెలుస్తోంది. అయితే వీటి పని పట్టేందుకు ఇండియన్ పోలీస్ డిపార్ట్మెంట్ రంగంలోకి దిగింది.కొంతకాలంగా ఉగ్రవాదులు సోషల్ మీడియా యాప్స్ ఉపయోగించడం లేదు కేవలం వారు రహస్య మార్గాలలో సంకేతాలు ఇచ్చుకుంటున్నారు. రకరకాల రూపాలలో సంభాషణలు సాగిస్తున్నారు. దీని వెనుక ఏదో కుట్ర దాగి ఉందని అర్థమవుతుంది. అయితే వారు తమ సంభాషణలు జరుపుకోవడానికి ఎటువంటి విధానాలు ఉపయోగిస్తున్నారో లోతుగా తవ్వితే వారు ఎన్క్రిప్టెడ్ అప్లికేషన్లు, ఇంకా దారుణమైన వెబ్సైట్లు వాడుతున్నట్టు తెలుస్తోంది. ఇందులో లైవ్ చాట్ చేసుకునే అవకాశం ఉండడంతో ఉగ్రవాదులు ఈ దారుణాలకు పాల్పడుతున్నట్టు తెలియ వచ్చింది. దీనిపై భారత భద్రత దళాలు లోతుగా దర్యాప్తు చేస్తున్నాయని" జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి.

# వంద నియోజకవర్గాల్లో నేతలు కావలెను

**తిరుపతి :** రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్ళవుతుంది. వైసీపీ అధికారం కోల్పోయి కూడా రెండున్నరేళ్ళయ్యింది. అయినా ఇప్పటికీ వైసీపీ కోలుకోలేదు. ఓటమికి కారణాలు అన్వేషించకుండా రకరకాల ఆరోపణలతో కాలం వెళ్ళబుచ్చుతుంది. ఓటమి తర్వాత కూడా అధినేత జగన్ లో మార్పు రాలేదని ఆ పార్టీ శ్రేణులు లోలోన కుమిలి పోతున్నారు. అధినాయకుడు పట్టించుకోడు, స్థానిక నాయకులు బయటకు రావడం లేదు. దీంతో వైసీపీ కార్యకర్తలు దిక్కుతోచని స్థితిలో పడ్డారు.అదే మాట చెబుతున్నాడు వైసీపీ ఆస్థాన 'సర్వే' యర్ ఆరా మస్తాన్. ఇటీవల విడుదలైన మూడ్ ఆఫ్ సర్వే నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడినట్లు ప్రచారం జరుగుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా సంస్థాగతంగా వైసీపీ బలహీనంగా వుందని చెప్పిన ఆయన మొత్తం 175 నియోజకవర్గాల్లోని 70 స్థానాల్లో సరైన ఇంచార్జిలు లేరని కేవలం 60 నియోజకవర్గాల్లో మాత్రమే సరైన అభ్యర్థులు వున్నారని కుండబద్దలు కొట్టారు. వారిలో చాలా మంది హైదరాబాద్ లో వ్యాపారాలు చేసుకుంటూ నియోజకవర్గానికి




చుట్టపు చూపుగా వచ్చి పోతున్నారని తెలిపారపార్టీ నాయకత్వం నాయకులను, కార్యకర్తలను పట్టించుకోవడం లేదని కేడర్లో తీవ్ర అసంతృప్తి వుందని, కొంతమంది కార్యకర్తలు సొంత డబ్బులు ఖర్చు చేసి పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వివరించారు. పార్టీ అధినేత జగన్ పార్లమెంట్ స్థాయి కార్యకర్తలతోనైనా సమావేశాలు పెట్టి మాట్లాడితే బాగుంటుందని కొందరు పార్టీ నాయకులు కోరుకుంటున్నారని చెప్పారు. ఈ సమాచారం అధినేతకు చేరవేసే దారులు వెదుకుతున్నారని చెప్పినట్టు ప్రచారం జరుగుతుంది.ఇప్పటికే పార్టీ అధినేత జగన్ కు వున్న ఇమేజ్, చరిష్మా మీదనే పార్టీ నడుస్తుందని చెప్పిన ఆరా మస్తాన్ నాయకత్వ స్థాయిలో లోపాలు సరిదిద్దుకోకపోతే క్షేత్ర స్థాయిలో నష్టం జరుగుతుందని వివరించారు. పార్టీకి బలమైన లీడర్షిప్, కేడర్ చాలా అవసరమన్నారు. జగన్ ఒంటరి పోరాటం మీదనే ఆధారపడితే నష్టం తప్పదని హెచ్చరించారు.కూటమి ప్రభుత్వం మీద ప్రజల్లో అసంతృప్తి ఉన్నప్పటికీ అది వ్యతిరేకతగా మారలేదని విశ్లేషించారు. ఇంకా మూడేళ్ల సమయం వుందని, అప్పటి పరిస్థితిని ఇప్పుడే అంచనా వేయడం సరికాదన్నారు. సర్వేలు చూసి వైసీపీ కేడర్ సంబరాలు చేసుకుంటే తప్పులో కాలేసినట్టవుతుందని హెచ్చరించారు. కూటమికి నేతృత్వం వహిస్తున్న టీడీపీకి బలమైన కేడర్ వుందని, దాన్ని ఢీ కొట్టడం అంత ఈజీ కాదన్నారు. ఆరా మస్తాన్ చేసినట్లు చెబుతున్న ఈ వ్యాఖ్యలు ఏపీలో సంచలనం సృష్టిస్తున్నాయి. గత ఎన్నికల్లో ఆయన

# కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలన అస్తవ్యస్తం

కొత్తూరు మాజీ జెడ్పిటిసి ఎమ్మె శ్రీలత సత్యనారాయణ.

విఫల పాలనకు నిరసనగా బుధవారం షాద్నగర్ చౌరస్తాలో బీఆర్ఎస్ ధర్నా



**కొత్తూరు సెప్టెంబర్ 01 (ప్రజా జ్యోతి)** ప్రజా పాలన అంటూ ఆరు గారెంటీ లని ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలన పూర్తిగా విఫలమైందని కొత్తూరు మాజీ జెడ్పిటిసి ఎమ్మె శ్రీలత సత్యనారాయణ అన్నారు. వెయ్యి రోజుల విపల పాలనకు నిరసనగా షాద్నగర్ చౌరస్తాలో 02/09/2026 బుధవారం బిఆర్ఎస్ పార్టీ ధర్నాకు పిలుపునిచ్చింది. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ఈ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. అందుకు గ్రామ గ్రామాల నుండి పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు భారీ ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు.

# ఎన్ఈటి పరీక్షలో అర్హత సాధించిన తాండూరు విద్యార్థి

హర్షం వ్యక్తం చేసిన కుటుంబ సభ్యులు,సన్నిహితులు



**తాండూరు సెప్టెంబర్ 1 ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లా తాండూరు మండలం అంతారం గ్రామ శివారులో నివాసముంటున్న కత్తి విక్టర్ మోజస్ కుమారుడు కత్తి జేమ్స్ జయేంద్ర అధిపతి అనే విద్యార్థి మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని డాక్టర్ హరిగోర్ సింగ్ సెంట్రల్ విశ్వవిద్యాలయంలో 2026-2027 విద్యాసంవత్సరంలో మాస్టర్ ఆఫ్ సైకాలాజిలో ప్రథమ సంవత్సరం విద్యాభ్యాసం చేస్తూనే పీహెచ్డీ లో ప్రవేశం పొందాలనే సంకల్పంతో దేశవ్యాప్తంగా నిర్వహించిన ఎన్ ఈటి ( నేషనల్ ఎలిజిబిలిటి టెస్ట్ )పరీక్షలలో మొదటి ప్రయత్నంలోనే అర్హత సాధించి చారిత్రాత్మకమైన ఫలితాలు సొంతం చేసుకున్నాడు దీంతో ఆ కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి తండ్రి కత్తి విక్టర్ మోజస్ మాట్లాడుతూ తన కుమారుడు దేవుని ఆశీర్వాదంతో ఎంతో ప్రతిష్టాత్మకమైన పీహెచ్డీ లో ప్రవేశం పొందడం కోసం దేశ వ్యాప్తంగా నిర్వహించే ఎన్ఈటి పరీక్ష రాసి అర్హత సంపాదించడం చాలా సంతోషకరమైన విషయమని చెప్పారు.

## జిల్లా కలెక్టర్లకు రెడ్ క్రాస్ అవార్డులను అందజేసిన గవర్నర్ అబ్దుల్ నజీర్

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ గవర్నర్, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ గౌరవ అధ్యక్షుడు ఎస్ అబ్దుల్ నజీర్ మంగళవారం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన ఐఆర్‌సీఎస్ 2024-25 వార్షిక సర్వసభ్య సమావేశంలో బాపట్ల, కృష్ణా, నెల్లూరు, కాకినాడ, పశ్చిమగోదావరి, నంద్యాల, శ్రీకాకుళం జిల్లాల కలెక్టర్లకు రెడ్‌క్రాస్ అవార్డులను అందజేశారు. రెడ్‌క్రాస్ యొక్క వివిధ ప్రధాన మానవతా సేవా కార్యక్రమాలను చేపట్టేందుకు వనరులను సమీకరించడంలోనూ విశిష్ట సహకారం అందించినందుకు జిల్లా కలెక్టర్లను గవర్నర్ అబ్దుల్ నజీర్ అభినందించారు. రెడ్‌క్రాస్ అవార్డులు పొందిన ఇతర సంస్థలను, అధికారులను కూడా గవర్నర్ అభినందించారు. ఆఖీ కింద వనరులను పెంచడంలో మరియు అవసరమైన వారికి ప్రయోజనం చేకూర్చే నిర్దిష్ట ప్రాజెక్టులకు నిధులు సమకూర్చడంలో వారి అత్యుత్తమ సహకారాన్ని గవర్నర్ అభినందించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ, తలసేమియా రోగులకు ఆరోగ్య సంరక్షణ అందించేందుకు సంకల్ప్ ఫౌండేషన్, రోటరీ ఇంటర్నేషనల్‌తో పాటు ఎల్ఎన్4 టాంజియన్స్ ఆర్గనైజేషన్, నిరుపేదలకు కృత్రిమ చేతులను అందించడంలోను, ఎల్వి ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ ఫర్ కార్నియా కలెక్షన్ కోసం ఎల్వి ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ (ఎల్వి ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ ఫర్ లాకోటిక్ యాంటి-ఎన్ఇఎ) కోసం సంకల్ప్ ఫౌండేషన్ సహకారం, డ్రగ్స్ ఫ్రీ ఆంధ్రప్రదేశ్ కోసం యువతలో చైతన్యం తీసుకురావడానికి రెడ్ క్రాస్ కృషిని అభినందించారు. అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం, నంద్యాల, పల్నాడు, తిరుపతి, అంబేద్కర్ కోనసీమ ఇంకా పశ్చిమ గోదావరి మొదలగు ఏడు జిల్లాల పరిధిలో మూడేళ్లుగా రూ.8.50 కోట్లతో రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ వారి సహకారంతో 'మీ ఇంటికి మీ డాక్టర్' పథకం కింద 5 లక్షల కుటుంబాలను దత్తత తీసుకుని రెడ్‌క్రాస్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. దేశ జనాభాలో మూడింట ఒక వంతు కంటే ఎక్కువ మంది యువత ఉన్నందున, భారతదేశం 100 సంవత్సరాల స్వాతంత్ర్యం జరుపుకునే సమయానికి విక్షిత్ భారత్ మరియు స్వర్ణ ఆంధ్ర ఏ2047ని నిర్మించడంలో వారు కీలక పాత్ర పోషించాలని ఆయన అన్నారు.రాష్ట్రంలోని అన్ని కళాశాలలు/విశ్వవిద్యాలయాలలో యూత్ రెడ్‌క్రాస్ యూనిట్‌లను ఏర్పాటు చేయాలని, అకడమిక్ పాఠ్యాంశాల్లో రెడ్‌క్రాస్‌ను అనుసంధానం చేయాలని, యూత్ రెడ్‌క్రాస్ కార్యక్రమానికి అత్యధిక ప్రాధాన్యతనిచ్చి దేశంలోనే ఆదర్శంగా నిలిచేందుకు జిల్లా కలెక్టర్ల సహాయాన్ని కోరాలని గవర్నర్ రాష్ట్రంలోని రాష్ట్ర, కేంద్రీయ విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్లను కోరారు.రెడ్‌క్రాస్ ప్రారంభించిన ఏపీ క్లైమేట్ యాక్షన్ క్యాంపెయిన్ మరియు సింగల్ యూస్ ప్లాస్టిక్ వ్యతిరేక క్యాంపెయిన్‌లో రెడ్‌క్రాస్ వాలంటీర్లు మరియు రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొనాలని గవర్నర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ప్రధాన కార్యదర్శి ఒ ముఖ్య కార్యనిర్వహణాధికారి అశ్విని కుమార్ పరిదా, యం.డి. రామారావు, చైర్మన్ పి.రామచంద్రరాజు, వైస్ చైర్మన్, డాక్టర్ డి.శ్రీహరిరావు, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, ఎ.పి. రాష్ట్ర శాఖ కోశాధికారి, ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## అధికారులు వస్తుంటారు.. పోతుంటారు.. కానీ నేను లోకల్

**ఖైరతాబాద్** అధికారులు వస్తుంటారు.. పోతుంటారు.. కానీ తాను లోకల్ అని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. ఇటీవల నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల డ్రా కార్యక్రమంలో అధికారులు ప్రోటోకాల్ పాటించలేదని ఆయన ఆరోపించారు. ఆదర్శనగర్‌లోని న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. హౌసింగ్ బోర్డు ఎండీ గౌతమ్ వ్యవహరిస్తున్న తీరు వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోందని దానం నాగేందర్ విమర్శించారు. మొదటి విడతలో ఖైరతాబాద్ నియోజకవర్గానికి 480 ఇళ్లు కేటాయించాల్సి ఉండగా.. కేవలం 120 ఇళ్లనే కేటాయించారని, మిగిలిన 360 ఇళ్లు ఎక్కడికి పోయాయని ప్రశ్నించారు. తాను కార్యక్రమానికి రాకముందే డ్రా నిర్వహించి, నియోజకవర్గానికి సంబంధం లేని వారికి ఇళ్లు కేటాయించారని ఆరోపించారు. ఇదే విధంగా పాతబస్తీ ఎమ్మెల్యేల విషయంలో వ్యవహరిస్తే వారు దాడులు చేసేవారని వ్యాఖ్యానించారు.